గురువారం, తెలంగాణ

22 జనవరి 2026

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

## మధిర 14,20 డివిజన్లో మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ





**మధిర, జనవరి 21(నినాదం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని14 వ డివిజన్ అధ్యక్షుడు బండారు నరసింహారావు, ఆళ్ల కృష్ణ, వంగవీటి రాజశేఖర్, తోట సాయి మరియు 20 డివిజన్లో డివిజన్ అధ్యక్షుడు బొల్లెద్దు రాజేంద్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక సురేష్, బాడిస రవి, వెచ్చా వీరభద్రం ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళను మహారాణులుగా చేయాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి మరియు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నారని వడ్డీ లేని రుణాలను డ్వాక్రా సంఘాలకు కేటాయించి మహిళలకు వ్యాపార పరంగా ప్రోత్సాహకాలు అందిస్తున్నారని ఇదేవిధంగా మహిళ క్యాంటీన్లు, స్మార్ట్ స్టోర్లు, శ్రీ శక్తి క్యాంటీన్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరా డైరీ, వంటి సౌకర్యాలు కల్పించి మహిళలు ఆర్థికంగా, బలపడే విధంగా ఈ ప్రభుత్వం పని చేస్తుందని తద్వారా వారికి స్వశక్తితో ఎదిగి ఈ ప్రజాస్వామ్యంలో భాగస్వామ్యులు కావాలని, వ్యాపార పరంగా అభివృద్ధి చెందాలని ఈ కార్యక్రమంలో మధిర మున్సిపాలిటీ పరిధిలోని 20 డివిజన్ మహిళా స్వయం సంఘాలకు, మరియు స్థానిక మహిళలకు, ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మెప్మా ఆర్పీలు, మారిశెట్టి మాధవి, మరియు ఎస్ ఎల్ ఎఫ్ ఓ బి కృష్ణవేణి, రాజమ్మ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోతు సూర్య, ఆదిమూలం అరుణ, నల్లపు సుందరి, గొర్రె ముచ్చు లలిత, బాలస్వామి, వెచ్చ ఝాన్సీ, బుల్లెట్ విజయ, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## గుండెపూడిలో ఆది మానవుల ఆవాసం

### డిస్కవరీ మ్యాన్ రెడ్డి రత్నాకర్ రెడ్డి



**డోర్నకల్/మరిపెడ జనవరి 20(నినాదం):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపూడి గ్రామ శివారులో మల్లన్న గుట్ట కేంద్రంగా బృహద్ శిలాయుగ సంస్కృతి వర్ధిల్లిందని డిస్కవరీ మాన్ రెడ్డి రత్నాకర్ రెడ్డి అన్నారు.కాకతీయుల మూల పురుషుడు " కాకర్త్య గుండన" పుట్టిన ఊరును గుర్తించేందుకు చేస్తున్న పరిశోధనలో భాగంగా స్థానిక రామాలయం అర్చకులు శర్మగారు, గోలి వినయ్ తో కలిసి గుండెపూడి గ్రామాన్ని సందర్శించారు.ఈ క్రమంలో మల్లన్న గుట్టపై సుమారుగా మూడువేల ఏళ్ల కిందటి గుండ్రాతి శిలలపై బరువైన కప్పు బండ అమర్చి ఉన్న నిర్మాణాలను గుర్తించారు వీటిని డాల్మెన్ రకపు సమాధులంటారని పరిశోధకుడు తెలిపారు.గుట్ట దిగువన వృత్తాకార శిలలతో నిర్మించిన రాక్షస గుళ్ళ(సమాధులు)ను సాగులో భాగంగా స్థానికులు తొలగించారు.మల్లన్న గుట్ట తక్కువ ఎత్తు, విశాలమైన ఉపరితలం, సులభంగా పైకెక్క గలిగేలా ఉండటం, గుట్టకు అనుకొని చెరువు, సాగు చేయడానికి అనువైన భూమి ఉండటం వల్ల ఆదిమానవులు ఈ ప్రాంతంలో ఆవాసాన్ని ఏర్పరచుకున్నారు.గుట్ట దిగువన శిలా యుగం నాటి ఆవాస ప్రాంతాన్ని స్థానికులు పాటిగడ్డ అంటారని తెలిపారు.డాల్మెన్ నిర్మాణం పక్కనే శిథిలమైన నరసింహస్వామి ఆలయం ఉంది. ఆలయం ముందు భాగంలో అనామతుగా నిలబెట్టిన ధ్వజస్తంభం ఉంది. అడుగు భాగం చివరి మూలల కొన అంచులు మాత్రమే దిగువన ఉపరితలంపై ఆనుంచి నిలబెట్టారు. ప్రకృతి విపత్తులకు తట్టుకొని ఇంకా నిలబడే ఉండటం ఆశ్చర్యంగా ఉంటుంది. ధ్వజస్తంభంపై అరుదుగా కనబడే విశ్వక్సేనుడి శిల్పం ఉంది.గ్రామంలోని రామాలయం బయట అర్ధనారీశ్వరుడు శిల్పం కూడా అరుదైనదే. ఈ శిల్పాన్ని ఆలయం లోపల నిలబెట్టుకోవాలి. గ్రామస్తులు నరసింహ స్వామి ఆలయాన్ని డాల్మెన్ సమాధిని పరిరక్షించుకోవాలని పరిశోధకుడు కోరారు.

## విద్యార్థులకు గురుకుల స్టడీ మెటీరియల్ అందజేత



**మునుగోడు,జనవరి 21 (నినాదం):** మునుగోడు మండలం రత్తిపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ అండగా నిలిచింది. ఐదవ తరగతి గురుకుల ప్రవేశ పరీక్షకు సిద్ధమవుతున్న గ్రామీణ విద్యార్థుల కోసం సంస్థ చైర్మన్ మేడి హరికృష్ణ బుధవారం ఉచితంగా స్టడీ మెటీరియల్ మరియు పుస్తకాలను పంపిణీ చేశారు.?ఈ సందర్భంగా మేడి హరికృష్ణ మాట్లాడుతూ, పేద విద్యార్థులు ఉన్నతమైన విద్యను అభ్యసించేలా ప్రోత్సహించడమే ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ ముఖ్య ఉద్దేశమని అన్నారు.నేటి పోటీ ప్రపంచంలో గురుకుల పాఠశాలల్లో సీటు సాధించడం ఎంతో కీలకమని, ఆర్థిక ఇబ్బందుల వల్ల ఏ విద్యార్థి చదువుకు దూరం కాకూడదనే లక్ష్యంతో ఈ మెటీరియల్?ను అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ప్రవేశ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ యొక్క కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నంద్యాల నర్సిరెడ్డి, ఉపాధ్యాయురాలు అయిషా సుల్తానా, అంగన్వాడి టీచర్ మంగమ్మ, మరియు విద్యానిర్విఘ్న ఫౌండేషన్ అధ్యక్షుడు బొలుగూరి ముఖేష్, మాజీ సర్పంచి రాజేష్ గౌడ్, గాదె జగదీష్, శివరాజు, బొలుగురి మహేందర్, రాకేష్, జానమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవకే సునీల్ రెడ్డి జీవితం అంకితం

### జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క వెల్లడి





**ఆర్మూర్, జనవరి 21 (నినాదం):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ పట్టణంలో 56 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసి మంత్రి సీతక్క పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ,గత అసెంబ్లీ ఎన్నికల్లో బాల్కొండ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి 55 కోట్ల రూపాయలుగత అసెంబ్లీ ఎన్నికల్లో బాల్కొండ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన, ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి 55 కోట్ల రూపాయలు ఖర్చు చేసినప్పటికీ ఓడిపోయారని, జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క అన్నారు. ఎమ్మెల్యేగా పోటీచేసి ఓడిపోయినప్పటికీ ప్రజల సేవకే సునీల్ కుమార్ రెడ్డి తన జీవితం అంకితం చేస్తూ కృషి చేస్తున్నారని మంత్రి సీతక్క కొనియాడారు.గత అసెంబ్లీ ఎన్నికలలో బాల్కొండ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే కు పోటీ చేసిన ముత్యాల సునిల్ కుమార్ రెడ్డి, ప్రజాసేవ కోసం నిరంతరం ప్రజలకు అందుబాటు ఉంటున్నారని, ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలను అందిస్తున్నారని సీతక్క అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న సంక్షేమ ఫలాలను ప్రజలకు అందజేస్తూ ప్రజారక్షకుడిగా ఉన్న సునిల్ కుమార్ ను అభినందించారు. బీఆరచవతీతీచస్ పాలనలో ప్రోత్సహించిన గంజాయిని రూపుమాపి, యువతను సన్మార్గంలో పెట్టడం జరిగిందని మంత్రి సీతక్క అన్నారు. భీమ్?గల్? మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వినయ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర విత్తన సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, భీంగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోదిరే స్వామి, పట్టణ అధ్యక్షుడు జేజే నర్సయ్య, నాయకులు కన్నె సురేందర్, మల్లెల లక్ష్మణ్, పర్శ అనంత్ రావు, వాక మహేష్, నాగేంద్రబాబు, సుంకరి సురేష్, సతీష్, సమీర్, జుబేర్, హసీబ్, జీషన్, ఆమెర్, దానిష్, దుమల రాజు, అరిగేల జనార్దన్, మహేష్, సాయిబాబా, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు. రూపాయలు ఖర్చు చేసినప్పటికీ ఓడిపోయారని జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క అన్నారు. ఎమ్మెల్యేగా పోటీచేసి ఓడిపోయినప్పటికీ ప్రజల సేవకే సునీల్ కుమార్ రెడ్డి తన జీవితం అంకితం చేస్తూ కృషి చేస్తున్నారని మంత్రి సీతక్క కొనియాడారు.గత అసెంబ్లీ ఎన్నికలలో బాల్కొండ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే కు పోటీ చేసిన ముత్యాల సునిల్ కుమార్ రెడ్డి, ప్రజాసేవ కోసం నిరంతరం ప్రజలకు అందుబాటు ఉంటున్నారని, ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలను అందిస్తున్నారని సీతక్క అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న సంక్షేమ ఫలాలను ప్రజలకు అందజేస్తూ ప్రజారక్షకుడిగా ఉన్న సునిల్ కుమార్ ను అభినందించారు. బీఆరచవతీతీచస్ పాలనలో ప్రోత్సహించిన గంజాయిని రూపుమాపి, యువతను సన్మార్గంలో పెట్టడం జరిగిందని మంత్రి సీతక్క అన్నారు.భీమ్?గల్? మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వినయ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర విత్తన సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, భీంగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోదిరే స్వామి, పట్టణ అధ్యక్షుడు జేజే నర్సయ్య, నాయకులు కన్నె సురేందర్, మల్లెల లక్ష్మణ్, పర్శ అనంత్ రావు, వాక మహేష్, నాగేంద్రబాబు, సుంకరి సురేష్, సతీష్, సమీర్, జుబేర్, హసీబ్, జీషన్, ఆమెర్, దానిష్, దుమల రాజు, అరిగేల జనార్దన్, మహేష్, సాయిబాబా, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, మహిళలు, తదితరులు, పాల్గొన్నారు.

## కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం



- బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో
- పూర్తి అవినీతిమయం
- టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 21 (నినాదం) :** రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని టీ పి సి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. నిజామా బాద్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కేటీఆర్, హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై బట్ట కాల్చి మీద వేసే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు.పదేళ్ల బీఆరచవతీతీచస్ పాలనలో జరిగిన అవకతవకలపై చర్చకు సిద్ధమా అని ఆయన సవాల్ విసిరారు..పసలేని ఆరోపణలు చేసి పారిపోతామంటే కుదరదన్నారు.బీఆరచవతీతీచస్ అవినీతిపై దర్యాప్తులు జరుగుతున్నాయని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. అధికారంలో కి వచ్చాక సింగరేణి తో పాటు అనేక సంస్థలను ప్రక్షాళన చేసి సంస్థ బలోపేత మార్గదర్శకాలు జారీ చేశామన్నారు. బీఆర్ఎస్ నాయకులు గత పదేళ్ల కాలంలో చేసిన తప్పులు ఒక్కొక్కటిగా బయటకొస్తున్నాయని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. కేటిఆర్, హరీష్ రావు లు చేస్తున్న ఆరోపణలు గత బీఆర్ఎస్ హయంలోనే జరిగాయన్నారు.సింగరేణిలో జరిగిన కాంట్రాక్ట్ లు బీఆరచవతీతీచస్ హయంలోనే జరిగాయని ఆయన అన్నారు..బీఆరచవతీతీచస్ నాయకులు చేసిన తప్పులు కప్పిపుచ్చుకునే ప్రయత్నంలో భాగంగానే కాంగ్రెస్ పార్టీ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంచనాలు ఎలా పెంచారని ఆయన ప్రశ్నించారు.మీరు చేసే ప్రతీ ఆరోపణలకు మేము చర్చలకు సిద్ధంగా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. దేశంలో టెలిగ్రాఫ్ చట్టంలో ఫోన్ ట్యాపింగ్ అనేది అత్యంత భయంకరమైనదన్నారు. సొంత బీఆర్ఎస్ పార్టీ నాయకులపై సైతం ఫోన్ ట్యాపింగ్ చేసారని విమర్శించారు.ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై ఎలాంటి చర్చకైన సిద్ధంగా ఉన్నామన్నారు.ప్రభుత్వ ఆర్థికాన్ని పెద్ద మొత్తంలో గండి కొట్టారన్నారు. రేపు జరిగే కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమ న్నారు.దేవుళ్ళ పేరుతో ఓట్లు అడిగే వాళ్ళం కాదని, దేవుళ్ళ పేరుతో రాజకీయం చేసే మీరు ఎలాంటి అభివృద్ధి చేశారని మహేష్ కుమార్ గౌడ్ బీజేపీ నేతలను ప్రశ్నించారు.నిజామాబాద్ జిల్లాకు ఎన్నో అభివృద్ధి పనులు చేసుకుంటున్నామ న్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకంగా విద్య, వైద్యం పై ప్రత్యేక దృష్టి సాధించిందన్నారు.స్వార్థ రాజకీయాల కోసం దేవుళ్ళ పేర్లను వాడుకోవద్దని మహేష్ కుమార్ గౌడ్ హితవు పలికారు.కేంద్రం ప్రకటించిన స్మార్ట్ సిటీ నిజామాబాద్ ను ఎంపీ అరవింద్ ఏం అభివృద్ధి చేశారని ఆయన ప్రశ్నించారు.ఎంపీ అరవింద్ జీవితం కాంగ్రెస్ పార్టీ పెట్టిన బిక్ష అనే ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. ప్యాకేజీలపై ఆధారపడిన జీవితం నాది కాదు అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నగేష్ రెడ్డి, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాంభూపాల్, తాహెర్ బిన్ హందాన్, నుడా చైర్మన్ కేశ వేణు, గడుగు గంగాధర్, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే రోడ్డు భద్రతకు భవిష్యత్ దూతలు





- మైనర్లు బండి నడపడం నేరం... తల్లిదండ్రులు శిక్షార్హులే..
- ఒక్క ప్రమాదం ఎన్నో కుటుంబాలకు శోకం..
- భద్రాచలం ఎంవీఐ సంగం వెంకటపుల్లయ్య

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, జనవరి21(నినాదం):** రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా టీజీఎంఆర్?ఎస్ అండ్ జెసి భద్రాచలం బాయ్స్ -1లో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భద్రాచలం మోటార్ వెహికల్స్ ఇన్?స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు అతివేగం, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం, సీట్?బెల్ట్ వినియోగించకపోవడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడమేనని స్పష్టం చేశారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా విలువైన ప్రాణాలను కోల్పోయే పరిస్థితికి దారి తీస్తుందని హెచ్చరించారు. విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించడమే కాకుండా, తమ కుటుంబ సభ్యులు, స్నేహితుల్లో కూడా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. "ఈరోజు మీరు నేర్చుకున్న భద్రతా నియమాలే రేపటి ప్రమాదాల నివారణకు ఆయుధాలు" అని అన్నారు. దేశంలో ప్రతి రోజు వందలాది మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని, అందులో ఎక్కువ శాతం యువతే ఉండటం ఆందోళన కలిగించే అంశమని పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలను లెక్కచేయకుండా వాహనాలు నడపడం, అతివేగం, హెల్మెట్ ధరించకపోవడం, సీట్?బెల్ట్ వినియోగించకపోవడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వంటి చర్యలే ప్రధాన కారణాలని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదం ఒక క్షణంలో జరుగుతుంది కానీ దాని బాధ కుటుంబాన్ని జీవితాంతం వెంటాడుతుందని ఆయన భావోద్వేగంగా వివరించారు. "మన కోసం ఎదురుచూసే తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఉన్నారని ప్రతి యువకుడు గుర్తుంచుకోవాలి. రోడ్డు మీద నిబంధనలు పాటించడమే నిజమైన బాధ్యత" అని అన్నారు. విద్యార్థులు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపకూడదని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనాల్లో సీట్‌బెల్ట్ అనివార్యమని సూచించారు. మొబైల్ ఫోన్ వినియోగిస్తూ వాహనం నడపడం ప్రమాదకరమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు మోటార్ వెహికల్స్ ఇన్?స్పెక్టర్ స్పష్టమైన సమాధానాలు ఇచ్చి, రోడ్డు భద్రతపై ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. విద్యార్థుల్లో చైతన్యం పెరిగేలా ఉదాహరణలతో వివరించడం విశేషంగా నిలిచింది. కళాశాల ప్రిన్సిపాల్ జి.రాజసమ్మయ్య మాట్లాడుతూ.. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల జీవితాల్లో కీలక మార్పుకు దోహదపడతాయని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగిన విద్యార్థులే భవిష్యత్తులో బాధ్యతాయుత పౌరులుగా మారతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సిద్దెల రవి, రాంబాబు, భద్రాచలం ఏఎంవీఐలు ఫారూక్, రాజశేఖర్ రెడ్డి, సిబ్బంది, డివైఎఫచవతీతీచ జిల్లా కార్యదర్శి కాళంగి హరికృష్ణ పాల్గొని రోడ్డు భద్రతపై విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావడంలో తమ వంతు పాత్ర పోషించారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి



**డోర్నకల్/మరిపెడ జనవరి 20(నినాదం):** పేద దళిత వర్గాల అభ్యున్నతి కోసం డా.బీమ్ రావ్ రచించిన రాజ్యాంగం ద్వారా గ్రామాల్లో వెనక బడిన వర్గాలు నేడు ప్రజాప్రతినిధులుగా పని చేసే అవకాశం దక్కిందని సీపీఐ జిల్లా సమితి సభ్యులు మహమ్మద్ అబ్దుల్ రషీద్ అన్నారు. బుధవారం వీరారం నూతన గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఎన్నికైన ఆర్ఎంపీ డాక్టర్ రామన్నను సన్మానించి మాట్లాడారు. పేదల అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు.ఆయన వెంట మల్లేష్ తదితరులు ఉన్నారు.

## ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతాం..

### జిల్లా ఇన్చార్జ్ మంత్రి సీతక్క వెల్లడి





**ఆర్మూర్, జనవరి 21(నినాదం):** నిజాంబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆర్మూర్ పట్టణం లో గల రాజీవ్ గాంధీ విగ్రహం ముందు అంగడి బజార్ ప్రాంగణంలో రాష్ట్ర పంచయత్ రాజ్ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జ్ మంత్రి దనసరి సీతక్క, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి, ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వినయ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా వేద పండితుల వేద మంత్రోచ్చాల మధ్య పలు అభివృద్ధి పనులకు (శంకుస్థాపన) భూమి పూజ చేసి బుధవారం రోజున పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి. ఆర్మూర్ పట్టణంలో వార్డు 1 నుండి 36 వార్డులో సి.సి. డ్రెయిన్స్/వరద నీటి కాలువలు/ సి.సి. రోడ్లు/బి.టి. రోడ్లు/ సెంట్రల్ మీడియా /సెంట్రల్ లైట్లు/వైకుంఠ ధామాలు / బ్రిడ్జిల నిర్మాణ పనులకు జిల్లా ఇన్చార్జ్ మంత్రి సీతక్క చేతుల మీదుగా పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసి ప్రారంభించారు. ఇట్టి అభివృద్ధి పనులు టి యు ఎఫ్ ఐ డిసి నిధుల కింద సుమారు 20 కోట్ల రూపాయల నిధులతో పనులను ప్రారంభించారు అమృత్ 2.0 పథకములో భాగంగా ఆర్మూర్ పట్టణంలో రక్షిత మంచినీటి సరఫరా అభివృద్ధి పనులకు మంత్రి సీతక్క, ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి శంఖుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఇట్టి అభివృద్ధి పనులను సుమారు ఆర్మూర్ పట్టణంలో 43 కోట్ల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులను శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఇట్టి అభివృద్ధి పనులను అమృత్ 2.0 పథకంలో భాగంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి ప్రారంభించడం జరిగింది. అనంతరం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి, నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క మాట్లాడుతూ, మున్సిపాలిటీ తోపాటు పరిధిలోని గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చి దిద్దుతామని, ఆర్మూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో ముఖ్యమంత్రి సహాయ సహకారాలతో అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్మూర్ సీనియర్ నాయకులు, నిజామాబాద్ గ్రంథాలయ చైర్మన్ మార చంద్ర మోహన్,ఆర్మూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయి బాబా గౌడ్,మాజి మున్సిపల్ చైర్మన్ లు సంజయ్ సింగ్ బాబ్స్యా,పవన్, అయ్యప్ప శ్రీనివాస్,సీనియర్ నాయకులు ఖందేశ్ శ్రీనివాస్, మాజి కౌన్సిలర్ లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుర్మపల్లి సర్పంచును సన్మానించిన వైద్య సిబ్బంది



**చింతపల్లి, జనవరి 21 (నినాదం):** మండలంలోని కుర్మపల్లి గ్రామ సర్పంచ్ కట్ట మహేష్ ను ఆ గ్రామ పల్లె దవాఖాన సిబ్బంది బుధవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు సర్పంచుకు పుష్పగుచ్ఛాన్ని అందించి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మహేష్ మాట్లాడుతూ పల్లె దవాఖానాలో క్రమం తప్పకుండా సిబ్బంది హాజరుకావాలని సూచించారు. పేద ప్రజల కోసం ఏర్పాటుచేసిన పల్లె దవాఖాన యొక్క లక్ష్యాన్ని సాధించడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ కిరణ్, ఏఎనచవతీతీచం లు జయమ్మ, గాయత్రి, గ్రామ కార్యదర్శి శ్రీకాంత్, ఆశాలు యాదమ్మ, విజయ, తదితరులు పాల్గొన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
గురువారం, తెలంగాణ
22 జనవరి 2026

# జాడలేని జాబ్ క్యాలెండర్

### వికసించకుండానే ముగిసిన - యువ వికాసం

### బీఆర్ఎస్ మండల యువజన అధ్యక్షుడు గద్దల రామకృష్ణ



**అశ్వాపురం, జనవరి 21 (నినాదం):** ఎన్నికల హామీల్లో భాగంగా సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఊదరగొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ పార్టీ మండల యువజన అధ్యక్షుడు గద్దల రామకృష్ణ తీవ్ర విమర్శలు గుప్పించారు. అశ్వాపురం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడిచినప్పటికీ నిరుద్యోగులకు సరైన ఉద్యోగాలు కల్పించడంలో ఘోరంగా విఫలమైందన్నారు. అసెంబ్లీ సాక్షిగా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి దాదాపు 20 నెలలు గడిచినా ఇప్పటివరకు గట్టి ఉద్యోగాలు లేకుండా అది కాగితాలకే పరిమితమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు సంవత్సరాల పాలనలో నిండా ఇరవై వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేని అసమర్థ ప్రభుత్వంగా కాంగ్రెస్ నిలిచిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో విడుదలైన నోటిఫికేషన్లు, నిర్వహించిన పరీక్షల ద్వారానే ఉద్యోగాలు ఇచ్చి, అవే తమ ఘనతగా ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో సాక్షాత్తు మంత్రి ప్రభుత్వ ఉద్యోగాలు అందరికీ ఇవ్వలేమని చెప్పడం ఈ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఢిల్లీ నుంచి పెద్ద నాయకులను రప్పించి అధికారంలోకి రాగానే నిరుద్యోగ భృతి ఇస్తామని మాట ఇచ్చి, ఆ హామీని తుంగలో తొక్కారని ఆరోపించారు. చదువుకున్న నిరుద్యోగ యువతను మోసం చేస్తూ వారి భవిష్యత్తును అంధకారంలోకి నెట్టివేస్తోందని, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని తప్పుడు హామీలు ఇచ్చి విద్యార్థి, నిరుద్యోగ యువత జీవితాలతో ఆటలాడుకుంటోందని మండిపడ్డారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'రాజీవ్ యువ వికాసం' పథకం వికసించకుండానే ముగిసిన కథగా మారిందని తెలిపారు. స్వయం ఉపాధి కల్పన లక్ష్యంగా ప్రారంభించిన ఈ పథకానికి ఎంతో మంది పేద యువకులు, చదువుకున్న నిరుద్యోగులు భారీగా డబ్బులు ఖర్చు చేసి దరఖాస్తులు చేసుకున్నా, చివరకు ఆ పథకాన్ని కూడా ఎత్తివేశారని విమర్శించారు.

# వన్యప్రాణుల గణనకు శ్రీకారం

### అశ్వాపురం రేంజ్‌లో మాంసాహార

### శాఖాహార జంతువుల లెక్కింపు ప్రారంభం



**అశ్వాపురం, జనవరి 21( నినాదం):** మణుగూరు సబ్ డివిజన్ పరిధిలోని అశ్వాపురం అటవీ రేంజ్‌లో వన్యప్రాణుల గణన కార్యక్రమం ప్రారంభమైంది. ఈ గణనలో భాగంగా మాంసాహార మరియు శాఖాహార జంతువుల సంఖ్యను ఖచ్చితంగా లెక్కించనున్నారు. ఈ నెల 25వ తేదీ వరకు ఈ గణన కొనసాగనుంది. అశ్వాపురం రేంజ్ పరిధిలోని పలు బీట్లల్లో అటవీ శాఖ సిబ్బంది సర్వే చేపడుతున్నారు. రోజుకు సుమారు ఐదు కిలోమీటర్ల పరిధిలో అడవుల్లో సంచరిస్తూ, వన్యప్రాణుల పాదముద్రలను పరిశీలించి, జంతువుల కదలికలు, జాడలు, ఉనికిని గుర్తించి గణాంకాలను నమోదు చేయనున్నారు. ఈ వన్యప్రాణుల గణన ద్వారా అడవుల్లో జీవవైవిధ్య పరిస్థితిని అంచనా వేయడంతో పాటు, వన్యప్రాణుల సంరక్షణకు అవసరమైన చర్యలు చేపట్టేందుకు ఉపయోగపడుతుందని అటవీ అధికారులు తెలిపారు. మాంసాహార--శాఖాహార జంతువుల సమతుల్యతను తెలుసుకోవడంలో ఈ గణన కీలకంగా మారనుందని పేర్కొన్నారు.

# రాకపోకలకు అడ్డంగా మట్టి కుప్ప

### వాహనదారులు, పాదచారులకు ఇబ్బందులు

### ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్య వైఖరి




**మహేశ్వరం, జనవరి 21 (నినాదం):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం బడంగ్ పేట్ నుంచి నాదర్గుల్, ఎంవిఎసచవతీచర్ ఇంజనీరింగ్ కళాశాల వెళ్లే రహదారి సాత్విక్ రియల్ ఎస్టేట్ అండ్ కన్స్ట్రక్షన్ కార్యాలయం వద్ద ప్రధాన రహదారిపై అడ్డంగా ఉందని, చెట్టును కొట్టేసి గుంత తవ్వి మట్టి కుప్ప నెలల అలాగే ఉంచారు. వాహనదారులు, పాదచారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. రోజూ వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగించే ఈ మార్గంలో మట్టి కుప్పను తొలగించకపోవడంతో ప్రమాదాలు జరుగుతాయన్న భయం నెలకొంది. రహదారి మధ్యలోనే మట్టి, కుప్పలు పేరుకుపోవడంతో రెండు చక్రాల, వాహనదారులు జారిపడే ప్రమాదం పొంచి ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా నాదర్గుల్ రోడ్డు మరింత వాహనదారులు మితిమీరి వస్తున్నారని. ఈ ప్రాంతం మరింత ప్రమాదకరంగా మారుతుందని, వర్షపు నీరు మట్టితో కలసి రహదారి మొత్తం జారుడు బాటగా మారుతోందని చెబుతున్నారు. ఇంజనీరింగ్ కళాశాల, పాఠశాల విద్యార్థులు, వృద్ధులు, మహిళలు ఈ మార్గంలో ప్రయాణించాలంటే భయంతోనే ముందుకు సాగాల్సి వస్తోందని స్థానికుల వాపు. ఒకవేళ, రాత్రి వేళల్లో సరైన వీధి దీపాలు లేకపోవడంతో ప్రమాదాల ముప్పు మరింత పెరుగుతోందని పేర్కొన్నారు. ఇప్పటికే పలువురు వాహనదారులు కిందపడిన ఘటనలు చోటు చేసుకున్నాయని సమాచారం. స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చిన్న సమస్యకే ఇంత అలసత్వం చూపితే ప్రజల భద్రతపై ఎంతవరకు శ్రద్ధ చూపుతున్నారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. తక్షణమే మట్టి కుప్పను తొలగించి రహదారిని సురక్షితంగా మారుస్తేనే ప్రమాదాలు నివారించవచ్చని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అవసరమైతే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రజల భద్రతే లక్ష్యంగా పనిచేయాల్సిన ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖ అధికారులు ఇకనైనా స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు. సమస్యను విస్మరిస్తే తీవ్ర పరిణామాలు ఎదురవుతాయన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి.

# వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణనాయక్






**మహేశ్వరం, జనవరి 21 ( నినాదం):** రైతుల వ్యవసాయ వ్యయాలను తగ్గించి, దిగుబడులు పెంచే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ యాంత్రికరణ పథకాన్ని రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో బి. సరిత, మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్ పిలుపునిచ్చారు. మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం రైతు వేదిక వద్ద కందుకూరు మండలానికి చెందిన 8 మందికి రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పథకం రాయితీపై పరికరాలను అయినా ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీడీవో బి. సరిత, వ్యవసాయ అధికారి వై. లావణ్య, చైర్మన్ కృష్ణ నాయక్ తో కలిసి రైతులకు పంపిణీ చేస్తూ, ప్రొసీడింగ్స్ లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆధునిక యంత్రాలతో సాగు చేస్తే తక్కువ సమయంలో ఎక్కువ పనులు పూర్తి చేయవచ్చని, శ్రమ ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని వారు స్పష్టం చేశారు. వ్యవసాయ రంగంలో కార్మికుల కొరత, పెరుగుతున్న సాగు ఖర్చులు రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న తరుణంలో యాంత్రికనం కీలకంగా మారింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ట్రాక్టర్లు, పవర్ టిల్లర్లు, సీడ్ డ్రిల్స్, రోటావేటర్లు, స్ప్రేయర్లు తదితర వ్యవసాయ పరికరాల కొనుగోలుకు భారీ సబ్సిడీతో సహాయం అందిస్తోంది. చిన్న, సన్నకారు రైతులకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ పథకాన్ని అమలు చేస్తుండడం విశేషం. అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారరౌ వ్యవసాయ యాంత్రికనం పథకం ద్వారా రైతులు ఆధునిక పరికరాలను సులభంగా పొందవచ్చు. యంత్రాల వాడకంతో విత్తనం నుంచి కోత వరకు ప్రతి దశలో సమయం ఆదా అవుతుందని, సాగు సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా వరి, మొక్కజొన్న, పత్తి, కూరగాయల సాగులో యాంత్రిక పరికరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ పథకం కింద రైతులు వ్యక్తిగతంగా లేదా సమూహాలుగా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు (ఎఫ్ పి ఓలు), సహకార సంఘాల ద్వారా యంత్రాలను పొందితే మరింత లాభం ఉంటుందని అధికారులు సూచించారు. అద్దె పద్ధతిలో యంత్రాలను వినియోగించుకునే సౌకర్యం కూడా అందుబాటులో ఉండడంతో చిన్న రైతులకు ఇది ఎంతో ఉపయుక్తంగా మారుతోంది. వ్యవసాయ నిపుణులు మాట్లాడుతూ యాంత్రిక వ్యవసాయం ద్వారా పంటల నాణ్యత మెరుగవుతుందని, దిగుబడులు స్థిరంగా పెరుగుతాయని తెలిపారు. సంప్రదాయ పద్ధతుల కంటే ఆధునిక పరికరాలతో సాగు చేస్తే నీటి వినియోగం తగ్గడమే కాకుండా పర్యావరణానికి కూడా మేలు జరుగుతుందన్నారు. రైతులు తమ సమీప వ్యవసాయ విస్తరణ అధికారి కార్యాలయాలను సంప్రదించి పథక వివరాలు తెలుసుకోవాలని, అర్హత గల వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. వ్యవసాయాన్ని లాభసాటి వృత్తిగా మార్చే దిశగా వ్యవసాయ యాంత్రికనం పథకం కీలక అడుగుగా నిలుస్తుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు యాదయ్య మహేశ్వరం మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మహేశ్వరం సహాయ వ్యవసాయ సంబంధితకులు ఎం సుధారాణి మాట్లాడుతూ.. వ్యవసాయ అంత్రీకరణ పథకం ద్వారా రైతులకు చాలా ఉపయోగంగా చేకూరుతున్నామన్నారు చిన్న సన్నకారు రైతులు ఎస్సీ ఎస్టీ మరియు మహిళల రైతులు ఈ పథకం ద్వారా 50 శాతం సబ్సిడీ పొందుతున్నారన్నారు. ఏ ఈ ఓ లు రాజు, జగదీశ్వర్ చారి, రాఘవేంద్ర చారి, జిల్లా వ్యవసాయ కార్యాలయం నుండి ఎం హరినాథ్, కొత్తూరు గ్రామపంచాయతీ సర్పంచ్ మండల కృష్ణ, లబ్ధిదారులు మల్లేష్, జంగయ్య, నాగేష్, సురేందర్ రెడ్డి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత పారిశ్రామిక సహకారంతో ఏకగ్రీవంగా ఎన్నికలు



**మహేశ్వరం, జనవరి 21 (నినాదం) :** కల్లుగీత వృత్తిదారుల ఐక్యత, సహకార స్ఫూర్తికి నిదర్శనంగా పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికలు ఏకగ్రీవంగా ముగిశాయని ఎన్నికల అధికారి నాగిరెడ్డి సంబంధిత స్టేషన్ (మద్యపానం నిషేధం) ప్రొహిబియేషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ అమనగల్ అండ్ మర్రిపల్లి గ్రామం కడ్తాల్ ఇన్స్పెక్టర్ బద్యనాథ్ చౌహాన్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వృత్తి సంక్షేమమే లక్ష్యంగా, విభేదాలకు తావులేకుండా పరస్పర సమన్వయంతో సాగిన ఈ ఎన్నికలు గీత కార్మికుల సంఘటిత శక్తిని మరోసారిచాటాయి. ఏళ్ల తరబడి జీవనోపాధి సమస్యలు, హక్కుల పరిరక్షణ కోసం పోరాడుతున్న కల్లుగీత కార్మికులు ఈసారి ఏకాభిప్రాయంతో నాయకత్వాన్ని ఎన్నుకోవడం విశేషంగా నిలిచింది. పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి తదితర పదవులకు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం ప్రశాంత వాతావరణంలో సాగగా, సభ్యుల మధ్య పరస్పర గౌరవం, ఐక్యత స్పష్టంగా కనిపించింది. వృత్తి పరిరక్షణ, కనీస ఆదాయం, బీమా, ఆరోగ్య భద్రత, పిల్లల విద్య వంటి అంశాలపై నూతన కమిటీ ప్రత్యేక దృష్టి సారించనుందని సంఘ నాయకులు వెల్లడించారు. ఈ సందర్భంగా పలువురు గీత కార్మికులు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా వృత్తి సంక్షేమమే తమ అజెండా అని స్పష్టం చేశారు. సంఘటితంగా ముందుకు సాగితేనే ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందుతాయని, ఏకగ్రీవ ఎన్నికలే ఇందుకు నిదర్శనమని అభిప్రాయపడ్డారు. పారిశ్రామిక సహకార సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ కల్లుగీత వృత్తి అనేది కేవలం ఉపాధి మాత్రమే కాకుండా గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. వృత్తిని కాపాడుకుంటూ కార్మికుల హక్కులను పరిరక్షించడమే లక్ష్యంగా కొత్త కమిటీ పని చేస్తుందని భరోసా ఇచ్చారు. కల్లుగీత కార్మికుల ఐక్యతకు, సహకార భావనకు అద్దం పట్టిన ఈ ఏకగ్రీవ ఎన్నికలు వృత్తి భవిష్యత్తుకు కొత్త దిశ చూపనున్నాయని కార్మిక వర్గాల్లో ఆశాభావం వ్యక్తమవుతోంది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అధ్యక్షులు ఉడతల యాదయ్య, ఉపాధ్యక్షులు ఎస్. రాములు, సెక్రెటరీ ఎస్. నరసింహ, డైరెక్టర్ బి. జంగయ్య, ఎస్సై చంద్ర కిరణ్, హెడ్ కానిస్టేబుల్ రామావత్ శంకర్ నాయక్, చానా గౌడ్, ఉపేందర్, రామ్ రెడ్డి, స్నేహితులు అభిమానులు కార్యకర్తలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విభేదాలు విడి కలిసి ముందుకు సాగాలి





- తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సీఎం రేవంత్ రెడ్డితోనే సాధ్యం
- కేఎల్ఆర్ పిలుపు

**మహేశ్వరం, జనవరి 21 (నినాదం):** విభేదాలు వీడి కలిసి ముందుకు సాగాలని, అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోనే సాధ్యమని మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ కిచ్చెన్న లక్ష్మారెడ్డి ( కేఎల్ఆర్) పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ తన కార్యాలయంలో జడ్పిటిసి, ఎంపీటీసీ, కందుకూరు మండల కో ఆర్డినేటర్స్ కార్యకర్తలు సీనియర్ నాయకులతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా హాజరై కేఎలచవతీచర్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజల విశ్వాసాన్ని తిరిగి సాధించాలంటే అంతర్గత విభేదాలను పక్కనబెట్టి ఐక్యంగా ముందుకు సాగాలని కాంగ్రెస్ పార్టీ అధినేత స్పష్టమైన పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులు, నేతలు, కార్యకర్తలు అందరూ ఒకే లక్ష్యంతో పనిచేసినప్పుడే రానున్న రాజకీయ సవాళ్లను ఎదుర్కోగలమని ఆయన అన్నారు. పార్టీ నిర్వహించిన కీలక సమావేశంలో మాట్లాడిన వ్యక్తిగత అభిప్రాయాలు, అంతర్గత భేదాభిప్రాయాలు సహజమేనని, కానీ అవి పార్టీ ప్రయోజనాలకు విఘాతం కలిగించే స్థాయికి చేరకూడదని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఉచిత సన్నబియ్యం, రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణాలు మాఫీ, సబ్సిడీలు, కలిసికట్టుగా 16 ఎంపీటీసీ స్థానాలు ఒకటి జడ్పిటిసి విజయం పై ఆశాభావం వ్యక్తం చేశారు. బీజెపి, బీఆరచవతీతీచస్ పార్టీలు ఎలాంటి అభివృద్ధి చేయకుండా జనాలను మద్యం పెట్టి మాయమాటలతో ఓట్లు దండుకున్నారని, మీడియా రంగాన్ని నమ్ముకొని డిగ్రీలు, పీజీ లు, ఎం.సి.జె (మాస్టర్ ఆఫ్ కమ్యూనికేషన్ జర్నలిజం) అర్హత సాధించిన మీడియా సోదరులకు ఇండ్ల స్థలాలు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మీడియా, సోషల్ మీడియా వేదికగా ఎండగట్టాలని యువకులను రోడ్డున వదిలేసారని ఆయన గుర్తు చేశారు. ప్రతి ఇంటికి కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సమక్షమ పథకాలు ఇందిరమ్మ ఇల్లు, పేద, మధ్యతరగతి అందుతున్నాయని ప్రతి ఒక్కరూ విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలపై సమిష్టిగా పోరాడటమే కాంగ్రెస్ అసలైన బలమని గుర్తు చేశారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ప్రజల్లోకి వెళ్లి పార్టీ గొంతును బలంగా వినిపించాల్సిన అవసరం ఉందన్నారు. గత ప్రభుత్వం హయాంలో అమలు కాని పథకాలకు రైతులు, కార్మికులు, మహిళలు, యువత ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త పార్టీ సైనికుడిగా భావించి క్షేత్రస్థాయిలో పని చేస్తేనే కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తిరిగి వస్తుందని పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలు, చరిత్రను మరవకుండా ప్రజాసేవే ధ్యేయంగా ముందుకు సాగాలని సూచించారు. సోషల్ మీడియా, ప్రజా ఉద్యమాల ద్వారా పార్టీ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని, విభేదాలకు తావులేకుండా సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పలువురు సీనియర్ నాయకులు అధినేత పిలుపు పార్టీకి నూతన ఉత్సాహాన్ని ఇచ్చిందన్నారు. అంతర్గత సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకుని, పార్టీని మరింత శక్తివంతం చేయడానికి అందరూ కలిసి కృషి చేస్తామని వారు తెలిపారు. కాంగ్రెస్ శ్రేణుల్లో ఈ పిలుపు సానుకూల స్పందనను రేకెత్తించింది. విభేదాలు విడిచి ఐక్యతతో ముందుకు సాగితేనే ప్రజల మద్దతు లభిస్తుందని, రానున్న ఎన్నికల్లో పార్టీకి ఇది దోహదపడుతుందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులు మార్కెట్ కమిటీ సభ్యులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంఘాల నాయకులు అభిమానులు కార్యకర్తలు పెద్దలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం నాణ్యతలో రాజీపడోద్దు

### చదువుతో పాటు క్రీడలు చాలా అవసరం..!




**పాలేరు, జనవరి 21( నినాదం):** విద్యార్థులకు ప్రభుత్వం అందించే మధ్యాహ్నం భోజనం నాణ్యత లో రాజీ పడొద్దని మంగాపురతండా సర్పంచ్ ధీరావత్ ఆశోక్ రాణి సూచించారు. స్థానిక పాఠశాలను బుధవారం సందర్శించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు, అనంతరం రిపబ్లిక్ డే సందర్భంగా విద్యార్థులకు, క్రీడలు, నిర్వహించారు. పోటీలను ప్రారంభించి విద్యార్థులతో కలిసి కబడ్డీ ఆడి. విద్యార్థులను ప్రోత్సాహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని సూచించారు. మధ్యాహ్నం భోజనం ను ఇంటి దగ్గర తిన్నంత ఫీలింగ్ ఉండేలా అందించాలని అన్నారు. నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితులలో రాజీ పడొద్దని సూచించారు. అదే విధంగా విద్యార్థులకు, రాజీ పడోద్దని సూచించారు. అదే విధంగా విద్యార్థులకు చదువు తో పాటు క్రీడలు చాలా అవసరం అన్నారు. గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చెరువుమాధారం మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, సోసైటీ మాజీ చైర్మన్ డి.బాలాజీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి మృతి ఘటనపై ఆర్జెడి విచారణ



**నాగర్ కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 21 (నినాదం) :** నాగర్‌కర్నూల్ జిల్లా తాడూరు మండలంలోని ఇంద్రకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థి లోకేష్ (14) విద్యుత్ ఘాతంతో మృతి చెందిన ఘటనపై ప్రాంతీయ విద్యాశాఖ సంచాలకులు (ఆర్జెడి) హైదరాబాద్ ఎం. సోమిరెడ్డి విచారణ చేపట్టారు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాశాఖాధికారి రమేష్‌కుమార్‌తో కలిసి ఆయన ఇంద్రకల్ పాఠశాలను సందర్శించి ఘటనపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి, ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులతో మాట్లాడి ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు. మంగళవారం పాఠశాల ప్రహరీకి ఆనుకొని ఉన్న విద్యుత్ స్తంభానికి సంబంధించిన తీగకు విద్యార్థి లోకేష్ చేయి తగలడంతో విద్యుత్ ఘాతానికి గురై కింద పడిపోయాడని ప్రధానోపాధ్యాయుడు వివరించారు. వెంటనే ఉపాధ్యాయులు విద్యార్థిని నాగర్‌కర్నూల్ జిల్లా ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్జెడి ఎం. సోమిరెడ్డి మాట్లాడుతూ, పాఠశాల సమయాల్లో విద్యార్థులను బయటకు పంపరాదని, విద్యార్థుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం మృత విద్యార్థి కుటుంబాన్ని పరామర్శించిన ఆర్జెడి, కుటుంబ పరిస్థితిని గమనించి తన సొంత నిధుల నుంచి రూ.20,000 నగదును అందజేశారు. అలాగే విద్యుత్ శాఖ తరపున మరో రూ.20,000 నగదు సహాయంతో పాటు రూ.5 లక్షల నష్టపరిహార చెక్కును కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి త్యాగరాజు గౌడ్, గ్రామ సర్పంచ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విత్తన బిల్లు రైతుల పాలిట మరణ శాసనం

### పెరుగుతున్న వ్యవసాయ

### దిగుమతులతో సంక్షోభంలోకి

### సాగు రంగం

### ఏఐకెఎస్ జాతీయ అధ్యక్ష, కార్యదర్శులు

### రాజు క్షీర్ సాగర్, రావుల వెంకయ్య




**ఖమ్మం, జనవరి 21(నినాదం):** కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన విత్తన బిల్లు 2025 రైతుల పాలిట మరణ శాసనమని అఖిల భారత కిసాన్ సభజాతీయ అధ్యక్ష, కార్యదర్శులు రాజు క్షీర్సాగర్, రావుల వెంకయ్య లు తెలిపారు. బిజెపి ప్రభుత్వం రైతాంగ విధానాలను అవలంభిస్తుందని ఈ క్రమంలో వ్యవసాయ రంగాన్ని సైతం కార్పొరేట్ శక్తులు ఆక్రమిస్తున్నాయని వారు తెలిపారు. బుధవారం సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రావుల వెంకయ్య మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా ఉండే విత్తన బిల్లును, విద్యుత్ బిల్లును తీసుకు వచ్చిందని వీటిని ఏఐకెఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. అదే సమయంలో ఇండో యుఎస్ వాణిజ్య ఒప్పందాలను సైతం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. భారతదేశం వ్యవసాయ దిగుమతులను పెంచడంతో వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపుతుందని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని రావుల వెంకయ్య తెలిపారు. గతంలో విదేశీ వ్యవసాయ దిగుమతులు కేవలం రూ.70వేల కోట్లు ఉంటే ఇప్పుడు రూ. 3లక్షల కోట్లకు పెరిగాయని వెంకయ్య తెలిపారు. విదేశీ దిగుమతుల కారణంగా వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర రావడం లేదని -ఆయన తెలిపారు. కనీస మద్దతు ధర కోసం పోరాడుతున్నా మోడీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని స్వామినాథన్ చెప్పినట్లుగా సి2ప్లస్ 50 శాతాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దేశంలో రోజుకు 31 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అయినా ఈ ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. జాతీయ అధ్యక్షులు రాజు క్షీర్సాగర్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్మిక, రైతాంగ -వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని దీనిని నిరసిస్తూ ఫిబ్రవరి 12న దేశ వ్యాప్త సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని ఆయన తెలిపారు. - జనవరి మూడు, నాలుగు తేదీలలో నాగపూర్లో జరిగిన జాతీయ సమితి సమావేశాల్లో రైతాంగ సమస్యల పరిష్కారం, వ్యవసాయ రంగ పరిరక్షణకు బహుముఖ ఆందోళనలు చేయాలని నిర్ణయించినట్లు క్షీర్సాగర్ తెలిపారు. మోన్స్ శాంటో, బోల్ గార్డ్ తదితర విత్తన సంస్థలు -రైతులను మోసం చేస్తున్నాయని అయినా మోడీ ప్రభుత్వం విత్తన సంస్థలకు మద్దతుగా నిలుస్తుందన్నారు. సిసిఐ, నాఫెడ్ లాంటి సంస్థలను -రంగంలోకి దింపి వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేయాలన్నారు. రైతు రుణ విముక్తి చట్టం తీసుకు రావాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఆరావళి పర్వతాలను కార్పొరేట్ శక్తులకు అప్పగించడాన్ని నిరసిస్తున్నామన్నారు. ఫిబ్రవరి, మార్చి మాసాల్లో జరిగే రైతాంగ ఉద్యమాలను చేపట్టనున్నామని ఆయన తెలిపారు. నాలుగు లేబర్కోడ్స్కు వ్యతిరేకంగా జరిగే బంద్కు ఏఐకెఎస్ సంపూర్ణ మద్దతునిస్తుందన్నారు. ఈ మీడియా సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవింద రావు, సీనియర్ నాయకులు అడపా రామకోటయ్య, రైతు సంఘం బాధ్యులు మిడికంటి వెంకటరెడ్డి, కూచిపూడి రవి, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం


నిర్మల్ పోలీస్ టైగర్స్ ట్రోఫీ క్రికెట్ విజేతలుగా

## ఏ ఆర్ హెడ్ క్వార్టర్స్ జట్టు

- కుటుంబ సభ్యుల సమక్షంలో ఉత్సాహంగా ముగిసిన రెండు రోజుల పోలీస్ క్రికెట్ టోర్నమెంట్
- పని ఒత్తిడిని తగ్గించి, ఉత్సాహం పెంచే లక్ష్యంతో పోలీస్ సిబ్బందికి క్రీడా పోటీలు : జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్



**నిర్మల్ ప్రతినిధి, జనవరి 21.(నినాదం):**
పోలీస్ సిబ్బందిలో పని ఒత్తిడిని తగ్గించి, శారీరక–మానసిక ఉత్సాహాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో నిర్వహించిన "నిర్మల్ పోలీస్ టైగర్స్ ట్రోఫీ" క్రికెట్ టోర్నమెంట్, పోలీసు అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల సమక్షంలో రెండు రోజుల పాటు ఆహ్లాదకరంగా సాగింది. జిల్లా పోలీస్ కార్యాలయం సమీపంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌ను జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ అట్టహాసంగా ప్రారంభించారు. ఈ టోర్నమెంట్‌లో నిర్మల్ సబ్ డివిజన్, భైంసా సబ్ డివిజన్ మరియు ఏఆర్ హెడ్ క్వార్టర్స్ జట్లు పాల్గొని హోరాహోరీగా పోటీ పడ్డాయి.ఫైనల్ మ్యాచ్‌లో భైంసా సబ్ డివిజన్ మరియు ఏఆర్ హెడ్ క్వార్టర్స్ జట్ల మధ్య జరిగిన ఉత్కంఠభరితమైన పోరులో ఏఆర్ హెడ్ క్వార్టర్స్ జట్టు విజయం సాధించి టైటిల్‌ను కైవసం చేసుకుంది. విజేతలైన ఏఆర్ హెడ్ క్వార్టర్స్ జట్టుకు జిల్లా ఎస్పీ 'నిర్మల్ పోలీస్ టైగర్స్ ట్రోఫీ'ని ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు భైంసా ఏఎస్పీ రాజేష్ మీనా ఐపీఎస్, నిర్మల్ ఏఎస్పీ సాయి కిరణ్ ఐపీఎస్, ఇన్స్పెక్టర్లు ప్రవీణ్ కుమార్, కృష్ణ, ఆర్ ఐ లు రామ్ నిరంజన్ రావ్, రామకృష్ణ, ఎస్ఐ లు, ఆర్ ఎస్ఐ లు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వానికి 'ఏటీఎం'గా

## సింగరేణి కంపెనీ

-రూ.కోట్ల దోపిడీకి తెరాలేపిన కాంగ్రెస్ సర్కార్
-రాజకీయ జోక్యంతో సంస్థ మనుగడ ప్రశ్నర్థకం
-మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్,
టీబిజికేఎస్ రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి



**యైటింక్లయిన్ కాలనీ, జనవరి 21(నినాదం):**
నైనీ బ్లాక్ కుంబకోణం పై సీబీఐ విచారణ జరిపించి, దోపిడీకి తెరలేపిన అధికారులను, ప్రజాప్రతినిధులను కఠినంగా శిక్షించాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డిలు డిమాండ్ చేశారు. సింగరేణి నైనీ కోల్ బ్లాక్ టెండర్లలో జరిగిన భారీ కుంభకోణం పై న్యాయ విచారణ జరిపించాలని, సేవ్ సింగరేణి నినాదంతో బీఆర్ఎస్, దాని అనుబంధ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో సంస్థ వ్యాప్తంగా నిరసన, ధర్నా కార్యక్రమాలు చేపట్టారు. సింగరేణి సంస్థ రామగుండం రీజియన్–2,3 డివిజన్ జీఎం కార్యాలయ, వకీల్ పల్లి మైన్ పై నిర్వహించిన నిరసనలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర ప్రభుత్వం, యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ బైటయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బొగ్గు గనుల కేటాయింపులో జరిగిన భారీ కుంభకోణంపై తక్షణమే సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సింగరేణి పరిరక్షణే లక్ష్యంగా ఓపెన్ కాస్ట్ మరియు అండర్ గ్రౌండ్ మైన్సలలో పనిచేస్తున్న కార్మికులతో కలిసి కథం తొక్కినట్లు పేర్కొన్నారు. మితిమీరిన రాజకీయ జోక్యంతో సింగరేణి సంస్థలో అవినీతి రాజ్యమేలుతుందని ఆరోపించారు. రాజకీయ నాయకుల కబంధ హస్తాలలో కంపెనీ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కొత్త నిబంధనల పేరుతో "సైట్ విజిట్" వ్యవస్థను ప్రవేశపెట్టి, అవినీతికి ఆస్కారం కల్పిస్తున్నారని ఆరోపించారు. ఈ మొత్తం వ్యవహారంపై తక్షణమే సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపి, అవినీతికి పాల్పడిన వారందరినీ గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.సింగరేణి టెండర్లలో జరిగిన దోపిడీ పై సీబీఐ దర్యాప్తు చేయాలి, దోపిడికి సంబంధం ఉన్న ప్రతి అధికారిని, కాంగ్రెస్ లీడర్లను కఠినంగా శిక్షించాలి, కాంగ్రెస్ కబంధ హస్తాల నుండి సింగరేణిని కాపాడాలి, సింగరేణిలో మెడికల్ బోర్డు యధావిధిగా కొనసాగించాలి. కారుణ్య నియమాకాలను అమలుపరచాలి, రిటైర్డ్ ఉద్యోగులకు లాభాల వాటా, దీపావళి బోనస్ ఎలాంటి షరతులు లేకుండా తక్షణమే చెల్లించాలి, రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన 50 వేల కోట్ల రూపాయల బకాయిలను సింగరేణి సంస్థకు వెంటనే చెల్లించాలి లేని పక్షంలో టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ఆందోళన ఉధృత్తం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి, అర్జీ–2, 3 వైస్ ప్రెసిడెంట్స్ ఐలి శ్రీనివాస్, నాగెల్లి సాంబయ్య, సెంట్రల్ కమిటీ నాయకులు చెరుకు ప్రభాకర్ రెడ్డి, అబ్బు శ్రీనివాస్ రెడ్డి, బేతి చంద్రయ్య,దాసరి మల్లేష్, ముసుకుల అనిల్ రెడ్డి, వెంకటేష్, రవితేజ, హమీద్, కూర తిరుపతి, శ్రీనివాస్ రాజు, వినోద్, అనిల్, గంగాధర్, అజయ్, సాయిరాం, నాగరాజ్, రాజేందర్, జీవన్, శ్రీధర్, రాజకుమార్, విష్ణువర్ధన్, రత్నాకర్, ప్రేమ్, బి ఆర్ ఎస్ టౌన్ ప్రెసిడెంట్ మేడి సదానందం, మాజీ కార్పొరేటర్లు మండల కిషన్ రెడ్డి, స్టాలిన్ గౌడ్, గుర్రం ముత్యాలు, రవి నాయక్, బాలరాజు గూడెల్లి రామచందర్, కుమార్ నాయక్, ముక్కెర మొగిలి, పులి రాకేష్ లతో పాటు అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### 45వ డివిజన్ లో కాంగ్రెస్ అభ్యర్థిగా అవకాశం ఇవ్వండి

**కరీంనగర్, జనవరి 21(నినాదం)**
జిల్లా కాంగ్రెస్ డీసీసీ అధ్యక్షులు, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి రాబోయే మునిసిపల్ ఎన్నికల లో పార్టీ కొరకు కష్ట పడ్డ నాకు 45 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అవకాశం కలిపించాలని అధ్యక్షులు మేడిపల్లి సత్యం ను కోరిన యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీము సుల్తానా.కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనడమే కాకుండా జయప్రదం చేయడంలో కీలకంగా వ్యవహరించిన తనకే టికెట్ కేటాయించాలని మాకు మద్దతు ప్రకటించి 45డివిజన్ లో కాంగ్రెస్ అభ్యర్థి గా పోటీ చేసే కలిపించాలని అజీమ్ విన్నవించారు.

## 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి

### జిల్లా కలెక్టర్ కె. హరిత



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జనవరి 21 (నినాదం):**
10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. బుధవారం ఉదయం ప్రార్థన సమయానికి జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 10వ తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున ఉత్తమ ఫలితాల సాధన దిశగా విద్యార్థులను సన్నద్ధం చేయాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు విద్యాబోధన చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించి, నాణ్యమైన విద్య అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. 10వ తరగతి వార్షిక పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలు, బోధన విధానాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సబ్జెక్టులను పాఠ్యాంశాలు అర్థం కాని పక్షంలో ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని, వార్షిక పరీక్షలకు ఏకాగ్రతతో సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత జీవన రక్షణ

- ప్రజలు, యువతే మార్పుకు దూతలు
- రోడ్డు భద్రత మాసోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ
- సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి




**సుల్తానాబాద్, జనవరి 21 (నినాదం):**
రోడ్డు భద్రత జీవన రక్షణ ప్రజలు, యువతనే మార్పుకు దూతలని సిఐ సుబ్బారెడ్డి పిలుపు నిచ్చారు. బుధవారం సుల్తానాబాద్ మండల కేం ద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ కార్యాలయంలో రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని అరేవ్ అలివ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత పోస్టర్ లను ఎస్సె చంద్రకుమార్, అశోక్ రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ పోస్టర్లను స్థానిక బ స్టాండు, మున్సిపల్ కార్యాలయంతో పాటు పట్ట ణంలోని ముఖ్య కూడలిలో పోలీస్ సిబ్బంది అం టించడంజరిగిందని అన్నారు. అనంతరం సిఐ సుబ్బారెడ్డి మాట్లాడుతూ, రోడ్డు భద్రత పాటించి ప్రమాదాలు నివారించే బాధ్యత ప్రతి వాహనదా రునిపై ఉందని ఆయన అన్నారు. ప్రతిరోజు రోజుకో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఆరవ రోజు బుధవారం "అరేవ్ అలీవ్ "కార్యక్రమంలో భాగం గా సోషల్, ఎలక్ట్రాన్, ప్రింట్ మీడియా ట్రాఫిక్ నిబంధనలు,రోడ్డు ప్రమాదాల నివారణకు అవగా హన సదస్సు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. వాహనదారులు రోడ్డు భద్రత పాటించి నప్పుడే వాహనాలు ప్రమాదాలకు గురికావని అ న్నారు. ప్రమాదాలకు కారణం మద్యం సేవించి వా హనాలు నడపడం అతి వేగంగా వెళ్లడం ముఖ్య కారణమని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, అలాగే కార్లు నడిపేవారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించా రు. చాలామంది రోడ్డు భద్రత పాటించడం లేదని దీంతో ఎదురుగా వచ్చే వారికి సైతం ప్రమాదాలు జరిగే సూచనలు ఉన్నాయని అన్నారు. మొబైల్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని,తమపై కుటుం బ సభ్యులు ఎంతో ఆధార పడి ఉంటారని వాహ నంపై వెళ్లేటప్పుడు తగు సూచనలు పాటించి జాగ్రత్తగా వెళ్లాలని సూచించారు.

## కాంగ్రెస్ సర్కార్ ను బర్తరఫ్ చేయాలి...

- మోసాన్ని కప్పి పుచ్చుకునేందుకే హరీష్‌రావుకు నోటీసులు - దావోస్‌లో గురుశిష్యుల కుట్రలను యువత గమనిస్తోంది
- టీబీజికేఎస్..బీఆర్ఎస్ సంయుక్తంగా పోరాటం చేస్తం - మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**మంథని జనవరి 21 (నినాదం)**
బీజేపీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసేలా కార్యాచరణ చేపట్టాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు సింగరేణి టెండర్లలో సైట్ విజిట్ నిబంధన పేరుతో కోట్ల రూపాయల బొగ్గు కుంభకోణానికి పాల్పడి సింగరేణిని కొల్లగొడుతున్న కాంగ్రెస్ నేతల అవినీతిని ఎండగడుతూ ఆర్జీ –3 జీఎం కార్యాలయం ఎదుట చేపట్టిన ధర్నాలో టీబీజీకేస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆర్జీ 3 జీఎంకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనాడు ప్రభుత్వం టెండర్లు రద్దు చేసిందంటే అందులో మోసం ఉందని నిర్ధారణ అయిందని, ఇక విచారణ అవసరంలేదన్నారు. టెండర్ల విషయంలో జరిగిన మోసాన్ని కప్పిపుచ్చుకునేందుకు మాజీమంత్రి హరీష్‌రావుకు నోటీసులు ఇచ్చి విచారణ పేరుతో మభ్యపెట్టే ప్రయత్నాలను, కాంగ్రెస్ డైవర్షన్ పాలిటిక్స్‌ను యావత్ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అంటేనే తెలంగాణ రాష్ట్ర ప్రజల పార్టీ అని ప్రజల కోసమే పార్టీ ఉంటుందనే విషయాన్ని గుర్తించాలన్నారు. హరీష్‌రావుకు నోటీసులు ఇస్తే జంకిపోతారని అనుకుంటున్నారేమో కానీ బీఆర్ఎస్‌శ్రేణులు ఉవ్వెత్తున ఎగిసిపడి ఈ సింగరేణి సంస్థను కాపాడుకుంటున్నారు. బీఆర్ఎస్ పార్టీ జెండాలు కూలుస్తం,..గద్దెలను కూల్చివేస్తం పార్టీశ్రేణులను ఇబ్బందులకు గురి చేస్తమంటూ రేవంత్‌రెడ్డి పిచ్చికూతలు కూస్తే ఎవరు భయపడరన్నారు. తెలంగాణ రాష్ట్రానికి పట్టిన చీడ చెదలు అయిన తెలుగుదేశం పార్టీని మళ్లీ తీసుకురావాలని దావోస్‌లో గురుశిష్యుల కార్యాచరణ కుట్రలను యువత గమనిస్తూనే ఉన్నారన్నారు. టీబీజీకేఎస్, బీఆర్ఎస్ సంయుక్తంగా పోరాటం



చేసి సంస్థను కాపాడుకుంటామని, ఇప్పటికే సింగరేణి కార్మికులకు అనేక ఆశలు ఆరు గ్యారెంటీల పేరుతోమోసం చేశారన్నారు. సింగరేణి డబ్బులను దుబారా ఖర్చులకు వెచ్చిస్తే ఉపేక్షించేది లేదని, సైట్ విజిట్‌ద్వారా వేల కోట్లు కొల్లగొట్టాలనే కుట్రను వీడాలని ఆయన ఈ సందర్భంగా హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బోరిగాం సర్పంచ్ మల్లికార్జున్ రెడ్డిని

## వెంటనే అరెస్ట్ చేయాలి

### తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకంగారి మామయ్య



**నిర్మల్ ప్రతినిధి,(లక్ష్మణ చాంద) జనవరి 21.(నినాదం):**
రాజకీయ కక్షతో ఆదిమ గిరిజన (నాయక్ పోడ్) మహిళపై అత్యంత పాశవికంగా దాడి చేసి, వివస్త్రను చేసి అవమానించిన అగ్రకుల అహంకారి, బోరిగం గ్రామ సర్పంచ్ కోరేపల్లి మల్లికార్జున్ రెడ్డిని తక్షణమే అరెస్ట్ చేయాలని, లెని పక్షం నిర్మల్ ని ముట్టడి కార్యక్రమం చేస్తాం, తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకగారి భూమయ్య డిమాండ్ చేశారు. లక్ష్మణ్ చందా మండలకేంద్రంలోలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకగారి భూమయ్య,జిల్లా అధ్యక్ష, కార్యదర్శి సాకి లక్ష్మణ్,మాజీ సర్పంచ్ సూరప్ సాయన్న, గిరిజన నాయకుడు భీమన్న మాట్లాడుతూ.. చట్టం అంటే మాకు గౌరవం ఉంది. రాయలసీమ కంటే సీన్ కల్పించేలా అందరం చేస్తున్న పోలీసులు ప్రేక్ష పాత్ర వాహిస్తున్నారు. గత సర్పంచ్ ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వలేదన్న కక్షతో సర్పంచ్ మల్లికార్జున్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి బాధితురాలు పోతరాజు చిన్నమ్మపై అమానుషంగా ప్రవర్తించారని మండిపడ్డారు. స్నానాల గదిలో ఉన్న మహిళను బలవంతంగా బయటకు ఈడ్చుకుంటూ వచ్చి, జుట్టు పట్టుకుని కొట్టడమే కాకుండా, "మేము రెడ్డిలము.. నాయక్ పోడ్ లంజా మాకే ఎదురు తిరుగుతావా?" అంటూ అత్యంత హీనంగా కులదూషణకు పాల్పడటం సభ్య సమాజం తలదించుకునేలా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దాడి సమయంలో బాధితురాలి మెడలో ఉన్న 18 మాసాలు బంగారు గొలుసును కూడా నిందితులే అపహరించారని, పక్కా పథకం ప్రకారమే ఈ ఘాతుకానికి తెగబడ్డారని వారు ఆరోపించారు. సర్పంచ్ పదవిలో ఉన్న వ్యక్తి ఒక మహిళా అని కూడా చూడకుండా ఇంతటి అరాచకానికి నాయకత్వం వహించడం అప్రజాస్వామికమని, బాధ్యతాయుతమైన పదవిలో కొనసాగే హక్కు అతనికి లేదని వారు స్పష్టం చేశారు. నిందితులు నిత్యం బాధితుల ఇళ్లపైకి వచ్చి చంపేస్తామని బెదిరిస్తున్నారని, అధికారులకు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు సర్పంచ్‌ను అరెస్ట్ చేయకపోవడం వెనుక ఎవరి ఒత్తిళ్లు ఉన్నాయని వారు ప్రశ్నించారు. అగ్రకుల అహంకారంతో గిరిజనులను వేధిస్తున్న మల్లికార్జున్ రెడ్డిని మరియు అతనికి సహకరించిన వారిని వెంటనే ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ మల్లికార్జున్ రెడ్డిని తక్షణమే పదవి నుండి సస్పెండ్ చేయాలని, బాధిత గిరిజన కుటుంబానికి పోలీస్ రక్షణ కల్పించాలని గిరిజన సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. పోలీసులు వెంటనే స్పందించి నిందితులను అరెస్ట్ చేయకపోతే, జిల్లావ్యాప్తంగా ఆదిమ గిరిజన సంఘాలను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. గిరిజన మహిళా ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన నిందితులకు చట్టపరంగా కఠిన శిక్ష పడే వరకు తమ పోరాటం ఆపబోమని సూరప్ సాయన్న మరియు భీమన్న స్పష్టం చేశారు. ఈ సమావేశంలో తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు సాకి లక్ష్మణ్, నాయకులు కోపుల చిన్నయ్య,ఆదివాసి నాయకులు పాల్గొన్నారు.

సింగరేణి టెండర్లలో దోపిడీపై

## సిబిఐ దర్యాప్తు చేయాలి

మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్,
టీబీజీకేస్ అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి డిమాండ్



**గోదావరిఖని, జనవరి 21(నినాదం):**
సింగరేణి టెండర్లలో జరిగిన దోపిడీ పై సీబీఐ దర్యాప్తు చేయాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డిలు డిమాండ్ చేశారు. బుధవారం అర్జీ–1 జీఎం ఆఫీసుఎదుట నిర్వహించిన నిరసన కార్యక్రమానికి వారు హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు ఉపాధినిస్తూ, రాష్ట్ర అభివృద్ధికి వెన్నముకగా నిలిచిన సింగరేణి సంస్థను రేవంత్ రెడ్డి ప్రభుత్వం బంగారు బతుగా మార్చివేసిందని అన్నారు. సాక్షాత్తు సీఎం, డిప్యూటీ సీఎం, మరో మంత్రి అనుయాయులకు నైనీ బ్లాకును కట్టబెట్టేందుకు చేసిన కుట్రలు బహిర్గతం అయ్యాయని, ఇందుకు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క పెట్టిన మీడియా సమావేశమే సాక్ష్యమని వెల్లడించారు. సైట్ విజిటింగ్ సర్టిఫికెట్ అనే కొత్త విధానానికి తెరలేపి ఒరిస్సా లోని నైనీ బ్లాక్ గనులను సింగరేణినీ దోచుకునే కుట్రలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. గతంలో డీజిల్ సింగరేణి బల్క్ గా సప్లై చేసేది,.ఇప్పుడు కాంట్రాక్టర్లకే కేటాయించడంతో మరింత దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో మైనస్ 20 టెండర్ కోట్ చేస్తే,కాంగ్రెస్ పెద్దలు ప్లస్ 10 కి పెంచి మరింత దోపిడి చేస్తున్నారని ఆరోపించారు. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఇప్పుడు వరకు టెండర్ల దోపిడి పై స్పందించకపోవడం లో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ వచ్చిన రెండేండ్లలో సింగరేణి సంస్థను మొత్తంగా దోపిడి చేస్తున్నారని, కేసీఆర్ హయంలో సింగరేణి సంరక్షించబడిందని వెల్లడించారు. దోపిడితో సంబంధం ఉన్న ప్రతి అధికారిని, కాంగ్రెస్ లీడర్స్ ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టీబీజీకేఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూనె కొమురయ్య, అధికార ప్రతినిధి పర్లపల్లి రవి, ఉపాధ్యక్షులు వడ్డేపల్లి శంకర్ నడిపల్లి అభిషేక్ రావు కోశాధికారి చెలుపూరి సతీష్ పలాడి శ్రీనివాసరావు మోదంపల్లి రాజేశం వాసర్ల జోసెఫ్ టిఆర్ఎస్ నాయకులు కవితా సరోజన తోట వేణు చిరంజీవి నూతి తిరుపతి తోకల రమేష్ జనగాం మల్లేష్ ఉప్పులేటి తిరుపతి మీస రాజు మురళీకృష్ణ రాజు ఆరిఫ్ కొప్పుల శ్రీనివాస్ రవీందర్ కరట రాములు దేవేందర్ మల్లారెడ్డి వేణు ప్రసాద్ కుమార్ సుకుమార్ శ్రీకాంత్ ప్రసాద్ ఎండి మజార్ మధు సందీప్ వేణు సుకుమార్ పాల్గొన్నారు.

మంథని చరిత్రను రూపుమాపే

## ప్రయత్నం చేస్తున్న దుద్దిళ్ల శ్రీధర్

– సొంత కుటుంబం పేరు కోసం కోట్ల నిధులు వృధా
– చరిత్రను కాపాడాలంటూ మేధావులకు లేఖలు రాస్తున్నా
– నిలదీయకపోతే మంథని మూలాలను మట్టిలో కలిపేస్తాడు
– తమ హాయాంలో ఇబ్బందుల్లేకుండా అభివృద్ధి చేశాం
– మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్




**మంథని జనవరి 21 (నినాదం)**
మన పూర్వీకులు పొందుపర్చిన మంథని పట్టణాన్ని ధ్వంసం చేసి చరిత్రను రూపుమాపేందుకు మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ శ్రీకారం చుట్టారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పేర్కొన్నారు. బుధవారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ తాత ముత్తాతల కాలం నుంచి మంథనికి ఒక చరిత్ర ఉందని ఆ రోజుల్లోనే ఏది ఎక్కడ ఉండాలో ఆలోచన చేసి పొందుపర్చిండ్లని తెలిపారు. మంథని పట్టణ పరిధి అబాదీ స్థలంలో ఉందని పరిధి దాటితేనే రెవెన్యూ స్థలం మొదలవుతుందన్నారు.ఆనాడు టౌన్ మున్సిపాలిటిగా ఉన్న సమయంలో చైర్మన్‌గా సువర్ణ చంటయ్య, ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యేగా గులుకోట శ్రీరాములు ఉండేవారని, అలాంటి గ్రామాన్ని పూర్తిగా అస్తవ్యస్తం చేసే విధంగా మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ తన సొంత కుటుంబం పేరు కోసం ఆయన తండ్రి పేరు పెట్టుకోవడానికి వందల కోట్లను వృధా చేస్తూ మంథని చరిత్రను మట్టిలో కలుపే ప్రయత్నం ప్రారంభించారని అన్నారు. అయితే ఎమ్మెల్యే ప్రయత్నాలను, కుట్రలను అరికట్టాల్సిన బాధ్యత ఈ మట్టిలో పుట్టిన ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈనాడు మున్సిపాలిటీని తీసేసి పక్కకు కడుతాండ్లని, ప్రస్తుతం మున్సిపాలిటి కార్యాలయానికి వెళ్లకుండా అన్నీ ఆన్‌లైన్‌లోనే చేసుకుంటున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. చరిత్ర ఉన్న మున్సిపాలిటీని అక్కడి నుంచి తొలగించడం, సివిల్ ఆస్పత్రిని చెరువులో నిర్మించడం, జడ్జిల క్వాటర్లను కూలగొట్టడం,ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్‌ను ఎక్కడో నిర్మించడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. మంథనిలో ఉన్న మా చరిత్రను చెడిపేసి దుద్దిళ్ల కుటుంబ చరిత్రను రాసుకోవడానికి ఇవ్వాల చరిత్ర కల మంథనిని రూపుమాపుతున్నాడని ఆయన విమర్శించారు. ఈ విషయంలో పట్టణంలో ఉన్న మేధావులకు లెటర్లు రాస్తున్నట్లు ఆయన చెప్పారు. వాళ్ల తండ్రి పేరు మాకు ఎందుకు ఆపాదించే ప్రయత్నం చేస్తున్నడో అర్థం కావడం లేదన్నారు . తమ హాయాంలో మంథని అభివృద్ధిలో ఎవరికి ఇబ్బంది పెట్టలేదని, రింగ్‌రోడ్డు నిర్మాణంలో ఒక్క ఇల్లు పోకుండా నిర్మించామన్నారు. గ్రౌండ్‌ను తీర్చిదిద్దామని, ఇంటర్నేషనల్ స్థాయిలో చేయాలనే ఆలోచనతో ప్లాట్ ఫాంలు తయారు చేశామన్నారు.బర్రెకుంటను తీసేసి స్టేడియం చేయాలని ఆనాడు ఇదే ఎమ్మెల్యే చూస్తే బర్రెకుంట కాదని అంబేద్కర్ నగర్ కుంట అని దానిని అభివృద్ధి చేసేందుకు బన్నెచెరువుకు లింక్ చేసి నీళ్లను తీసుకువచ్చినట్లు తెలిపారు. కూచిరాజ్‌పల్లి గొల్లగూడెం బోయిన్‌పేటను అభివృద్ధి చేయాలని చూశామన్నారు. ఇప్పుడు మంథని గ్రామ రూపురేఖలు లేకుండా పట్టణాన్ని ద్వసం చేయాలని చూస్తున్నాడని, 80ఏండ్ల పైబడి ప్రజా జీవితంలో ఉద్యోగ రంగంలో పని చేసి అనుభవం ఉన్న వాళ్లు స్పందించాలన్నారు. మనం నోరు విప్పకపోతే మంథని పేరును దుద్దిళ్ల శ్రీపాద పేరు పెట్టే ప్రమాదం ఉందని, అన్యాయాలను అక్రమాలను నిలదీయకపోతే చరిత్ర క్షమించదని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నినాదం

గురువారం 22 జనవరి 2026

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం


## బ్రహ్మణులు సామాజికంగా ఆర్ధికంగా, రాజకీయంగా ఎదగాలి

### మున్సిపాలిటీ ఎన్నికలలో అన్ని పార్టీలు సీట్లు కేటాయించాలి

### కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలచారీ





**పాలేరు జనవరి 21( నినాదం) :** బ్రహ్మణులు సామాజికంగా ఆర్థికంగా,రాజకీయంగా ఎదగాలని కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలచారి సూచించారు. బుధవారం మండల కేంద్రంలో అఖిల భారత బ్రహ్మణ ఫ్రంట్ ఆధ్వర్యంలో రాష్ట్ర నూతన కమిటి రాష్ట్ర అధ్యక్షుడు గా ఇంగువ రామకృష్ణ తో పాటు కమిటి ప్రమాణాస్వీకారం చేశారు. ముఖ్యఅతిధిగా హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బ్రహ్మణులను అన్ని రాజకీయ పార్టీలు గుర్తింపు ఇవ్వాలంటే అంతా సంఘటితంగా ముందుకు సాగాలని సూచించారు.త్వరలో జరగనున్న కార్పోరేషన్, మున్సిపాలిటీ ఎన్నికలలో అధిక స్ధానలు కేటాయించాలని సూచించారు.తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నటు తెలిపారు.ప్రభుత్వ పథకాలను,బ్రహ్మణులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు కూడ రేషన్ కార్డులు కూడ తీసుకోకపోవటం బాధకరమని పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతీ ఒక్కరూ రేషన్ కార్డు పొందాలని సూచించారు. అదే విధంగా ఇందిరమ్మ ఇళ్ల తీసుకోవాలని అన్నారు. 50 లక్షల మంది కి ఉచితంగా ప్రభుత్వం కరెంట్ అందిస్తున్నట్లు తెలిపారు. 70 లక్షల మంది కి కొత్తగా రేషన్ కార్డులు అందించారని అన్నారు. దీని ద్వారా సన్న బియ్యం తో పాటు, వైద్య సేవలు పొందవచ్చునని అన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం సంఘం బలోపేతం కు కృషి చేయాలని అన్నారు. వృత్తి ధర్మంతో పాటు సమాజంలో ప్రభుత్వం అందించే పథకాల లబ్ధి పొందాలని సూచించారు. రాజకీయ పార్టీలు గుర్తించాలంటే ముందుగా బ్రహ్మణులు ఏకతాటి పై రావాలని.. అందుకు వారిలో చైతన్యం తీసుకరావాల్సిన బాధ్యత కమిటి ప్రతినిధుల పై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తుమ్మల యుగంధర్, సంఘం ప్రతినిధులు సాయినాథ్, కె.నరసింహారావు, ఉమాప్రసాద్, నిశాంత్ శర్మ, లావణ్య, లింగమూర్తి, నరసింహామూర్తి, సర్పంచ్ వెంకటలక్ష్మి, వివిధ పార్టీల ప్రతినిధులు మానుకొండ దుర్గారావు, వద్దె జగన్, కడియాల నరేష్, ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

## చనిపోయాడు అనుకున్న మరొక్క వ్యక్తిని 8 సంవత్సరాల తరువాత కుటుంబసభ్యుల చెంతకు చేర్చిన మాతృదేవోభవ





**మహేశ్వరం, జనవరి 21 (నినాదం) :** మహారాష్ట్ర,పూణే ,హవేలీ తాలుక, కుంజిర్ వాడికి చెందినా నారాయణ్ గులాబ్ కల్భోర్ అనే వ్యక్తి గత ఎని మిది సంవత్సరాల క్రితం నారాయణ్ గులాబ్ కల్భోర్ అనే వ్యక్తి మతిస్థి మితం సరిగ్గా లేకపెరిగిన జుట్టు గడ్డం,మాసిన బట్టలతో సికింద్రాబాద్ ప్రాంతంలో తిరుగుతుండగా నాలుగు సంవత్సరాల క్రితం మాతృదేవోభవ అనాధ ఆశ్రమానికి స్థానికులు సమాచారం అందించడం తో ఆ వ్యక్తిని చేరదీసి ఆశ్రమంలో ఆశ్రయం కల్పించడం జరిగింది.ఆ వ్యక్తిని గురించి వివరాలు కనుగొనే ప్రయత్నం చేయగా తనగురించి ఏమి చెప్పేవాడు కాదు.గత కొన్ని రోజుల క్రిందట అతనికి ఆధార్ ను నమోదు చేసే క్రమంలో అతని ఫింగర్ ప్రింట్స్ పెట్టగానే అతను ఇదివరకే ఆదార్ ను కలిగి ఉన్నాడని తెలిసి ఆధార్ హెడ్ ఆఫీస్ అమీర్ పేట్ కు తీసుకెళ్ళి అతని ఆధార్ను తీసుకొని అందులో ఉన్న ఫోన్ నెం సంప్రదించగా వారి కుమారుడు తమ తండ్రి ఉన్నాడని తెలుసుకుని భావోద్వేగశీ తో కన్నీరు కార్చడం జరిగింది.తమ తండ్రి చనిపోయడనుకున్నాము అని బాధతో తెలుపుతూ తమ తండ్రిని మళ్ళి చూస్తామనుకోలేదని.తమ తండ్రిని తమ చెంతకు చేర్చినా ఆశ్రమం వ్యవస్థాపకులు గట్టు గిరికి ఎల్లప్పుడు రుణపడి ఉంటామని తెలిపారు.ఆదిబట్ల ఎస్.ఐ వెంకటేష్ సమక్షంలో వారి కుమారులు యోగేష్ నారాయణ్,జీవన్ నారాయణ్ లకు కు తమ తండ్రిని అప్పగించడం జరిగింది.

## వాసవిమాత పతాక ఆవిష్కరణలు



**మిర్యాలగూడ జనవరి 21(నినాదం):** మిర్యాలగూడ పట్టణంలోని బంగారు గడ్డలో గలశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దివ్యహిత మహా కుంభాభిషేక మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈనెల 20 నుండి 23 వరకు నిర్వహిస్తున్న ఉత్సావాలలో భాగంగా బుధవారం ఉదయం 9 గంటలకు మహా కుంభాభిషేక జ్యోతి ప్రజ్వలన, వాసవి మాత పతాక అవిష్కరణలు నిర్వహించారు. దాతల గోత్రనామములతో గణపతిపూజ, పుణ్యాహవాచనము, పంచగవ్య ప్రాశనలు, దీక్షాధారణలు గోపూజ, అమ్మవారి పవిత్రసమర్పణలు,సర్వతో భద్ర మండపాద్యావాహనలు, అగ్నిమథనము, అగ్నిప్రతిష్ఠాపనలు.మూలమంత్ర హోమములు, తీర్ధప్రసాద వినియోగములు. సాయంత్రం నుండి పవిత్రనదీ జలములతో నింపిన “1080 కలశాలు” ఆవాహనలు, పూజలు.రాత్రి 8గంటలకు మహా మంగళ హారతి, మంత్ర పుష్పములు, తీర్ధప్రసాద వితరణ చేసారు. ఈనెల 22న ఉదయం 5 గంటలకు ప్రత్యేక పూజలు జరుగుతాయన్నారు. ఈనెల 23న మధ్యాహ్నం 1గంట నుండి శ్రీ వాసవి మాత మహా ప్రసాదము, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి రథోత్సవ కార్యక్రమం జరుగుతుందన్నారు. పవిత్రమైన కుంభాభిషేకమునకు పెనుగొండ క్షేత్ర వాసవి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ ప్రజ్ఞానందా సరస్వతి బాలస్వామి, శ్రీశ్రీశ్రీ వామన శ్రమ స్వామీజీ వైశ్య గురుమఠం పీఠాధిపతులు విచ్చేయుచున్నారని వారు తెలిపారు. మిర్యాలగూడ వాసవి మాత ఆలయ ఆస్థాన సిద్ధాంతి ఆగామ శిరోమణ బ్రహ్మశ్రీ పీసపాటి లక్ష్మీ గణపతి శాస్త్రి మహోత్సవం కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. భక్తులు సందర్శించి తీర్థ ప్రసాదాలను స్వీకరించేందుకు తరలి రావాల్సిందిగా కోరారు.

## నీటి సరఫరాపై స్పెషల్ డ్రైవ్

### స్థానిక సంస్థల ఇంచార్జ్ కలెక్టర్ వై. అశోక్ రెడ్డి



**నల్లగొండ ప్రతినిధి జనవరి 21 (నినాదం ) :** గ్రామాల్లో ప్రజలకు నిరంతరం స్వచ్ఛమైన త్రాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రత్యేక నీటి సరఫరా డ్రైవ్ చేపట్టనున్నట్లు స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి తెలిపారు. బుధవారం కలెక్టరేట్లోని తన చాంబర్లో సంబంధిత జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని ఎక్కడా త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రత్యేక డ్రైవ్?లో భాగంగా గ్రామాల వారీగా బోర్లు, హ్యాండ్?పంపులు, ఓవర్?హెడ్ ట్యాంకులు, పైప్?లైన్లు పూర్తిస్థాయిలో తనిఖీ చేయాలని ఆదేశించారు.పనిచేయని మోటార్లు, లీకేజీలు, బ్రేక్?డౌన్లను వెంటనే గుర్తించి తక్షణమే మరమ్మతులు చేయాలని చెప్పారు. తాగు నీటి ట్యాంకులను శుభ్రపరచి తప్పనిసరిగా క్లోరినేషన్ చేయాలని , అవసరమైన చోట అదనపు బోర్లు, ప్రత్యామ్నాయ నీటి వనరులు సిద్ధం చేసుకోవాలని చెప్పారు.ప్రజల నుంచి వచ్చేతాగునీటి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలన్నారు.తాగునీటి సమస్యలపై నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రత్యేక డ్రైవ్ విజయవంతానికి గ్రామ పంచాయతీ ప్రతినిధులు వినియోగించాలని, మహిళా సంఘాలు, ప్రజలు సహకరించాలని కోరారు.తాగునీటిని వృథా చేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.డిపిఓ శంకర్ నాయక్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ నాగేశ్వరరావు ,ఆర్డబ్ల్యూఎస్ ఈ ఈ శాంత కుమారి ,తదితరులు హాజరయ్యారు.

## క్రీడాకారులను ప్రోత్సహించడం కోసమే సీఎం కప్ టోర్నమెంట్‌లు



**చింతపల్లి, జనవరి21(నినాదం):** గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యం కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించడం కోసమే సి ఎం. కప్ టోర్నమెంటులను ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ అసిస్టెంట్ కమిషనర్ అనిత అన్నారు. మండలంలోని కుర్మపల్లిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న సీఎం కప్ - 2025-26 క్లస్టర్ స్థాయి క్రీడా టోర్నమెంట్ ను నల్గొండ జిల్లా డి వై ఎస్ ఓ.అక్బర్ అలీ తో కలిసి బుధవారం ఆమె ప్రత్యేకంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో బాల బాలికలు ఎంతో చురుకుగా క్రీడలలో పాల్గొనడం అభినందనీయమన్నారు. పాఠశాలలో జరుగుతున్న కబడ్డీ, వాలీబాల్ తదితర క్రీడలను పరిశీలించి, క్రీడాకారుల ఉత్సాహం, క్రమశిక్షణ, ఆటతీరు పట్ల ప్రశంసలు కురిపించారు. పాఠశాలలోని మౌలిక సదుపాయాలు, క్రీడా మైదానం, నిర్వహణ తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మ చరి క్రీడల నిర్వహణలో కీలక పాత్ర పోషించిన పి డి.లు సౌజన్య, తస్లీమ్, రెహనాలను ఆమె అభినందించారు. పాఠశాలకు సహకరిస్తున్న గ్రామ సర్పంచ్ కట్ట మహేష్ ను ఆమె అభినందించారు. క్లస్టర్ టోర్నమెంట్ లు గ్రామీణ యువతలో క్రీడా ప్రతిభను వెలికితీయడంతో పాటు, ఆరోగ్యకరమైన జీవనశైలికి దోహదపడుతుందని పేర్కొన్నారు. సీఎం కప్ లక్ష్యాలకు అనుగుణంగా క్రీడలను విజయవంతంగా నిర్వహిస్తున్న నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డి పిలుపు మేరకు నిరసన కార్యక్రమం





**మహేశ్వరం, జనవరి 21 (నినాదం) :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపుమేరకు రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం మండల పరిధిలోని చరికొండ గ్రామంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తూట్లు పొడుస్తూ మోడీ సర్కార్ నూతనంగా తీసుకువచ్చిన వీబీజీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజి నరేగా) స్థానంలో మోడీ సర్కారు కొత్తగా తీసుకువచ్చిన వీబీజీ - రాంజీ 2025 వికసిత్ భారత్ గ్యారంటీ రోజ్ గార్ అండ్ ఆజీవికా మిషన్ గ్రామీణ బిల్లును కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. ఈ నేపథ్యంలో గౌరవ పిసిసి అధ్యక్షులు పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వం దేశవ్యాప్త ఆందోళనకు పిలుపునిచ్చిన క్రమంలో రంగారెడ్డి జిల్లాలోని కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండల పరిధిలోని చరికొండ గ్రామంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా చల్లా నరసింహారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి సర్కార్ దేశ స్వాతంత్రోద్యమ కాలపు జాతి నేతల పేర్లను నిస్సిగ్గుగా తొలగించేందుకు వెనకాడటం లేదంటూ మండిపడ్డారు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి దాని స్థానంలో కొత్త చట్టం తీసుకురావటం దుర్మార్గం అన్నారు, ఆరచవతీతీచసచవతీతీచస్ భావజాలంతో బిజెపి ప్రభుత్వం మహాత్మునిపై విద్వేషం వెలగక్కుతుందన్నారు. మతోన్మాదం ప్రతిబింబించేలా కొత్త చట్టాలకు పేర్లు పెడుతుంద న్నారు ఇది భారత దేశ లౌకిక రాజ్యాంగానికి పూర్తి విరుద్ధమన్నారు ఈ చర్యను బిజెపి ఆ ప్రజాస్వామిక పాలనకు పరాకాష్టగా పేర్కొనవచ్చున్నారు. వర్షాభావంతో కరువుకూరల్లో చిక్కుకున్న రైతు కూలీలకు ఉపాధి కల్పించేందుకు చేపట్టిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని బిజెపి ప్రభుత్వం తిలోదకాలు ఇచ్చిందన్నారు. నూతన చట్టం రాష్ట్ర ప్రభుత్వాలపై అదనపు భారం మోపనుందన్నారు. మన రాష్ట్రాల సుమారు 3000 కోట్ల భారాన్ని మోయాల్సి వస్తుందన్నారు, 60 రోజుల పాటు ఉపాధి పనులపై నిషేధం రాష్ట్రాలపై భారం వేయడంతో ఉపాధి పని రోజులు తగ్గిపోతాయన్నారు, వ్యవసాయ సంక్షోభం పెరిగి మరిన్ని ఆత్మహత్యలకు దారితీస్తుందని వారు అన్నారు ఓవైపు మహాత్మా గాంధీ పేరు తొలగింపు మరోవైపు రాష్ట్రాలపై అదనపు భారం పడుతున్న ప్రతిపక్షంలో ఉన్న బీఆరచవతీతీచస్ పార్టీ నోరు మెదపకపోవడం చూస్తుంటే కేంద్రం వద్ద చేతకాని పిరికిపందల మారారా.. అన్నట్లు అనిపిస్తుందని వారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి కూలీల ఆగ్రహానికి గురికాకముందే నూతన చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, పిసిసి మెంబర్ శ్రీనివాస్ గౌడ్, యాట నరసింహ, సర్పంచ్ మహేందర్ గౌడ్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రోహిత్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు బిచ్య నాయక్, శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రాములు, చాప బీమ్, వెంకటేష్, రామకృష్ణ మరియు ఉపాధి హామీ కూలీలు గ్రామస్తులు భారీ ఎత్తున హాజరయ్యారు.

## ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలి

### డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి



**కోదాడ,జనవరి21(నినాదం):** ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియ మాలను తప్పనిసరిగా పాటిం చాలని కోదాడ డి.ఎస్. శ్రీనివాస్ రెడ్డి అన్నారు.కోదాడ లో పట్టణ, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన ర్యాలీ విద్యార్థులతో నిర్వహించారు ఈ కార్యక్రమానికి హాజరైన డిఎస్పీ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ... రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి, ప్రజలలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినూత్న కార్యక్రమమే అరైవ్ అలైవ్ అని దీనిని పోలీస్ శాఖ తరపున విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పిస్తామని తెలిపారు. పట్టణ సీఐ శివ శంకర్, మోటార్ వెహికల్ ఆర్టిసి డివిజన్ మేనేజర్, పట్టణ ట్రాఫిక్ పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రాధాన్యం

### చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య





**చేవెళ్ళ జనవరి 21(నినాదం):** చేవెళ్ల మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రభుత్వం ద్వారా భారీగా నిధులు సమకూర్చి ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నా మని స్థానిక శాసనసభ్యులు కాలె యాదయ్య పేర్కొన్నారు. బుధవారం ఆయన చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని ఊరెళ్ల, మొండివాగు, దేవుని ఎర్రవల్లి, రామన్నగూడ, దామరగిద్ద, ఇబ్రహీం పల్లి వార్డు, రంగారెడ్డి కాలనీ, హౌసింగ్ బోర్డు కాలనీ, రజకనగర్, ఇంద్రారెడ్డి నగర్, ఎర్రోని కొటాల, కండవాడ, నారాయణదాస్ గూడ, పల్గుట్ట, కేసారం, మల్కాపూర్ తదితర ప్రాంతాల్లో హెచచవతీతీచండీఏ నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు హాజరై ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీసీ రహదారులు, బీటీ రోడ్లు, భూగర్భ మురుగు కాలువలు, వీధి దీపాలు, బ్రిడ్జి వంటి కీలక పనులు ప్రారంభమయ్యాయి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... పట్టణ ప్రజలకు మెరుగైన వసతులు అందించడమే లక్ష్యంగా మున్సిపాలిటీలో విస్తృత అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా చర్యలు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. మాజీ పీసెస్ చైర్మన్లు మాజీ సర్పంచులు ఉప సర్పంచ్లు, ఎంపీటీసీ జెడ్పిటిసిలు వార్డ్ మెంబర్లు ఏ ఎస్ సి చైర్మన్ లు సీనియర్ నాయకులు వార్డు సభ్యులు పార్టీ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలు, పిల్లలు తప్పనిసరిగా పోషకాహార నియమాలు పాటించాలి

### నందిగామ గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన సర్పంచ్ భూక్య భాస్కర్



**నల్లబెల్లి, జనవరి 21 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నందిగామ గ్రామంలో ᐟర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే సమతుల్యమైన పోషకాహారం తప్పనిసరిగా తీసుకోవాలని నందిగామ గ్రామ సర్పంచ్ భూక్య భాస్కర్ అన్నారు. నందిగామ గ్రామం సెంటర్ నెంబర్--2 అంగన్వాడీ కేంద్రంలో బుధవారం గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం, పిల్లలకు దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ భూక్య భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు బాలామృతం, గుడ్లు, పాలు తదితర పోషకాహార పదార్థాలను పంపిణీ చేశారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలు, పిల్లలకు అందుతున్న ఆహార పదార్థాల నాణ్యత, పంపిణీ విధానాలు, నమోదు వివరాలపై సర్పంచ్ ఆరా తీశారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సక్రమంగా అందేలా అధికారులు, అంగన్వాడీ సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భూక్య భాస్కర్ మాట్లాడుతూ, గర్భిణీ స్త్రీలు ఆహారంలో సమతుల్యతతో పాటు వైవిధ్యం పాటించాలని అన్నారు. ఒకే రకమైన ఆహారాన్ని అధికంగా తీసుకోకుండా, శరీరానికి అవసరమైన కేలరీలు మాత్రమే తీసుకునేలా జాగ్రత్త వహించాలని సూచించారు. పోషకాహార లోపం వల్ల తల్లి, బిడ్డ ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య అధ్యక్షురాలు మమత మాట్లాడుతూ, పిల్లలకు రెండేళ్ల వయస్సు వరకు తల్లి పాలు తప్పనిసరిగా ఇవ్వాలని అన్నారు. పిల్లల శారీరక, మానసిక అభివృద్ధికి తల్లి పాలు ఎంతో కీలకమని వివరించారు. నిత్యం ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు ఆహారంలో చేర్చుకోవాలని, శుభ్రమైన ఆహారపు అలవాట్లు అలవర్చుకోవాలని సూచించారు.గ్రామ పంచాయతీ కార్యదర్శి వద్ది రాజు మాట్లాడుతూ, ఎక్కువగా నీళ్లు తాగడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా అనేక రోగాలను దూరం చేయవచ్చని అన్నారు. గ్రామంలో పారిశుద్ధ్యంపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సుజాత, ఆయా కలమ్మ, గర్భిణీ స్త్రీలు, మహిళలు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు బిక్షపతి, మృతి బాధాకరం

### ఎంఈఓ లక్ష్మణ్, పిఆర్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సుశీల, దిగ్భ్రాంతి



**చేవెళ్ల జనవరి 21(నినాదం):** ఉపాధ్యాయులు(ఫిజికల్ డైరెక్టర్) బిక్షపతి సేవలు మరువలేనివని, ఆయన మృతి చాలా బాధాకరమని, ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, పి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సుశీల బాధాకరమని, అన్నారు.చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి మండల పరిధిలోని సంకపల్లి గ్రామానికి చెందిన, బిక్షపతి, షాబాద్ మండల పరిధిలోని తాళ్లపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహించేవాడు..ఈనెల 13 -01-2026 రోజున అనారోగ్యంతో మరనించాడు. ఈ మేరకు షాబాద్ మండల పిఆర్టియు టీఎస్, సభ్యులు, తోటి ఉపాధ్యాయలు విషయం తెలుసుకొని, వారి సొంత గ్రామం, సంకేపల్లి లోని వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు..వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని తెలుపుతూ, టీఎస్ పిఆర్టియు సభ్యులు 75000/- రూపాయలు, తాళ్లపల్లి పాఠశాల తోటి ఉపాధ్యాయులు30000/- రూపాయలను వారి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించారు..

**ఎంఈఓ లక్ష్మణ్, వారి సేవలను గుర్తు చేస్తూ..**

(భౌతిక విద్య ఉపాధ్యాయులు) విద్యార్థుల శారీరక, మానసిక, సామాజిక అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాటు చేయడంలో వారి సేవలు మరువలేనివి, స్మరించుకున్నారు. వారు మరణించడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు..ఈ కార్యక్రమంలో షాబాద్ మండల పి ఆర్ టి యు అధ్యక్షులు డేవిడ్ రెడ్డి, గౌ.అధ్యక్షులు అంజయ్య, ప్రధాన కార్యదర్శి క్రిష్ణ,ర,మండల ఉపాధ్యాయులు నాగిరెడ్డి, అంజయ్య, సంగమేశ్వర్ రెడ్డి మరియు ఖాజపాష పాల్గొన్నారు...

గురువారం । తెలంగాణ
22 జనవరి 2026

# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

### సీఎం కప్ ఆటల పోటీలను ప్రారంభించిన సర్పంచ్ వేణు




**పాలేరు జనవరి 21( నినాదం):** నేలకొండపల్లి మండలం రాయిగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నందుగ్రామ సర్పంచ్ బోయిన వేణు ముఖ్య అతిథిగా పాల్గొని సీఎం కప్ 2026 ఆటల పోటీలను ప్రారంభించారు.. కార్యక్రమంలో ఎం ఈ ఓ చలపతి హెచ్.ఎం ,బి వెంకటేశ్వరావు నాగార్జున సత్యనారాయణ మేడం గ్రామ సెక్రెటరీ ఉప సర్పంచ్ ప్రేమ కుమార్ స్కూల్ పిటి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీపై బిజెపి జెండా ఎగరవేస్తాం

**ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్**

**మూడవ వార్డులో ప్రచారం ప్రారంభించిన బిజెపి నేతలు**



**జమ్మికుంట, జనవరి 21 (నినాదం) :** జమ్మికుంట మున్సిపాలిటీ పై కాషాయం జండా ఎగరడం ఖాయమని 30 వార్డుల్లో అత్యధిక స్థానాలు ఈసారి బిజెపి కైవసం చేసుకుంటుందని కరీంనగర్ జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని మూడవ వార్డులో బిజెపి బలపరిచిన అభ్యర్థి కొలకాని రాజు రాజకుమారి నీ బలపరుస్తూ ప్రచారాన్ని నిర్వహించారు. సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ, జమ్మికుంట పట్టణ అధ్యక్షుడిగా తన కర్తవ్యాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న కొలకాని రాజు సతీమణి రాజకుమారి మూడవ వార్డు బిజెపి అభ్యర్థిగా బరిలో ఉంటుందని వార్డు ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం రాజు రాజకుమారి మాట్లాడుతూ, ఒక అవకాశం ఇచ్చి గెలిపిస్తే మీ సేవకుడిగా పని చేస్తానని మాట ఇస్తే మడమ తిప్పనని ఇచ్చిన హామీలను నెరవేరుస్తానని 3వ వార్డు అభివృద్ధి విషయంలో కేంద్రమంత్రి బండి సంజయ్ సహకారంతో నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానని అన్నారు. ఆంజనేయ స్వామి ఆలయం అభివృద్ధి కొరకు నిధులు తీసుకొస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు రాజేష్ ఠాకూర్ రాకేష్ ఠాకూర్ తోపాటు పలువురు బిజెపి నేతలు పాల్గొన్నారు.

## ఎస్ఐటీయు క్యాలెండర్ ఆవిష్కరణ

**సమస్యల పరిష్కారం కోసం సంఘం పనిచేయాలి..**

**మండల విద్యాధికారి మంతెన హేమలత**




**జమ్మికుంట, జనవరి 21 (నినాదం):** ఎస్ఐటీయు జమ్మికుంట మండల శాఖ క్యాలెండర్‌ను మండల విద్యాధికారి మంతెన హేమలత బుధవారం ఎంఆర్సి ఆవరణలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఉపాధ్యాయులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసినారు.కార్యక్రమంలో ఎంఈఓ మాట్లా డుతూ మండలంలో సమస్యలను పరిష్కరించడంలో సంఘం ముందు ఉందని అభినందించడం జరిగింది.అదేవిధంగా అన్ని విద్య క్రీడ విషయాలలో జమ్మికుంట మండలం ముందు ఉండాలని సూచించడం జరిగింది జమ్మికుంట మండలం ఎస్టియు అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ జిపిఎఫ్ పెండింగ్ బిల్లులను సిపిఎ డి ఏ ఏరియర్స్ వాయిదా పద్ధతిలో కాకుండా ఏక మొత్తంగా సత్వరమే ప్రభుత్వం చెల్లించాలని పెండింగ్ డిఎలను ప్రకటించాలని డిమాండ్ చేసినారు.కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి రజాక్ పాషా,జిల్లా కౌన్సిలర్లు పురుషోత్తంమూర్తి, రాజిరెడ్డి, రఘు, భాస్కర్ రెడ్డి, మండల ఆర్థిక కార్యదర్శి సమ్మయ్య గారు మండల ఉపాధ్యక్షులు రాజు, అసోసియేట్ అధ్యక్షులు తిరుపతి, కార్యవర్గ సభ్యులుదొంత రవి, వంశీకృష్ణ శైలజ స్వప్న కుమారి, అరుణ బోనాల శ్రీనివాస్, తిరుపతి, అశోక్ కుమార్, సారంగం, వేణుగోపాల్, మహేందర్,రజిత,లహరి, సంధ్యారాణి, సంధ్యాకాంతం, రాహుల్,. సుమయిర,సీఆర్పీ తిరుపతి,రాంబాబు, శ్రీనివాసు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పదో విద్యార్థులకు టాలెంట్ పరీక్ష

**సోషల్ స్టడీస్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహణ**



**నల్లబెల్లి, జనవరి 21 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం పదో తరగతి విద్యార్థుల్లో సాంఘిక శాస్త్రంపై అవగాహన, పెంపొందించడంతో పాటు ప్రతిభను వెలికితీయాలనే లక్ష్యంతో తెలంగాణ సోషల్ స్టడీస్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయి టాలెంట్ పరీక్షను నల్లబెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. గిన్నారపు బుచ్చన్న, అన్న మహేందర్ నిర్వహణలో జరిగిన ఈ పోటీలకు మండలంలోని వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. సాంఘిక శాస్త్ర అంశాలపై విద్యార్థుల అవగాహన, విశ్లేషణ సామర్థ్యాన్ని పరీక్షించే విధంగా ప్రశ్నలు రూపొందించినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ టాలెంట్ పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థుల్లో మొదటి ఐదుగురు వరుసగా యశ్వంత్, భార్గవ్, గౌతమ్, ఆదిత్య, చరిత, తిరుపతి విజయం సాధించారు. వీరిని జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు ప్రకటించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసంత మాట్లాడుతూ, ఇలాంటి పోటీ పరీక్షల ద్వారా విద్యార్థుల్లో పోటీ భావన పెరుగుతుందని, విషయాలపై లోతైన అవగాహన ఏర్పడుతుందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు లక్ష్య సాధనపై దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పద్మజ, హాము, కృష్ణమూర్తి, సోమేశ్వర శర్మ, జ్యోతి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### తల్లిని కోల్పోయిన పసిపాపలకు ఆర్థిక సహాయం



**సుల్తానాబాద్, జనవరి 21(నినాదం):** పసిపాప కళ్ళు తెరిచి ప్రపంచంలో అడుగు పెట్టేసరికి తల్లి మృతి చెందడంతో అనాథగా మారింది. ఢిల్లీ ఉమాదేవి భర్త హరీష్ పాపకు జన్మనిచ్చిన కొద్ది గంటల్లోనే తల్లి అకాల మృతి చెందింది. పాప పాల డబ్బాల కోసం 3వేల రూపాయలు పెద్దపల్లి ఐటిఐ వాకర్ అసోసియేషన్ సభ్యు లైన కంకటి శ్రీనివాస్ ఆర్థిక సాయంతో పాప వాళ్ళ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్య క్షులు కొట్టే లక్ష్మయ్య, గండు వెంకన్న, ఒడియ గో పాల్,సయ్యద్ ఆతిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి స్పీకర్ కాళేశ్వరరావు



భారత స్వాతంత్ర్య సమరంలో ప్రాణాలను సైతం ఎదురొడ్డి పోరాటం సాగించిన మహా నాయకులలో తొలితరం తెలుగు నాయకులు కాశీనాథుని నాగేశ్వర రావు, కొండా వెంకటప్పయ్య, టంగుటూరి ప్రకాశం మొదలైన వారు కాగా మలితరం మహా నాయకులలో పట్టాభి సీతారామయ్య, అయ్య దేవర కాళేశ్వరరావు, బులుసు సాంబమూర్తి తదితరులు పేర్కొన తగిన వారు.

అయ్యదేవర కాళేశ్వరరావు (జనవరి 22, 1881 – ఫిబ్రవరి 26, 1962) స్వాతంత్ర సమర యోధు లు, ఆంధ్ర ప్రదేశ్ శాసన సభకు మొదటి శాసన సభాధిపతి.

కాళేశ్వరరావు పశ్చిమ కృష్ణా జిల్లా నందిగామ వాసి. 1881 జనవరి 22వ తేదీన జన్మించారు. కాళేశ్వర రావు ప్రాథమిక విద్య స్వగ్రామం నందిగామలోనే జరిగింది. ఉన్నత విద్య ఆలస్యంగా 1894–1901లో బందరులో జరిగింది. బందరులో రఘుపతి వెంకట రత్నంనాయుడు శిష్యులైనారు. వేమూరి రామకృష్ణా రావు వద్ద ఇంగ్లీషు అభ్యసించారు. అక్కడ డా.పట్టాభి, ముట్నూరి కృష్ణారావులతో స్నేహం ఏర్పడింది. ఇంగ్లీషులో లెక్కలలో ప్రావీణ్యం సంపాదించారు. మదరాసు వెళ్లి ఇంజనీరు కావాలనుకున్న కాళేశ్వర రావు కోరిక నెరవేరలేదు. బందరు లోనే చరిత్రలో పట్టభద్రులై, కాళేశ్వర రావు ప్రతిభను గుర్తించి ఆయనను అదే స్కూలులో చరిత్ర ఉపాధ్యాయులుగా నియమిం చారు. 1901–1903 ఉపాధ్యా యుడిగా ఉండి మంచి పేరు తెచ్చుకున్నారు. 1904–1905లో కాళేశ్వరరావు మదరాసులో లా చదివి న్యాయవాది అయినారు.జమిందారీల చట్టం విషయంలోగల విశేష పరిజ్ఞానం మూలంగా పలువు రు జమిందారులకు లాయరుగా పని చేశారు. మదరాసులో కొమర్రాజు లక్ష్మణరావు, కందుకూరి వీరేశలింగంలతో పరిచయం ఏర్పడింది. ఆ కారణంగా సంఘ సంస్కరణోద్యమ బీజం పడింది. రఘుపతి వెంకటరత్నం నాయుడు ప్రభావం వల్ల సంఘ సంస్కరణపై మక్కువతో బ్రహ్మ సమాజ కార్యక్ర మాలలో కృషి చేశారు. స్వాతంత్ర్య సంగ్రామంలో బెంగాల్ విభజన వ్యతిరేక ఉద్యమం లోను, హోంరూలు ఉద్యమంలోను పనిచేశారు. మహాత్మా గాంధీ నాయకత్వంలోని అన్ని ఉద్యమాలలోనూ ఉత్సాహంగా పాల్గొని కారాగార శిక్షను అనుభవించారు.

రాజకీయాలతోపాటు గ్రంథాల ప్రచురణలో శ్రద్ధ వహించారు. విజయవాడ లోని రామమోహన గ్రంథాలయ స్థాపనకు సహాయం చేశారు. కొమర్రాజు లక్ష్మణరావు నేలకొల్పిన విజ్ఞాన చంద్రికా గ్రంథ మండలిలో కార్యదర్శిగా పని చేశారు.

కారాగారంలో ఉండగా 'ఫ్రెంచి విప్లవ చరిత్ర', 'అమెరికా సంయుక్త రాష్ట్రాల చరిత్ర', 'తురుష్క ప్రజా స్వామికం', చీనా జాతీయోద్యమ చరిత్ర', 'ఈజిప్టు చరిత్ర' అనే పుస్త కాలను రచించారు.

1926, 1937, 1946, 1955 సంవత్సరాలలో జరిగిన శాసనసభ ఎన్నికలలో విజయవాడకు ప్రాతినిధ్యం వహించారు. ప్రజా ప్రతి నిధిగా విజయవాడ పురపాలక సంఘానికి అధ్యక్షులుగా ఎన్నుకో బడ్డారు. ఎంతోమందికి విద్యా దానము చేసారు. ఆయన విజయవాడ పురపాలక సంఘ అధ్యక్షులుగా, మద్రాసు శాసన సభకు చీఫ్ విప్?గానూ బాధ్యతలు నిర్వర్తించారు. 1939లో మద్రాసు శాసనసభకు కాంగ్రెస్ పార్టీ తరఫున విజయవాడ– బందరులకు ప్రాతినిధ్యం వహిస్తూ పోటీ చేసి ఘన విజయం సాధించారు. రాజగోపాలాచారి ప్రధానమంత్రిగా మద్రాసు ప్రభుత్వం ఏర్పడగా, దానిలో కాళేశ్వరరావు రాజగోపాలా చారికి కార్యదర్శిగా ఎన్నికయ్యారు. మద్యపాన నిషేధ చట్టం, సేల్సుటా క్సు, హరిజన దేవాలయ ప్రవేశ చట్టాల రూప కల్పనలో కాళేశ్వర రావు తన మేధా సంపత్తిని, భాషా నైపుణ్యాన్ని ఉపయోగించి మన్ననలు పొందారు. 1946లో విజయవాడ నుంచి శాసనసభకు ఎన్నికైన కాళేశ్వరరావు ప్రకాశం పంతులు పక్షం వహించారు. టంగుటూరి ప్రకాశం మంత్రివర్గంలో కాళేశ్వర రావుకు మంత్రి పదవి రాలేదు కానీ ఆయన శిష్యుడు వేముల కూర్మ య్యకు మంత్రి పదవి కాళేశ్వరరావు ప్రభావం వల్ల లభించింది. ఆ ప్రభుత్వం ఏడాది లోపే పడిపోయినా కాళేశ్వరరావు ప్రకాశం పక్షానే ఉన్నారు. 1947లో కాళేశ్వర రావు శాసన సభలో బహుభార్యత్వ నిషేధపు బిల్లును ప్రవేశపెట్టారు. స్వాతంత్ర్యానంతరం1955లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా విజయవాడ దక్షిణ నియోజకవర్గం నుంచి ఎన్నికై ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర తొలి శాసన సభకు అయ్యదేవర కాళేశ్వరరావు తొలి సభాపతిగా ఎన్నికయ్యారు. 1956 నుండి 1962 వరకు రాష్ట్ర శాసనసభ సభాపతిగా బాధ్యతలు నిర్వర్తిం చారు. శాసన సభాపతిగా శాసన సభలో భాష తెలుగులోనే ఉండాల ని 1959 డిసెంబరు 14న రూలింగ్ ఇచ్చారు. 1961 ఆగస్టు 11న సభాపతి అనుమతి లేనిదే సభలో ఎవరైనా ఎలాంటి ప్రకటన లు, ప్రసంగాలు చేయరాదని రూలింగ్ ఇచ్చారు. 1962లో శాసనసభకు తిరిగి ఎన్నికయ్యారు, కానీ ఫలితాలు వెలువడడానికి ముందురోజే తుదిశ్వాస వదిలారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్, ఇండిపెండెంట్, జర్నలిస్ట్, కాలమిస్ట్... 9440595494**

## రోడ్డు నియమాలను పాటిస్తే.. ప్రతి ప్రయాణం సురక్షితం







**సివిల్ జడ్జి ఉపాధ్యాయ విజయ్ కుమార్**

**రోడ్డు జాగ్రత్తలు పాటించడం సామాజిక బాధ్యత**

**ఎమ్మార్వో కృష్ణయ్య**

**న్యూ ఫ్యూచర్ సిటీ కమిషనరేట్,**

**చేవెళ్ల పోలీసు ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్**

**చేవెళ్ల జనవరి 21 (నినాదం):** రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ ప్రతి ప్రయాణం సురక్షితంగా సాగుతుందని చేవెళ్ల సివిల్ కోర్ట్ జడ్జి ఉపాధ్యాయ విజయ్ కుమార్, ఎమ్మార్వో కృష్ణయ్య సూచించారు. న్యూ ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ జాతీయ రోడ్డు భద్రతలో భాగంగా అరైవ్అలైవ్, చేవెళ్ల పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలో, చేవెళ్ల కోర్టు,ప్రభుత్వఆసుపత్రి, తాసిల్దార్ కార్యాలయంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో చేవెళ్ల సివిల్ కోర్టు జడ్జి ఉపాధ్యాయ విజయ్ కుమార్ మాట్లాడుతూ.... వాహనదారులు రోడ్డు భద్రతను పాటించాలని, రోడ్డు భద్రతలను పాటిస్తే ప్రయాణం సురక్షితంగా సాగుతుందని అన్నారు..సీట్ బెల్టులు హెల్మెట్లు ధరించిన వాహనదారులను పూలు పెన్నులతో అభినందించారు. ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు..సీటు బెల్టులు, హెల్మెట్లు, డ్రైవింగ్ లైసెన్స్‌ల ప్రాముఖ్యత, మద్యం తాగి వాహనం నడపడం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో చేవెళ్ల సివిల్ జడ్జి ఉపాధ్యాయ.విజయ్ కుమార్,సిఐభూపాల్ శ్రీధర్ ఎంఆర్ఓ కృష్ణయ్య, కోర్టు సిబ్బంది, పోలీసులు సిబ్బంది, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## రాజేశ్ మరణంతో తీవ్ర మనోవేదనకు గురయ్యా...

**రాజకీయ రంగు అంటుకోకూడదని అంత్యక్రియలో కూడా పాల్గొనలే...**

**రాజకీయంగా నన్ను అణగదొక్కాలని ఉత్తమ్ దంపతులు చేయని ప్రయత్నం లేదు!**

**రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు పోరాడుతాం...**

**అఖిలపక్ష సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**



**కోదాడ,జనవరి21(నినాదం):** జీవితంలో ఏ సంఘటనకైనా కృంగిపోని నేను రాజేశ్ మరణంతో తీవ్ర మనోవేదనకు గురయ్యానని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.బుధవారం కోదాడ పబ్లిక్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన అఖిలపక్ష సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.ఒక దళిత యువకుడు రాజేశ్ అనే వ్యక్తిని ఈరాజ్యం హత్య చేసిందని, ఈ విషయంకు రాజకీయ రంగు అంటుకోకూడదని మనసులో బాధ ఉన్నా రాజేశ్ కుటుంబానికి న్యాయం జరగాలని అంత్యక్రియల్లో కూడా పాల్గొనలేదన్నారు. తను రాజకీయంగా బలి చేయాలనే ఉద్దేశంతోనే మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దంపతుల ప్రోద్భ లంతో పోలీసులు రాజేష్‌ను చిత్రహింసలకు గురి చేసి ప్రాణాలు తీశారని ఆయన ఆరోపించారు. కేవలం రూ.12 లక్షల అంశాన్ని కారణంగా చూపించి, రాజేష్‌ను 30రోజులపాటు అక్రమంగా నిర్బంధించి శారీరక–మానసికంగా అమానుషంగా హింసించారని తెలిపారు.ఈకేసులో తన పేరు చెప్పాలంటూ దళిత యువకుడిపై ఒత్తిడితెచ్చి, అంగీకరించకపోవడంతో మరింత దారుణంగా హింసించారని ఆవేదన వ్యక్తం చేశారు.రాజేష్ మర ణానికి ప్రత్యక్షంగా బాధ్యుడైన ఎస్ఐ సురేష్ రెడ్డిపై ఇప్పటికీ చర్యలు తీసుకోకపోవడం ఎస్సీ ఎస్టీ చట్టాన్ని కాలరాయడమేనని విమర్శించారు. 60 రోజులు గడిచినా న్యాయం జరగకపోవడం వెనుక రాజకీయ అండదండలే కారణమని ఆరో పించారు.దళిత యువకుడికి న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఇచ్చే ప్రతి పిలుపుకు పూర్తి మద్దతు ఉంటుందని మల్లయ్య యాదవ్ స్పష్టం చేశారు. సమావేశంలోమాజీ రాజ్య సభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, సిపిఐ నాయకులు మేకల శ్రీనివాసరావు, బిజెపి నాయకులు వంగవీటి శ్రీని వాసరావు, ఏపూరి రాజు, అఖిలపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### మూఢనమ్మకాలపై ఈవి రామస్వామి అలుపెరుగని పోరాటం..

**బీఆర్ఎస్ జిల్లా కన్వీనర్ నాగని రామకృష్ణ**



**చేవెళ్ల జనవరి 21 (నినాదం):** సమాజాన్ని పట్టిపీడిస్తున్న మూఢనమ్మకాలపై ఇవి రామస్వామి పోరాటం మరువలేనిదని భారత నాస్తిక సమాజం, రంగారెడ్డి జిల్లా కన్వీనర్ నాగని రామకృష్ణ ఆర్కే అన్నారు. బుధవారం చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ లోభారత నాస్తిక సమాజం ఆధ్వర్యంలో పెరియార్ ఈవి రామస్వామి 52 వర్థంతి సందర్భంగా, అయన పేరుమీద క్యాలెండర్ విడుదల చేసారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా కన్వీనర్ నాగనిరామకృష్ణ ఆర్కే పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇవి రామస్వామి పోరాటం మరువలేనిది" అంటే, పెరియార్ ఈ.వి. రామస్వామి నాయకర్ సామాజిక సంస్కరణల కోసం, ముఖ్యంగా కుల వివక్ష, అంటరానితనం, మూఢనమ్మకాలపై చేసిన పోరాటాలు చాలా గొప్పవి, అవి చరిత్రలో నిలిచిపోయ అని, అయన దళితులతో కలిసి నడిచి, మానవ హక్కుల ఉల్లంఘనను ఎత్తి చూపారు, బ్రాహ్మణ ఆధిపత్యాన్ని సవాలు అన్నారు. ఆత్మగౌరవ ఉద్యమాన్ని నడిపించారని, ఇవన్నీ సామాజిక సమానత్వం కోసం చేసిన మరపురాని పోరాటాలు, అని వారి త్యాగం మరువలేదని అన్నారు..ఈ కార్యక్రమంలో కుమ్మెర ఈశ్వర్ న్యాలట మైపాల్ శ్యామ్ సుందర్ శ్రీను శుభాష తదితరులు పాల్గొన్నారు.

### పాత పద్ధతిలోనే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి

మొద్దులగూడెం పంచాయతీ ఏకగ్రీవ తీర్మానం...



**దమ్మపేట, జనవరి 21(నినాదం):** ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా పాత పద్ధతిలోనే అమలు చేయాలని బుధవారం మొద్దులగూడెం గ్రామపంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి పుట్టినిల్లు వంటి తెలంగాణలో ఈ పథకాన్ని కాపాడుకునేందుకు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ నేతృత్వంలో భారీ ఎత్తున నిరసనలకు చేపడుతున్నట్లు, ఈ క్రమంలో కలిసి వచ్చే రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, రైతు సంఘాలను కలుపుకొని అన్ని గ్రామాల్లో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. వీబీజీఆరచవతీచజీ అక్రమ చట్టాన్ని వెంటనే వెనక్కు తీసుకోవాలని, పాత ఉపాధి హామీ చట్టాన్ని తిరిగి అమలు పరచాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించింది

### పాల సేకర కేంద్రంతో స్వయం ఉపాధి

**ఐతరాజ్ పల్లి సర్పంచ్ దీకొండ భూమేష్ కుమార్**

**పాల సేకర కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్**





**సుల్తానాబాద్,జనవరి 21(నినాదం):** పాలసేకరణ కేంద్రంతో స్వయం ఉపాధి లభిస్తుందని సర్పంచ్ దీకొండ భూమేష్ కుమార్ పిలుపు నిచ్చారు. బుధవారం సుల్తానాబాద్ మండలం ఐతరాజుపల్లిలో కరీంనగర్ డేయిరి ఆధ్వ ర్యంలో ఎంపిఐ ఐత రాజుపల్లి నిర్వహించే పాల సేకరణ కేంద్రంను ప్రారంభిం చడానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ దీకొండ భూమేష్‌కుమార్ హాజరై, ప్రారంభించారు.ఆయన మాట్లాడు తూ, పాల సేకరణ కేంద్రంతో స్వయం ఉపాధి లభిస్తుందని అన్నారు. పాల కేంద్రంలో సభ్య త్వం తీసుకున్న వారి కుటుం బంలో ఆడపిల్ల వివాహా నికి పుస్తెలు మట్టలు అందించి కుటుంబానికి అండగా ఉంటారని అన్నారు.కార్యక్రమంలో అధ్యక్షులు కల్వల సంపత్, తోపాటు పాలకవర్గం సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

### బిజెపి నేత మాసం గణేష్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**కరీంనగర్,జనవరి 21(నినాదం):** 39వ డివిజన్ బిజెపి నాయకులు, ఈస్ట్ జోన్ ప్రధాన కార్యదర్శి, కంటెస్టెడ్ కార్పొరేటర్ మాసం గణేష్ ఆధ్వర్యంలో బుధవారం రోజున డివిజన్లోని వరసిద్ధి కాలనీ లో శ్రీ బంగారు మైసమ్మ తల్లి గుడి దగ్గర ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మెడికవర్ హాస్పిటల్, వాసన్ ఐ కేర్ కరీంనగర్ వారి సహకారంతో వైద్య శిబిరాన్ని డివిజన్లోని స్థానిక ప్రజల కోసం చేపట్టారు. ఈ వైద్య శిబిరంలో ఉచిత వైద్య పరీక్షలతో పాటు, బరువు, బిపి, జి ఆర్ బి ఎస్, ఈసీజీ, 2డి ఈకో, ఉచిత కంటిపరీక్షలు లను నిర్వహించారు. వైద్య శిబిరా నికి విశేష స్పందన లభించింది. డివిజన్ ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి వివిధ వైద్య పరీక్షలు చేయించు కున్నారు. ఈ సందర్భంగా వైద్యులు అవసరమైన పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందించారు. ఇట్టి ఉచిత వైద్య శిబిర ప్రారంభోత్స వానికి ముఖ్యఅతిథిగా సునీల్‌రావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నేతలు, కార్యకర్తలు , డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభను వెలికి తీసేందుకే.. సీఎం కప్ పోటీలు



**కోదాడ,జనవరి21(నినాదం):** గ్రామీణ క్రీడా కారుల ప్రతిభను వెలికి తీసేందుకే ప్రభుత్వం సీఎం కప్ క్రీడాపోటీలు నిర్వహిస్తోందని పాలారం సర్పంచ్ మట్టపల్లి నరేశ్ గౌడ్ అన్నారు. గ్రామంలో కబడ్డీ పోటీలను బుధ వారం ఆయన ప్రారంభించారు. విద్యార్థులు చదువు తోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. గ్రామస్థా యిలో విజేతలుగా నిలిచి మండల స్థాయిలో రాణించి జిల్లా స్థాయిలో సత్తా చాటాలన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బెల్లంకొండ అంజయ్య, కార్య దర్శి వెంకటేష్ ఉన్నారు.

## సోలార్ లైట్లు ప్రారంభం..

**మహాముత్తారం, జనవరి 21(నినాదం):** మహాముత్తారం మండల కేంద్రంలోన అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సోలార్ లైట్లను ప్రజా సంఘాల నాయకులతో కలిసి స్థానిక తహశీల్దార్ దండు శ్రీనివాస్ ప్రారంభించారు. నేషనల్ అగ్రో ఫౌండేషన్, హెచ్‌డీ ఎఫ్‌సీ బ్యాంక్ ఆధ్వర్యంలో సోలార్ లైట్ ఏర్పాటు చేశారు. సోలార్ లైట్ ఏర్పాటుకు సహకరించిన నేషనల్ అగ్రో ఫౌండేషన్‌కు,హెచ్‌డీ ఎఫ్‌సీ బ్యాంక్ ,మహాముత్తారం ప్రాజెక్ట్ మేనేజర్ రూభాన్ ఇంజనీర్ శ్రీకాంత్ కమ్యూనిటీ ఆర్గనేజర్ చాకినాల సునీల్ లకు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కృతజ్ఞతలుతెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎమ్మార్వో సందీప్ , లంబడి హక్కులపోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అజ్మీర పూల్ సింగ్ నాయక్, తెలంగాణ అసంఘటిత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి ఐత బాపు, ప్రజాఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల గౌరవ అధ్యక్షులు లింగమల్ల సదవలి రావు మండల అధ్యక్షుడు రామగిరి రాజు ప్రధాన కార్యదర్శి పులియాల సురేష్ తెలంగాణ ఉద్యమ నాయకులు బానోత్ రాజు నాయక్, జనగాం రాజయ్య, పులియాల దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

**కార్పొరేటర్ రావుల శేషగిరి**




**కుత్బుల్లాపూర్, జనవరి 21 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గంగాజుల రామారం డివిజన్ శ్రీ మాతా అన్నపూర్ణేశ్వరి వార్షికోత్సవం సందర్భంగా అమోర్ హాస్పిటల్ వారు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంను జగన్ గురూజీ, బిజెపి నేత డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ పేద ప్రజానీకం కోసం సేవాభావంతో ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిబిరాలను స్థానిక ప్రజలు సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. కార్యక్రమంలో యువ నాయకులు రావుల పృథ్వి భరత్ కుమార్, సాయన్న మహేష్, పాలవలస రవి కుమార్, మంజునాథ్, మురళీకృష్ణ, భాస్కర్ జోగారావు ,రమేష్ బాబు,కార్తీక్,ఈశ్వరరావు, కామేష్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రారంభమైన అమ్మకు అక్షరమాల



**చింతపల్లి ,జనవరి 21 ( నినాదం)** మండల కేంద్రంలోని ఏడో వార్డులో బుధవారం అమ్మకు అక్షరమాల కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని వి ఓ ఎ. మేఘమాల ఆధ్వర్యంలో వాలంటీర్లు బీనమోని ధనమ్మ, ఇ .లక్ష్మమ్మ ,సిహెచ్ విజయ, కే .నాగమణి , లు ఏడో వార్డులోని అక్షర, అంకెల జ్ఞానం లేని వారికి అక్షరమాలను అందించడానికి శ్రీకారం చుట్టారు. సమాజంలో జరుగుతున్న సమస్యలపై అవగాహన కల్పించడంతోపాటు అక్షర, అంకెల జ్ఞానం అందించేందుకు కృషి చేయడానికి ముందుకు వచ్చిన వాలంటీర్లను పలువురు అభినందించారు.

## మున్సిపల్ ఎన్నికల్లో పోటీకి సిద్ధం కావాలి

**సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జె.రమేష్**



**వనపర్తి ప్రతినిధి, జనవరి 21 (నినాదం) :** పెబ్బేరు మున్సిపాలిటీ ఎన్నికల్లోపోటీకి సిద్ధం కావాలని సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి జె.రమేష్ పిలుపునిచ్చారు. బుధవారం పెబ్బేరు ఏఐటీయూసీ భవన్ వద్ద పెబ్బేరుమున్సిపాలిటీ సిపిఐ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్‌మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతో రాష్ట్రస్థాయిలో పొత్తులో భాగంగా పెబ్బేరు మున్సిపాలిటీ ఒకటి, రెండు వార్డుల్లో పోటీ చేయాలన్నారు. కాంగ్రెస్ తోపొత్తు లేకపోయినా పోటీకి సిద్ధం కావాలని సూచించారు. గెలుపు ఓటములుసహజమని, ఎన్నికల్లో మన పార్టీ విధానం జెండాను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రజా సమస్యలను ఎన్నికల సందర్భంగా పరిశీలించివాటి పరిష్కారానికి పోరాడే అవకాశం ఉందన్నారు. మున్సిపాలిటీలో సిపిఐప్రాతినిధ్యం ఉంటే సమస్యల పరిష్కారం మరింత సులభం అవుతుందన్నారు. పెబ్బేరులో సిపిఐ ఉనికిని చాటుకునే విధంగా పోటీలో ఉండి గెలవాలన్నారు. 1,2వార్డులను మహిళలకు కేటాయించారని, అభ్యర్థుల అన్వేషణలో ఉన్నట్లు స్థానికనేతలు చెప్పారు. పెబ్బేరు ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షులు గాంధీ, కార్యదర్శిపెద్ద మన్యం, సిపిఐ సీనియర్ నేతలు శ్రీనివాసచారి, శాంతమూర్తి, రాములు, వెంకటయ్య, బీసయ్య పెంటయ్య, కె.రాజు, బి.కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
గురువారం 22 జనవరి 2026


## అలైవ్, అర్రైవ్ రోడ్డు భద్రతపై అవగాహన
## సదస్సు గిగ్ ప్లాట్ ఫామ్ వర్కర్ల భద్రతే లక్ష్యం

**అల్వాల్, జనవరి 21 (నినాదం) :** గిగ్ మరియు ప్లాట్?ఫామ్ వర్కర్ల ఆధ్వర్యంలో, శ్రీ షేక్ ఫరీద్ సహకారంతో మల్కాజ్?గిరి నియోజకవర్గం వినాయక్ నగర్?లో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజ్?గిరి శాసనసభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి , నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ సాయి అవినాష్ హాజరయ్యారు. గిగ్ వర్కర్ల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అత్తినమోని నాగేష్ కుమార్, సంతోష్ గుప్తా, కరీం, తగరం సంతోష్, మహమ్మద్ మజార్, గాజులపాటి నరేష్, పోతరాజు వీరయ్య లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డెలివరీ బాయ్స్?తో పాటు ఆటో, డీసీఎం, టాక్సీ డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని అవగాహన సదస్సును విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ మర్రి



రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ,డెలివరీ బాయ్స్ మరియు డ్రైవర్లు కంపెనీల టార్గెట్ల ఒత్తిడితో ప్రతిరోజూ ప్రమాదాలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రైవర్ లేదా డెలివరీ బాయ్ అంటే ఒక్క వ్యక్తి కాదని, ఒక కుటుంబానికి ఆధారం అని తెలిపారు. కుటుంబ భద్రతను దృష్టిలో పెట్టుకొని డ్రైవర్లు, డెలివరీ బాయ్స్ అత్యంత జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు. హెల్మెట్, సీట్?బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి.మద్యం సేవించి వాహనం నడపరాదు.అధిక వేగాన్ని నివారించాలిమొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయకూడదుఅని స్పష్టంగా సూచించారు. నేరేడ్మెట్ ఎస్ఐ అవినాష్ మాట్లాడుతూ, డ్రైవర్లు మరియు డెలివరీ బాయ్స్?కు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ట్రాఫిక్ నియమాలు, సిగ్నల్స్ పాటిస్తే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించి, డ్రైవర్లు మరియు గిగ్ వర్కర్ల భద్రతను కాపాడుకోవడమే ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**వికారాబాద్, జనవరి 21(నినాదం) :** గణతంత్ర దినోత్సవం నిర్వహణ పై అధికారులతో బుధవారం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కార్యాలయంలోని సామావేశ మందిరంలో వేడుకల ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల నిర్వహణ ఏర్పాట్ల పైవివిధ శాఖ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి సమీక్షించారు. ఆయా శాఖల వారీగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. కలెక్టరెట్ కార్యాలయ ఆవరణలో వేడుకలు నిర్వహించనున్నందున అందుకనుగుణంగా వేదిక, వి ఐపిలు, అధికారులకు, ఇతరులకు అనుకూలంగా సీటింగ్, బారికేడ్స్, లైట్స్, ఏర్పాట్లను పక్కాగా ఏర్పాటు చేయాలన్నారు. ప్రొటోకాల్ ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. జాతీయ భావం పెంపొందేలా విద్యార్థులచే వినూత్న సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ పూర్తి స్థాయిలో పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జి రెవిన్యూ అదనపు కలెక్టర్ రాజేశ్వరి, డి ఆర్ వో మంగీ లాల్, ఆర్ డి వో వాసు చంద్ర, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ అధికారి ఫర్ హీన బేగం,వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వంటల జంగయ్య యాదవ్



**కాప్రా, జనవరి 21 (నినాదం) :** తెలంగాణ జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వంటల జంగయ్య యాదవ్ నియమించిన జాతీయ అధ్యక్షుడు రాములు యాదవ్ తెలంగాణ రాష్ట్రంలో యాదవుల ఐక్యత, అభివృద్ధి కోసం జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి కృషి చేస్తోందని సంఘం జాతీయ అధ్యక్షుడు రాములు యాదవ్ పేర్కొన్నారు. హైదరాబాద్ హబ్సిగూడలో జరిగిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కొక్కు దేవేందర్ యాదవ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుడిగె శ్రీనివాస్ తోపాటు యాదవసంఘ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో యాదవుల సంక్షేమం కోసం పాటుపడుతున్న వంటల జంగయ్య యాదవ్ ను జాతీయ యాదవుల హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా రాములు యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని యాదవుల మధ్య ఐక్యత, జాతి హక్కుల కోసం జంగయ్య యాదవ్ మరింతగా పాటు పడాలని కోరారు. నియామకం అనంతరం వంటల జంగయ్య యాదవ్ మాట్లాడుతూ తనకు అవకాశం కల్పించిన జాతీయ అధ్యక్షుడు రాములు యాదవ్ కు దన్యవాదాలు తెలియజేశారు. తనపై నమ్మకం పెట్టుకున్నట్లుగానే యాదవ జాతి సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేస్తానని ప్రకటించారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లా పరిధిలో యాదవులకు కష్టం వస్తే సంఘం తరపున సహాయసహకారాలు అందించేందుకు ముందుకు వస్తానని పేర్కొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా యాదవుల సమస్యలను పరిష్కరించేలా.. యాదవ యువతకు విద్య, ఉద్యోగ అవకాశాల కల్పనలో సహకారం అందిస్తానని.. యాదవుల ఉపాధి కల్పనలోనూ సహకారం అందించేలా శ్రమిస్తానని జంగయ్య యాదవ్ తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుందేళ్ల శ్రీనివాస్ యాదవ్, వెంకట నర్సయ్య యాదవ్, సింహా యాదవ్, నల్లగొండ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు యాదవ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బద్దుల రమేశ్ యాదవ్, జాతీయ కార్యదర్శి కడారి రాములు యాదవ్, రాష్ట్ర మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ అవిశెట్టి లక్ష్మి యాదవ్, రాష్ట్ర కార్యదర్శి జక్కుల రాము యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీ పట్టివేత

**కోదాడ,జనవరి21(నినాదం):** ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను నందిగామ సమీపంలో గల మునగాచర్ల ఇసుక ర్యాంపు నుండి హైదరాబాదుకు తరలిస్తున్న లారీని రామాపురం క్రాస్ రోడ్ వద్ద బుధవారం తెల్లవారుజామున పట్టుబడి చేసినట్లు ఎస్సై గోపాల్ రెడ్డి తెలిపారు.లారీ డ్రైవరు మరియు ఓనర్ పై కేసు నమోదు ఎసచవతీతీచ తెలిపారు. అనుమతుల లేకుండా ఇసుకను తలిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

## లెనిన్ ఆశయాలతో యువత ముందుకు రావాలి



**నల్లబెల్లి, జనవరి 21 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం లెనినిజం మానవ సమాజం ఉన్నంతకాలం అజేయంగా కొనసాగుతుందని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు చింతకింది కుమారస్వామి అన్నారు. మండల కేంద్రం నల్లబెల్లి గ్రామ పంచా యతీ ఆవరణలో సిపిఐ ఆధ్వ ర్యంలో సోమవారం కామ్రేడ్ లెనిన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పెట్టుబడిదారీ సమాజానికి ప్రత్యామ్నాయంగా మార్క్సిజం సిద్ధాంతాన్ని ఆచరణలోకి తెచ్చి, 1917 అక్టోబర్ విప్లవం ద్వారా రాచరిక జార్ చక్రవర్తి పాలనను కూలదోసి కార్మిక--కర్షక రాజ్యాన్ని స్థాపించిన విప్లవ నాయకుడు కామ్రేడ్ లెనిన్ అని తెలిపారు. లెనిన్ మరణించి 102 సంవత్సరాలు గడిచినప్పటికీ, ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో సంక్షేమ రాజ్యాలు అవతరించడానికి లెనినిజమే ప్రధాన కారణమన్నారు. లెనిన్ స్థాపించిన సోషలిస్టు సోవియట్ యూనియన్ వల్లే సామ్రాజ్యవాద శక్తులు విర్రవీగకుండా అడ్డుకట్ట పడిందని, రెండవ ప్రపంచయుద్ధంలో ఫాసిస్టు శక్తులపై విజయం సాధించడానికి లెనినిజమే కీలక భూమిక పోషించిందన్నారు.స్వాతంత్ర్యం అనంతరం నుంచి నేటికీ భారతదేశం శాస్త్ర, సాంకేతిక రంగాల్లో పురోగతి సాధించడానికి, సంక్షేమ సామ్యవాద రాజ్యంగా ఎదగడానికి లెనినిజం ఆలోచనల ప్రభావం గణనీయంగా ఉందని పేర్కొన్నారు. దోపిడీ లేని, వర్గ రహిత సమాజం కోసం పోరాడిన లెనిన్ ఆశయాలను భారతదేశ యువతరం స్ఫూర్తిగా తీసుకొని కమ్యూనిస్టు భావజాలంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పరికి రత్నం, మనుగొండ ప్రసాద్, కనుక రవిచందర్, మహమ్మద్ అహమ్మద్ హుస్సేన్, కోలా లింగయ్య, కొండి అశోక్, గుండెబోయిన ఐలయ్య, లింగయ్య తదితర సిపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూ.3 కోట్ల ఫండ్‌ను వెంటనే విడుదల చేయాలి

**ఎమ్మెల్యే పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి**

**మహేశ్వరం జనవరి 21 ( నినాదం) :** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో బాబు జగ్జీవన్ రామ్ భవన్ అభివృద్ధికి మంజూరైన రూ.3 కోట్ల నిధులను వెంటనే విడుదల చేసి, భవన మరమ్మత్తులు మరియు పై అంతస్తు నిర్మాణానికి వినియోగించాల్సిన అవసరం ఉందని మాజీ మంత్రి, మహేశ్వరం శాసనసభ్యురాలు శ్రీమతి పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి గారు డిమాండ్ చేశారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బీజేఆర్ భవన్‌లో రూ.7 లక్షలతో చేపడుతున్న సీటింగ్ రిపేర్ పనులను బుధవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, భవనంలో అనేక మరమ్మత్తులు అవసరమై ఉన్నాయని, రూ.3 కోట్ల నిధులు విడుదలైతే సమగ్ర అభివృద్ధి చేపట్టేందుకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. మొదటి అంతస్తులో కిచెన్ రూమ్ ఏర్పాటు చేస్తే పేద ప్రజలు, వివిధ వర్గాలు ఈ భవనాన్ని సద్వినియోగం చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. అలాగే ఎల్బీనగర్, మహేశ్వరం నియోజకవర్గాల పరిధిలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ఈ భవనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా



జరుగుతున్న పనుల వివరాలను బీజేఆర్ భవన్ అధికారులు సబితా ఇంద్రారెడ్డి గారికి వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీఆర్?ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ, డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, న్యాలకొండ శ్రీనివాస్ రెడ్డి, గౌడుగు శ్రీనివాస్, లోకాసాని కొండల్ రెడ్డి, ఎం.ఏ. సాజీద్, రామ్ నర్సింహ గౌడ్, మహేందర్ రెడ్డి, రమేష్ కురుమ, మురలీధర్ రెడ్డి తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## వ్యవసాయ యాంత్రికరణకై దరఖాస్తు సేకరణ

**అగ్రికల్చరల్ ఆఫీసర్ మధిర మండలం కె.సాయి దీక్షిత్**



**మధిర, జనవరి 21(నినాదం):** మధిర మండల ప్రాంత రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పథకం క్రింద మధిర మండలం కు గాను మాన్యువల్ స్ప్రేయర్లు, పవర్ స్ప్రేయర్లు, పవర్ టిల్లర్, బ్రష్ కట్టర్, రోటవేటర్స్, కల్తీ వేటర్, స్ట్రాబెలర్ మరియు పవర్ విడర్ సబ్సిడీ మీద కేటాయించడం జరిగింది. దీనికి గాను రేపటి నుంచి అప్లికేషన్లు స్వీకరించడం జరుగుతుంది. మధిర రైతులు రైతు వేదికలో అప్లికేషన్లు తీసుకోబడును చిన్న సన్న కారు ఎస్సీ ఎస్టీ మరియు మహిళా రైతులకు 50శాతం సబ్సిడీ, పెద్ద రైతులకు 40శాతం సబ్సిడీ మీద దీనికి కావలసిన పత్రాలు.

1) ఆధార్ కార్డు 2) పట్టాదారు పాస్ బుక్ 3) రైతు యొక్క ఫోటోలు (3) 4) ట్రాక్టర్ ఆర్ సి మూడు సెట్స్ జిరాక్స్ కాపీలు తీసుకుని రాగలరు.

## లోకల్ ఆటోవాలా యూనియన్ కమిటీ ఎన్నిక



**కోదాడ,జనవరి21(నినాదం):** లోకల్ ఆటోవాలా యూనియన్ బుధవారం సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. యూనియన్ అధ్యక్షుడిగా కొల్లూరు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా కట్టెల తేజలు, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ఆటోవాలల సంక్షేమానికి కృషి చేయాలన్నారు.

## గీత కార్మికుడిని పరామర్శించిన మోకుదెబ్బ రమేష్ గౌడ్

**ప్రమాదవశాత్తు గాయపడ్డ అశోక్ గౌడ్‌కు ప్రభుత్వం తక్షణమే సాయం చేయాలి**



**నల్లబెల్లి, జనవరి 21 (నినాదం):** వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామానికి చెందిన గీత కార్మికుడు కూనూర్ అశోక్ గౌడ్ ప్రమాదవశాత్తు తాడి చెట్టుపై నుంచి జారి పడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటనలో అతనికి తలకు తీవ్ర గాయాలతో పాటు ఎడమ కాలు, తొంటి విరిగినట్లు సమాచారం. ప్రస్తుతం వరంగల్?లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అశోక్ గౌడ్?ను గౌడ జనహక్కుల పోరాట సమితి (మోకుదెబ్బ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ బుధవారం పరామర్శించారు.ఈ సందర్భంగా మోకుదెబ్బ రమేష్ గౌడ్ మాట్లాడుతూ, గీత వృత్తిలో భాగంగా కల్లు గీసేందుకు వెళ్లిన అశోక్ గౌడ్ తాడి చెట్టును ఎక్కి దిగుతుండగా ప్రమాదవశాత్తు కాలు జారి ఒక్కసారిగా కిందపడిపోయాడన్నారు. ఘటన సమయంలో మంచు పడటం వల్ల చెట్టు దగ్గర పడి ఉన్న అశోక్?ను కొంతసేపటివరకు ఎవరూ గమనించలేదన్నారు. అనంతరం గ్రామానికి చెందిన ఓ మహిళ అతన్ని గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో వెంటనే ఘటన స్థలానికి చేరుకుని వరంగల్?లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారన్నారు.అశోక్ గౌడ్?ను పరిశీలించిన వైద్యులు తలకు తీవ్ర గాయాలున్నట్లు గుర్తించి శస్త్రచికిత్స నిర్వహించినట్లు తెలిపారు. గీత కార్మికులు ప్రమాదాలకు గురవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. తక్షణ వైద్య ఖర్చుల కోసం రూ.25 వేల ఆర్థిక సాయం, అలాగే రూ.5 లక్షల ఎక్స్?గ్రేషియా మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకటేశ్వర్లు గౌడ్, దుగ్గొండి మండల కోశాధికారి బొల్లెపెల్లి రాజు గౌడ్, ముంజాల రాజు గౌడ్, ఐలు రమేష్ గౌడ్, బోనగాని వినోద్ గౌడ్, సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర పోస్టర్‌ను ఆవిష్కరించిన ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సుచరిత



**కుత్బుల్లాపూర్, జనవరి 21 (నినాదం) :** జనవరి 28 నుంచి 31వ తేదీ వరకు మేడారంలో అత్యంత వైభవోపేతంగా నిర్వహించబడే సమ్మక్క సారలమ్మ ఉత్సవాల పోస్టర్ ను సికింద్రాబాద్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఎన్ సుచరిత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ మాట్లాడుతూ ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించబడే మేడారం సమ్మక్క సారలమ్మ జాతర వేడుకలకు వెళ్లలేని భక్తులకు అమ్మవార్ల ప్రసాదం మీ ఇంటి వద్దకే టి జి ఎస్ ఆర్ టి సి లాజిస్టిక్స్ విభాగం ద్వారా తెచ్చి ఇవ్వబడును అని తెలిపారు. ఈ సదుపాయాన్ని స్రంతీఎశ్రీశీస్త్రఅర్అఎం.ఎశీ.అఅ వెబ్ సైట్ ద్వారా కేవలం రూ 299/- చెల్లించి బుకింగ్ చేసుకోవచ్చు అని ఆమె పేర్కొన్నారు. ఈ సదవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ ఆర్ ఎం లు పవిత్ర, అపర్ణ కళ్యాణి, సురేష్ చౌహాన్, ఇషాక్ బిన్ మొహమ్మద్ ఏటీఎం (ఎల్) జి హెచ్ జెడ్, డిపో మేనేజర్ లు, ట్రాఫిక్ సూపర్ వైజర్లు, రీజనల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు, డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధయించాలి

**రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీ జ్యోతి భీమ్ భరత్**

**చేవెళ్ల జనవరి 21 (నినాదం):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి బీమ్ భరత్ అన్నారు. ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కాలాంబ ఆదేశాలతో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు పిలుపు మేరకు రంగారెడ్డిజిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీంభారత్ రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం కుర్వగూడ గ్రామంలో సందర్శించి ఉపాధి హామీ వర్కర్స్ తో మాట్లాడారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం మహాత్మా గాంధీ పేరును తొలగిస్తూ కేంద్ర ప్రభుత్వ నిర్ణయం తీసుకోవడం సరైన నిర్ణయం కాదని శ్రీజ్యోతి భీంభారత్ అన్నారు. మహాత్మా గాంధీ మన దేశానికి స్వాతంత్రం తెచ్చిన గొప్ప మహనీయుడని గాంధీ గారి పేరు లేకుండా చేయాలని కేంద్రంలోని బిజెపి పాలకులు కుట్రలు చేస్తున్నారని శ్రీజ్యోతి భీంభారత్ విమర్శించారు.ఎంతోకాలంగా దేశవ్యాప్తంగా ప్రజలకు ఎంజి ఎన్ ఆర్ ఇ జిఎ ప్రజల ఉద్యమాల ఫలితంగా రూపుదిద్దుకుంది. ప్రతి చేతికి పని పనికి పూర్తి వేతనం అనే హామీని తీసుకొచ్చింది .గ్రామీణ భారతంలో పని కోరుకునే



వారికి చట్టబద్ధమైన హక్కును కల్పించింది. దేశవ్యాప్తంగా 100 రోజులు ఉపాధి హామీ ఇచ్చింది. వికేంద్రీకృత పాలనను బలోపేతం చేసింది మహిళలు మరియు భూమిలేని పేదలను శక్తివంతం చేసింది. అమలు కాగల హక్కుల ద్వారా శ్రమ గౌరవాన్ని నిలబెట్టింది మహాత్మా గాంధీ పేరును తొలగించాలని కేంద్రం నిర్ణయం పూర్తిగా భావజాలపరమైనదని గాంధీజీ శ్రమ. గౌరవం. సామాజిక న్యాయం పేదల పట్ల అపారమైన నమ్మకం ఉండేదని. మహాత్మా గాంధీ పేరు మార్పు గాంధీజీ విలువల పట్ల ఉన్న దీర్ఘకాల అసౌకర్యాన్ని ఆ నమ్మకాన్ని ప్రతిబింబించేలా చేస్తుందని ప్రజాకేంద్రిత సంక్షేమ చట్టంతో జాతిపితకు ఉన్న అనుబంధాన్ని తొలగించేందుకు ప్రయత్నం చేస్తున్నారని దుయ్యాబట్టారు.కేంద్ర



ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం ను రద్దు చేయడానికి బిల్లులను ప్రవేశ పెట్టడం ద్వారా అత్యంత ఆందోళనకరమైన ఉద్దేశ పూర్వకమైన అడుగు వేసింది చరిత్రత్మకమైన హక్కుల ఆధారిత ప్రజల చట్టాన్ని బలహీనపరచడం భారతదేశంలో అత్యంత గుర్తింపు పొందిన సంక్షేమ చట్టం నుండి మహాత్మా గాంధీ పేరు విలువలను తొలగించేందుకు చేసిన రాజకీయ ప్రయత్నం అని అన్నారు.అనాలోచిత నిర్ణయాలతో కేంద్రం వ్యవహరించడం ప్రజా వ్యతిరేకమని ఆమె తెలిపారు కాంగ్రెస్ పార్టీ పక్షాన కేంద్రం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ మెంబర్లు బ్లాక్ అధ్యక్షులు మండల అధ్యక్షులు స్వరూప అశ్విని మహేశ్వరి కవిత అమృత తదితరులు పెద్ద ఎత్తున మహిళల పాల్గొన్నారు.

## గాగిల్లపూర్ శ్రీ శివ సాయి దేవాలయం నిర్మాణానికి లక్ష విరాళం

**మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి.**



**కుత్బుల్లాపూర్, జనవరి 21 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాగిల్లపూర్ లోని శ్రీ శివ సాయి దేవాలయం నిర్మాణానికై ఆలయ కమిటీ సభ్యులు భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి ని కలువగా వారు స్పందించి ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డిని శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన సంస్కృతి , సాంప్రదాయాలను నిరంతరం కాపాడుకోవాలని , దేవాలయాల అభివృద్ధి లో నా వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుధాకర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాండు, కుమార్, శ్రీను, నర్సింహా, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గారు ఇదేం అభివృద్ధి..?

## 9 కోట్ల మార్కెట్ రెండున్నర ఏండ్లుగా వృధా.! బెడిసి కొడుతున్న ఎమ్మెల్యే ఎన్నికల స్టంట్లు



**ఈ ఫోటోలో కనిపిస్తున్న దృశ్యాలన్నీ సిమెంటు గోదాం.. ఇనుప దుకాణం పాడుబడ్డ ప్రదేశం.. కాంట్రాక్టర్ల స్టాక్ పాయింట్ తలపిస్తున్నాయికదా.. అవును నిజమే. ఇనుము సిమెంట్ దుకాణం కాదు ఇది. జగిత్యాల పట్టణ ప్రజల కోసం 9 కోట్లు ఖర్చు చేసి నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఇది. 2023 నుంచి ఇప్పటివరకు వృధాగానే పడి ఉంది. ఈ మార్కెట్ ను స్థానికంగా పనులు చేస్తున్న కాంట్రాక్టర్లు సిమెంట్ బస్తాలు ఇనుము, ఇసుకతో ఉచితంగా వాడుకుంటున్న పరిస్థితి. రెండున్నర ఏండ్లుగా ఇలాగే పడి ఉంది . మాజీ మంత్రి జీవన్ గత నాలుగు రోజుల క్రితం రెడ్డి మీడియాను తీసుకెళ్లి ఎమ్మెల్యే అభివృద్ధి ఇలా ఉంటుందని చూపెట్టడం జిల్లా వ్యాప్తంగా చర్చా నీయాంశమైంది.**

**- జగిత్యాల ప్రతినిధి జనవరి 21 నినాదం**













2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇప్పటి ఫిరాయింపు ఎమ్మెల్యే సంజయ్ కుమారే అప్పటి బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా అక్టోబర్ 2023లో ప్రారంభించారు. జగిత్యాల మున్సిపల్ పట్టణ ప్రజల కోసం కూరగాయలు, చేపలు, చికెన్, మటన్ అన్ని మార్కెట్ అవసరాలు తీర్చడం కోసం ప్రారంభించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్. ప్రారంభించి రెండేళ్లు గడుస్తుంది.అయినా ఇప్పటికీ వినియోగంలోకి తీసుకురాలేదు.రూ 9 కోట్ల ప్రజాధనంతో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ప్రస్తుతం అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. కాంట్రాక్టర్లు సిమెంట్ బస్తాలు, ఇనుమును ఈ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కు వాడుకుంటున్నారు. ఇక్కడి నుంచి కలెక్టరేట్ కిలోమీటర్ దూరంలో ఉంటుంది. ముగ్గురు కలెక్టర్లు ఉంటారు సంబంధిత అధికారులు ఉన్నారు. ఇటువైపు తొంగైనా చూసిన పాపాన పోలేదు. ప్రజా ప్రయోజనాలకు నిర్మించిన ఈ మార్కెట్ వినియోగంలోకి వస్తే జిల్లా శివారు ప్రాంతాల్లో కూరగాయలు పండించే రైతులు ఈ మార్కెట్లో తమ ఉత్పత్తులను సరైన ధరకు అమ్ముకునే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం రోడ్లమీద కూర్చొని రైతులు కూరగాయలు అమ్ముకోవడం రోజు కనపడుతున్న దృశ్యం. జగిత్యాల మున్సిపల్ ప్రజలపై ఎమ్మెల్యేకు నిజంగా ప్రేమే ఉంటే 9 కోట్లు ఖర్చు చేసిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను రెండు సంవత్సరాలుగా ఎందుకు వృధాగా ఉంచారని ప్రజలనుండి పెద్ద ఎత్తున విమర్శలు వినిపిస్తున్నాయి. అభివృద్ధి మంత్రం చదివే ఎమ్మెల్యే పనుల వెనుక స్వార్థం ఎంతుందో ప్రజా ప్రయోజనం ఎంతుందో ఈ మార్కెట్ పరిస్థితే అద్దం పడుతుంది. గత రెండు రోజుల క్రితం జరిగిన మెడికల్ కాలేజీ శంకుస్థాపనలు సైతం మున్సిపల్ ఎలక్షన్లు సమీపిస్తున్న నేపథ్యంలో ఎమ్మెల్యే తనను తాను ఫోకస్ చేసుకోవడం కోసం చేస్తున్న ఎన్నికల స్టంట్ లని విమర్శలు వెలువెత్తుతున్నాయి. 235 కోట్లతో 450 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేయగా, నిధుల విషయంలో వేదికపై నుంచి ప్రజాప్రతినిధులు తలో మాట మాట్లాడడం ఆశ్చర్యానికి గురిచేసింది. అలాగే క్రిటికల్ కేర్ విభాగాన్ని ప్రారంభోత్సవం చేయగా, భవనము ఖరీదైన పరికరాల తప్ప వైద్యులు సిబ్బందిని ఇంకా నియమించలేదని ఆస్పత్రి వర్గాలు చెబుతున్నాయి. ఎన్నికల ముందు హడావుడి చేసీ ప్రజల్ని మభ్య పెట్టడం కల్వకుంట్ల కుటుంబంలో నేర్చుకున్న రాజకీయ విద్య అని చలోక్తులు విసురుతున్నారు. వృధాగా పడి ఉన్న ఇంటిగ్రేటెడ్ ఇప్పటికైనా వినియోగంలోకి తీసుకువచ్చి పట్టణ ప్రజలకు శివారు గ్రామాల రైతులకు సౌకర్యం కల్పించాలని అన్ని వర్గాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



## జిల్లా నాయకులకు మంత్రి తుమ్మల దిశానిర్దేశం

**కరీంనగర్, జనవరి 21(నినాదం)**

కరీంనగర్ ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధ్యక్షతన కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల సమావేశం. సిద్దిపేట లో జరిగింది. ఈ సమావేశం లో ప్రధానంగా,రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా నేతలకు దిశా నిర్దేశం చేసిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు,పొన్నం ప్రభాకర్,కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఉన్న కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ , సిరిసిల్ల , వేములవాడ ,చొప్పదండి , హుస్నాబాద్ , హుజురాబాద్ , జమ్మికుంట మున్సిపాలిటీ లలో పార్టీ సమావేశాలు ఏర్పాటు, నేతల మధ్య సమన్వయం , ప్రభుత్వ పథకాలు ఇంటింటా ప్రజల్లోకి తీసుకెళ్లడం తదితర అంశాలపై చర్చ.జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా నాయకులకు దిశ నిర్దేశం చేశారు. రాబోయే మునిసిపల్ ఎన్నికల లో జిల్లా నగరపాలక సంస్థ తో పాటు, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్నా మునిపాలిటీలపై కాంగ్రెస్ జెండా ఎగురావేయాలని దాని కొరకు అందరు కలిసికట్టుగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్,కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ,సిరిసిల్ల డీసీసీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ ,ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనా రాయణ,ఆది శ్రీనివాస్, కరీంనగర్, సిద్దిపేట , సిరిసిల్ల జిల్లాల గ్రంథాలయ సంస్థ చైర్మన్ లు సత్తు మల్లేష్ , లింగమూర్తి , నాగుల సత్యనారాయణ గౌడ్ , సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అంజన్ కుమార్, కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు, హుజురాబాద్ ఇంచార్జి ఒడితల ప్రణవ్ , సిరిసిల్ల ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి,కరీంనగర్, సిరిసిల్ల ఆర్టీఏ సభ్యులు పడాల రాహుల్, సంగీతం శ్రీనాథ్ ,కరీంనగర్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## సోషల్ టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ చాటిన అన్వేష్

### అభినందించిన ఉపాధ్యాయ బృందం

**జమ్మికుంట, జనవరి 21 (నినాదం)**

తెలంగాణ రాష్ట్ర సోషల్ టీచర్స్ ఫోరం జమ్మికుంట మండల కేంద్రంలో నిర్వహించిన సోషల్ టాలెంట్ టెస్ట్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోరపల్లికి చెందిన కె అన్వేష్ ప్రథమ స్థానంలో నిలిచాడు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. సురేష్ గారు మరియు మండలములోని సోషల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోరపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేతిరి శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విజయం సాధించిన అన్వేష్‌ను అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు.



## వెలిచాల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన తిప్పారపు శ్రీనివాస్

**కరీంనగర్,జనవరి 21(నినాదం)**

కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు సమక్షంలో బుధవారం సామాజిక కార్యకర్త 12 వ డివిజన్ కు చెందిన నాయకుడు తిప్పారపు శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. తిప్పారపు శ్రీనివాస్ గతంలో బీఆర్ఎస్ బిజెపి పార్టీలో పని చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ కు రాజేందర్ రావు కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. రాజేందర్ రావు మాట్లాడుతూ, స్వచ్ఛంద కార్యక్రమాలతో సామాజిక సేవ చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్న తిప్పారపు శ్రీనివాసు కాంగ్రెస్ పార్టీలో చేరడం అభినందనీయ మని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున నాయకులు చేరుతున్నారని పేర్కొన్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో అఖండ విజయం సాధించి నగరపాలక సంస్థ పై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని చెప్పారు. ప్రజలంతా రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే కరీంనగర్ అభివృద్ధి సాధ్యమవుతుందని రాజేందర్రావు పేర్కొన్నారు. కరీంనగర్ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని అందుకోసమే కాంగ్రెస్ పార్టీలో రాజేందర్ రావ్ ఆధ్వర్యంలో చేరానని తిప్పారపు శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి మహేష్, రుద్రాక్ష కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలలో విద్యార్థులకు పతకాలు

**కరీంనగర్, జనవరి 21(నినాదం)**



స్థానిక నగరంలోని పారమిత ఉన్నత పాఠశాలలో ఎనమిదవ తరగతి చదువుతున్న కె. రాజేష్ ఏడవ తరగతి చదువుతున్న డి.రుచిత అండర్ 14 బాలబాలికల నెట్ బాల్ రాష్ట్రస్థాయి ఛాంపియన్ షిప్ పోటీలలో అద్భుత ప్రదర్శనతో రజిత, కాంస్య పతకాలు సాధించారని పాఠశాల ప్రధానో పాధ్యాయులు ప్రశాంత్ తెలిపారు. జనవరి 16,17,18 మూడు రోజుల పాటు ఖమ్మం జిల్లాలో రాష్ట్ర పాఠశాలల క్రీడా సమాఖ్య ఆద్వర్యంలో నిర్వహించిన 69వ రాష్ట్ర స్థాయి నెట్ బాల్ చాంపియన్సిప్ పోటీలలో పారమిత పాఠశాలలో ఎనమిదవ తరగతి చదువుతున్న కె.రాజేష్ రజిత పతకం, ఏడవ తరగతి చదువుతున్న డి.రుచిత కాంస్య పతకాలు సాధించారు.ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి నెట్ బాల్ చాంపియన్సిప్ పోటీలలో అద్భుత ప్రదర్శన కనబరచిన రాజేష్, రుచిత లను పాఠశాల చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు,డైరెక్టర్లు ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, వి.యు. ఎం. ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, కవిత ప్రసాద్ సమన్వయకర్త శ్రీనాథ్, వ్యాయామ ఉపాధ్యాయులు పి. తిరుపతి లు అభినందించారు.



## ఎన్‌సిసి క్యాడెట్‌లకు ప్రశంసా పత్రాలు అందజేసిన పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

**కరీంనగర్, జనవరి 21(నినాదం)**

గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలు, ఎన్నికల సమయంలో ట్రాఫిక్ విధుల్లో అత్యంత సమర్థవంతంగా, క్రమశిక్షణతో విధులు నిర్వహించిన ఎన్‌సిసి క్యాడెట్‌ల సేవలను గుర్తించి, వారిని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం అభినందించారు. బుధవారం కమీషనరేట్ కేంద్రంలోని అస్త్ర కన్వెన్షన్ హాలునందు ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో క్యాడెట్‌లకు ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, ఎన్నికల వంటి కీలక సమయాల్లో పోలీసు శాఖకు అండగా నిలిచి, శాంతిభద్రతల పరిరక్షణలో ఎన్‌సిసి క్యాడెట్లు కీలక పాత్ర పోషించారని కొనియాడారు. వారిలోని సేవా దృక్పథం, సమయపాలన అభినందనీయమని పేర్కొన్నారు. క్యాడెట్‌లను సమన్వయం చేస్తూ పోలీసు శాఖకు పూర్తి సహకారాన్ని అందించిన ఎన్‌సిసి అధికారులను సీపీ శాలువాలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు.రాబోయే మున్సిపల్ ఎన్నికలు, నగరంలో ట్రాఫిక్ నియంత్రణ శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా భవిష్యత్తులో కూడా ఎన్‌సిసి క్యాడెట్ల సేవలను వినియోగించుకుంటామని సీపీ వెల్లడించారు. సమాజ సేవలో యువత భాగస్వామ్యం కావడం వల్ల వారికి బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదిగే అవకాశం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపిలు వెంకటరమణ, భీంరావు, కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ కృష్ణ, సుబేదార్ మేజర్ సాగర్ సింగ్, మేజర్ రవీంద్ర బాబు ఇతర పోలీస్ అధికారులు ఎన్‌సిసి ప్రతినిధులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

### కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు కోడం రజిత

### లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలు అందజేత



**జమ్మికుంట, జనవరి 21 (నినాదం)**

పేదల సొంతింటి కలను నిజం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఇల్లంతకుంట కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు కోడం రజిత అన్నారు. బుధవారం మండలంలోని పాతర్లపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ సహకారంతో 15 మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పత్రాలను లబ్ధిదారులకు ఆమె అందించారు. ఈ సందర్భంగా రజిత మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు పథకం ద్వారా లబ్ధిదారులకు విడతల ద్వారా లబ్ధి చెందే విధంగా పేదవారి స్వంత ఇంటి కలను నిజం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబులకు ధన్యవాదాలను తెలియజేశారు. ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రంలో ప్రజా పాలన అందిస్తున్నారని భవిష్యత్తులో కూడా మరి కొంతమంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు బైరెడ్డి కొండల్ రెడ్డి ఇందిమ్మ కమిటీ సభ్యులు కోడం శ్రీనివాస్ ,కొడారి కొండాల్, చల్లూరి తిరుమల గ్రామ సర్పంచ్ బైరెడ్డి వెంకటరమణారెడ్డి, ఉపసర్పంచ్ చల్లూరి కుమార్ పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న ఉప ముఖ్యమంత్రి, మంత్రులు





### నృసింహ సన్నిధిలో ప్రత్యేక పూజలు

**ధర్మపురి, జనవరి 21 (నినాదం)**

జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తదితరులు బుధవారం దర్శించుకున్నారు. హైదరాబాద్ నుండి బయలుదేరి ప్రత్యేక హెలికాప్టర్ లో ఉదయం 11 గంటలకు ధర్మపురికి చేరుకున్న ఉప ముఖ్యమంత్రి , వ్యవసాయ శాఖ మంత్రిని , రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్. జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ , ఎస్పీ అశోక్ కుమార్ తదితరులు పూల మొక్కలతో సాదర స్వాగతం పలికారు.అక్కడి నుంచి నేరుగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం చేరుకున్నారు. ఆలయం ముందు పోలీసు సిబ్బంది ఏర్పాటు చేసిన వేదికపై గౌరవ వందనం స్వీకరించారు. ఆలయ అర్చకులు సిబ్బంది ఆగమశాస్త్రానుసారం మేళతాళాలతో పూర్ణకుంభం స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక అర్చనలు పూజలు నిర్వహించారు. దేవస్థాన అర్చకులు వేదపండితులు ఆశీర్వచనం చేయగా ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, స్థానిక మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , ధర్మకర్తల మండలి సభ్యులు స్వామి వారి ప్రసాదాన్ని , చిత్రపటాన్ని అందజేశారు. ఐతే ఉప ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామిని దర్శించుకునేందుకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు . పోలీసులు భక్తులను ఆలయం లోపలికి అనుమతించలేదు. భక్తులు సేద తీరేందుకు కూడా అవకాశం లేకపోవడంతో భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. భక్తులు దేవస్థానం బయట ఇండ్ల ముందు గంటకు పైగా వేచి చూశారు. ఇది ఇలా ఉంటే ఆగమశాస్త్రానుసారం ఆలయ రాజగోపురాల ఎదుటి ఆవరణలో పోలీసులు ఉప ముఖ్యమంత్రి కి గౌరవవందనం ఏర్పాటు చేయడం పట్ల స్థానిక బ్రాహ్మణులు , వేద పండితులు, భక్తులు ఆశ్చర్యం వ్యక్తం చేసారు. ఆగమ శాస్త్రం తెలిసిన వారిని సంప్రదిస్తే బాగుండేదని అభిప్రాయం వ్యక్తం చేశారు గతంలో కొండగట్టులో కూడా పవన్ కళ్యాణ్ వచ్చిన సందర్భంగా ఆలయ రాజగోపురం ఎదుట పోలీసులు గౌరవ వందనం ఏర్పాటు చేయడం పట్ల సామాజిక మాధ్యమాల్లో తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తాయి. మరోసారి ధర్మపురి లో రాజగోపురాల మధ్య గౌరవవందనం ఏర్పాటు చేయడంతో మరోసారి ఈ వివాదం తెరకెక్కింది.










## అల్ఫోర్స్‌లో ఘనంగా లిటిల్ లెజెండ్స్ లీగ్

**కరీంనగర్, జనవరి 21(నినాదం)**

విద్యార్థులకు ప్రాథమిక దశ నుండి క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించాలని, వివిధ క్రీడల పట్ల కలిగేటువంటి లాభాలను వారికి సమగ్రంగా తెలియజేయవలసిన అవసరం చాలా ఉందని అల్ఫోర్స్ విద్యా సంస్థను అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీ టాట్స్ ప్రాంగణంలో (ప్రైమరీ క్యాంపస్) నిర్వహించి నటువంటి లిటిల్ లెజెండ్స్ పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, పోటీ ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్నప్పటికీ క్రీడల పట్ల ఆసక్తి తగ్గడం లేదని సంతోషం వ్యక్తం చేస్తూ విద్యార్థులకు వివిధ క్రీడల పట్ల అవగాహన కలిగి ఉండడంతో వారు ఎంపిక చేసుకునేందుకు సులభంగా ఉంటుందని తెలుపుతూ విద్యార్థులందరూ వాటి పట్ల ఆసక్తిని ప్రదర్శించడమే కాకుండా వివిధ స్థాయిలలో నిర్వహింపబ డేటటువంటి పోటీలలో పాల్గొని క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని సూచించారు వార్షిక ప్రణాళికల భాగంగా నేడు పాఠశాలలో విద్యార్థులకు అద్భుతమైన క్రీడ పోటీలను నిర్వహించడం చాలా హర్షించదగ్గ విషయమని తెలుపుతూ అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన వారికి ప్రత్యేకంగా నిర్వహించి నటువంటి వేడుకలలో బహుమతులను ప్రధానం చేయడం జరుగుతుందని చెప్పారు. క్రీడల పోటీల్లో భాగంగా చిన్నారులకు లెమన్, స్పూన్, మ్యూజికల్ చైర్, బుక్ బ్యాలెన్స్, ఫ్రాగ్ జంపింగ్, తదితర వినోదాత్మక క్రీడలను నిర్వహించడం జరిగినదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చెరువుగట్టు బ్రహ్మోత్సవాలకు
# కట్టుదిట్టమైన ఏర్పాట్లు
### డిఎస్పి కొమిడాల మహేందర్ రెడ్డి



**నల్లగొండ ప్రతినిధి, జనవరి 21(నినాదం):** చెరువుగట్టు బ్రహ్మోత్సవాల సందర్భంగా 20-01-2026న నల్లగొండ జిల్లా పోలీసు అధికారులు ఏర్పాట్లను పరిశీలించారు. బుధవారం నార్కట్పల్లి మండలం చెరువుగట్టు నల్లగొండ డీఎస్పీ కె. శివరాం రెడ్డి, నల్లగొండ టూ టౌన్ సీఐ రాఘవరావు, చండూర్ సీఐ ఆది రెడ్డి, నార్కట్?పల్లి సీఐ కె. నాగరాజు, ఎస్సై పి. విష్ణుమూర్తి పాల్గొన్నారు.బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ, త్రాగునీరు, వైద్య సదుపాయాలు తదితర ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచనలు చేశారు. భక్తుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో చెరువుగట్టు దేవస్థానం ఈవో, ఏఈ, ఆలయ సిబ్బంది మరియు జాతరకు సంబంధించిన కాంట్రాక్టర్ పాల్గొన్నారు.

# క్షేమంగా గమ్యాన్ని చేరాలి
### పట్టణ సీఐ వెంకటయ్య




**సూర్యాపేట ప్రతినిధి, జనవరి 21 (నినాదం) :** రోడ్డు భద్రత పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని పట్టణ సీఐ వెంకటయ్య అన్నారు. అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత మహా ఉద్యమంలో భాగంగా బుధవారం పట్టణంలోని డిమార్ట్ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధుల నిర్వహణ కోసం చుట్టుపక్కల ప్రాంతాల నుండి వచ్చే సిబ్బంది క్షేమంగా గమ్యానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. పిల్లలకు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు ఇవ్వకూడదని ప్రయాణ సమయంలో ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని సూచించారు . కుటుంబ పెద్ద రోడ్డు ప్రమాదంలో మరణిస్తే ఆ కుటుంబం ఆర్థికపరంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటుందని అన్నారు. అనంతరం సిబ్బందితో రోడ్డు భద్రత ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు సాయిరాం ,శివతేజ, మహేందర్ ,మహిళా ఎస్సై నీలిమ తదితరులు పాల్గొన్నారు.

### కోదాడ డిపో కండక్టర్లకు "అక్షర ప్రవీణ"సాహితీ ప్రతిభా పురస్కారాలు



**కోదాడ,జనవరి21(నినాదం):** శ్రీ శ్రీ కళా వేదిక విజయవాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆడిటోరియంలో నిర్వహించిన సాహిత్య సమ్మేళనంలో "అక్షర ప్రవీణ "ప్రతిభా పురస్కారాలు కోదాడ డిపోలో కండక్టర్లుగా పనిచేస్తున్న జార్జి, కుమార్ వెంకన్నలు ఇరువురు అందుకున్నారు. కళావేదిక అంతర్జాతీయ అధ్యక్షులు ఐతీ .కత్తిమండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణంగారు,జాతీయ ప్రధాన కార్యదర్శి ఐతీ.ఎ. పార్థసారథి ఇరువురిని అభినందించారు. ఒక వైపు ఒత్తిడితో కూడుకున్న ఉద్యోగంలో కొనసాగుతూనే, ప్రవృత్తి అయిన కవితా, రచనా ప్రక్రియ లలో రాణించడం అభినందనీయమని కొనియాడారు.

# గణతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి
### కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్ జనవరి 21 (నినాదం):** భారత గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సంబంధిత అధికారులతో కలిసి ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. భారత గణతంత్ర దినోత్సవం నిర్వహణ సందర్భంగా జిల్లాలో అన్ని విభాగాలు సమన్వయంతో కలిసి పనిచేయాలని, ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు జరుగుతున్న వివరాలపై జిల్లా సమగ్ర నివేదిక ప్రసంగం రూపంలో రూపొందించాలని, వేడుకలకు హాజరయ్యే స్వాతంత్ర సమరయోధులు, అతిధులు, ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు, విద్యార్థిని, విద్యార్థులు, అధికారులు సిబ్బంది అందరికీ ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ అరేంజ్మెంట్స్, సౌండ్ సిస్టం, షామియానాలు, త్రాగునీరు స్నాక్స్ అందించాలని, వేడుకలు జరిగే ప్రాంతంలో పోలీస్ సిబ్బంది భద్రత, ఫైర్ విభాగం, రోడ్లు భవనాల శాఖ అధికారులు సంబంధిత సౌకర్యాలు కల్పించాలని సూచించారు. వివిధ శాఖలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అవార్డు కోసం ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. జిల్లాలోనీ అన్ని మున్సిపల్ పరిధిలలో గ్రామపంచాయతీ, వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో ప్రోటోకాల్ ప్రకారం గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. అనిల్ కుమార్, రెవెన్యూ డివిజనల్ అధికారినీ కృష్ణవేణి, డి.ఎస్.పి తిరుపతిరావు,అన్ని విభాగాల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పర్యవేక్షకులు రాజేష్ పాల్గొన్నారు.

# ఎస్సీ స్టడీ సర్కిల్ ఫౌండేషన్ కోర్సును సద్వినియోగం చేసుకోవాలి
### కలెక్టర్ చంద్రశేఖర్



**నల్లగొండ ప్రతినిధి, జనవరి 21(నినాదం):** 2025 -26 ఎస్సీ స్టడీ సర్కిల్ ఫౌండేషన్ ఐదు నెలల కోర్సులను సద్వినియోగం చేసుకోవాలి అనే జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ అన్నారు బుధవారం . తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల స్టడీ సర్కిల్ ఫౌండేషన్ కోర్సు కరపత్రాలను జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫౌండేషన్ కోర్సును (రాష్ట్రస్థాయి అన్ని పోటీ పరీక్షలతో పాటుగా, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల కొరకు బ్యాంకింగ్, ఆర్.ఆర్ బీ, ఎస్.ఎస్.సీ అన్ని ఇతర పోటీ పరీక్షలు) లకు శిక్షణ తో పాటు భోజన వసతి సౌకర్యాలతో పాటు స్టడీ మెటీరియల్స్ అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాకు చెందిన అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, దివ్యాంగ స్త్రీ/పురుష అభ్యర్థులు ఆన్లైన్లో http://tsstudycircle.co.in ఈ నెల 30 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.అన్ని వర్గాల అభ్యర్థులు కనీసం ఏదైనా జనరల్ లేదా ప్రొఫెషనల్ కోర్సులలో డిగ్రీ పూర్తి చేసిన వారై ఉండాలని, వార్షిక ఆదాయం మూడు లక్షలలోపు ఉండాలని తెలిపారు. కళాశాలల్లో అడ్మిషన్ కలిగి, చదువు కొనసాగిస్తున్న వారు, ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్నవారు గాని దరఖాస్తు చేసుకోవద్దని స్పష్టం చేశారు. ఇతర వివరాలకు డైరెక్టర్ స్టడీ సర్కిల్ ఫోన్ నెంబర్ 9396621492లో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి బి శశికళ, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస రావు , హౌసింగ్ పి. డి రాజ్ కుమార్ , సూపరిటెండెంట్ సుధీర్ కుమార్ , ఎస్సి కార్పొరేషన్ సుపెరిండెంట్ గోవర్ధన్ రెడ్డి , దేవరకొండ ఎ ఎస్ డబ్ల్యూ కరుణ శ్రీ , ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ పి . నవీన్ కుమార్ తదితరులు ఉన్నారు.

## అయ్యప్ప సన్నిధిలో ప్రతి బుధవారం అన్నదానం



**కోదాడ,జనవరి21(నినాదం):** మండల కేంద్రంలోని ప్రాచీన గుట్టపై గల అయ్యప్ప దేవాలయ సన్నిధిలో ప్రతి బుధవారం అన్నదానం నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు తెలిపారు. అయ్యప్ప స్వామి దర్శనం కోసం వచ్చే భక్తులకు, పేదలకు ఈ అన్నదాన కార్యక్రమం ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. అన్నదానానికి దాతలు సహకరించవలసిందిగా కోరారు. మొదటి బుధవారం అన్నదానానికి అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాల అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ప్రసాద్, వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పందిరి వీరయ్య, అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రసార సమితి జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ, జగిని ప్రసాద్, సురేష్ కుమార్ భూపతిరావు, ముత్తినేని కోటేశ్వరరావు, ఐతనబోయిన వెంకటేశ్వర్లు, కక్కిరేణి రామారావు, రమేష్ నాగేందర్ ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు, మైదానాలు విద్యార్థులకు ఆనందాన్నిచ్చే కేంద్రాలు





### . వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వర్లు

**వనపర్తి ప్రతినిధి, జనవరి 21 (నినాదం):** క్రీడలు, మైదానాలు విద్యార్థులకు మానసిక, శారీరక ఆనందాన్ని ఇచ్చే కేంద్రాలని వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని మదర్స్ ల్యాప్ హైస్కూల్ లో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు క్రీడల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ముందుగా డి.ఎస్.పి వెంకటేశ్వర్లు క్రీడాకారులను పరిచయం చేసుకుని వివిధ రకాల క్రీడలు, క్రీడాకారుల గురించి కొద్దిసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఇతర పోటీల్లో కూడా పాల్గొనాలని కోరారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా మంచి మార్గంలో పయనించాలని సూచించారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి పాఠశాలకు వారి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. అనంతరం మదర్స్ ల్యాప్ హై స్కూల్ ప్రిన్సిపల్ అబ్దుల్ ముబీన్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు ఆటలు ఆడటం ద్వారా శారీరక దృఢత్వం కలగడంతో పాటు మానసిక ఆనందం కలుగుతుందని చెప్పారు. దీనివల్ల క్రీడా స్ఫూర్తి ఏర్పడటంతో పాటు నేటి యువత ఎదుర్కొంటున్న సమస్యలలో ఒకటైన మానసిక ఒత్తిడి క్రీడల ద్వారా దూరం అవుతుందని వివరించారు. ఎంతో మందిని ప్రపంచ స్థాయి విజేతలుగా తయారు చేసే శక్తి క్రీడ మైదానాలకు ఉందని, నిరంతర శ్రమ, అంకిత భావం, ఓర్పు, సహనం వంటి లక్షణాలను ప్రతి ఒక విద్యార్థి కలిగి ఉండే ప్రయత్నం చేయాలన్నారు. నిరంతరం క్రీడల్లో పాల్గొంటే భవిష్యత్తులో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, స్మృతి మందాన, పి టీ ఉష లాంటి గొప్ప క్రీడాకారులు కావచ్చని ఆయన గుర్తు చేశారు. నేటి యువత ఉండాల్సింది మద్యం దుకాణాల్లో కాదని, మైదానాల్లో ఉండాలని, దృఢ సంకల్పంతో ప్రయత్నిస్తే సాధించనిది ఏమీ లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు
## అప్పగించకపోతే ప్రత్యక్ష ఆందోళన
### మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



**కోదాడ,జనవరి21(నినాదం):** వసతులు పూర్తిచేసి లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అప్పగించకపోతే ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు . బిఆరచవతీతీచస్ నాయకులతో కలిసి వలస వచ్చి కోదాడలో నివాసం ఏర్పరచుకున్న 12 మంది కోతుల వారి కుటుంబాలను ఆయన పరామర్శించారు. ప్రభుత్వం అధికారులతో కొట్లాడైనా ఇల్లు అప్పగిస్తామని బొల్లం వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్థానిక నాయకులు ఉన్నారు.

# ఎన్ఎస్పి ఆస్తులను కాపాడాలని నిరసన ప్రదర్శన



**మిర్యాలగూడ జనవరి 21(నినాదం):** ఎన్ఎస్పీ క్యాంపు ఆస్తులు కాపాడాలని, కూలి పోతున్న ఆఫీసులకు పక్కా భవనాలు ఏర్పాటు చేయాలని, శాఖేతరులకు భవనాలు ఇవ్వకుండా చూడాలంటూ అధికారులు, సిబ్బంది బుధవారం నిరసన ప్రదర్శన చేశారు. మిర్యాలగూడ ఎన్ఎస్పి క్యాంపు కాలనీలో క్వార్టర్ కోసం రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ, ఎన్ఎస్పి సబ్ డివిజన్ మధ్య వివాదం చోటు చేసుకున్న అనంతరం ఎన్ఎస్పి అధికారులు, సిబ్బంది బుధవారం నల్లబ్యాడ్జిలు ధరించి ఎన్ఎస్పి అతిధి గృహం నుండి ఎఇ-1క్వార్టర్ వరకు ప్రదర్శనగా క్వార్టర్ వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఎన్ఎస్పి సబ్ డివిజన్ కార్యాలయ భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో క్యాంపులోని ఎఇ టైపు క్వార్టర్ కొన్నాళ్ళుగా ఖాళీ ఉండటంతో అందులోకి ఎన్ఎస్ఎ సబ్ డివిజన్ కార్యాలయాన్ని ఖాళీగా ఉన్న ఎఇ టైపు క్వార్టర్ ను శుభ్రం చేసి అందులోకి కార్యాలయాన్ని మార్చారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలున్నాయని సబ్ రిజిస్ట్రార్ సిబ్బంది, డాక్యుమెంట్ రైటర్స్ వచ్చి ఎన్ఎస్పీ సబ్ డివిజన్ దస్త్రాలు, బీరువాలు బయట పెట్టారు. దీంతో సబ్ రిజిస్ట్రేషన్ సిబ్బంది తీరును ఎన్ఎస్పి సిబ్బంది ఖండించారు.

# ఘనంగా మార్కండేయ స్వామి జయంతి వేడుకలు



**మిర్యాలగూడ జనవరి 21 (నినాదం) :** పద్మశాలీల కులదైవం మార్కండేయ స్వామి జయంతి వేడుకలు బుధవారం మిర్యాలగూడ పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వామి జయంతి సందర్భంగా కుండల బజార్ లోని పద్మశాలి సంఘ భవనంలో పూజా కార్యక్రమం నిర్వహించి తీర్థ ప్రసాదములు అందించారు. ఈ సందర్భంగా కుల బహోత్తములు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మిర్యాలగూడ పట్టణంలో మార్కండేయ స్వామి గుడి నిర్మిస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు జల్లా రాంబాబు, స్టీరింగ్ కమిటీ కన్వీనర్ బావండ్ల పాండు, పెద్దలు డాక్టర్ మిర్యాల కృష్ణయ్య, చిలుకూరి బాలకృష్ణ, క్యామా వెంకటేశం, ప్రధాన కార్యదర్శి బొల్లా లక్ష్మీనారాయణ, కోశాధికారి రావిరాల నాగేందర్, పట్టణ కమిటీ సభ్యులు స్టీరింగ్ కమిటీ సభ్యులు మరియు స్థానిక పద్మశాలీలు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై ఉన్న ప్రమాద స్థలాలపై ప్రత్యేకదృష్టి





### ప్రజల ప్రాణాల రక్షణే మా లక్ష్యం
### బ్లాక్ స్పాట్లను పరిశీలించిన ఎస్పీ సునీతా రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, జనవరి 21(నినాదం):** 44వ జాతీయ రహదారిపై ఉన్న ప్రమాద స్థలాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని ప్రజల ప్రాణ రక్షణ మా లక్ష్యం అని వనపర్తి జిల్లా ఎస్పీ డి. సునీతా రెడ్డి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా తెలంగాణ పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "అరైవ్ – అలైవ్" కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి వనపర్తి జిల్లా పరిధిలోని పెద్దమందడి, కొత్తకోట, పెబ్బేరు పోలీస్ స్టేషన్?ల పరిధిలో ఉన్న 44వ జాతీయ రహదారిపై ప్రమాదాలకు గురయ్యే బ్లాక్ స్పాట్లను ప్రత్యక్షంగా సందర్శించి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జాతీయ రహదారులపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాల వల్ల ఎంతో విలువైన ప్రాణాలను కోల్పోతున్నామని, ప్రమాదాలకు కారణమయ్యే బ్లాక్ స్పాట్లను గుర్తించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం అత్యవసరని చెప్పారు. ప్రమాద ప్రాంతాల్లో స్పష్టమైన సూచిక బోర్డులు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని, సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజల భద్రతే లక్ష్యంగా చర్యలు చేపట్టాలని కోరారు. ప్రతి ఒక్కరూ 'అరైవ్ అలైవ్' లక్ష్యాలను పాటిస్తూ సురక్షిత ప్రయాణాన్ని సాగించాలని కోరారు. సమాజంలో భద్రతా సంస్కృతిని పెంపొందించేందుకు జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరరావు, డిసిఆర్బి డిఎస్పీ బాలాజీ, వనపర్తి ఆర్టీఓ సైదులు, కొత్తకోట ఎస్సై ఆనంద్, పెద్దమందడి ఎస్సై జలంధర్ రెడ్డి, పెబ్బేరు ఎస్సై యుగంధర్ రెడ్డి, అల్లంపూర్ టోల్ ప్లాజ ప్రాజెక్టు అధికారి ప్రసాద్ రావు, మేనేజర్ బాలచందర్, అడ్డాకల్ టోల్ ప్లాజ మేనేజర్లు, కార్తికేయన్, కిషోర్ రెడ్డి, రఘునందన్ గౌడు, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు, రోడ్డు రవాణాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# పురపాలక ఎన్నికల నిర్వహణకు సంసిద్ధంగా ఉండాలి
### రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని
### మున్సిపల్ ఎన్నికల సన్నద్ధతపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమిషనర్



**మహబూబాబాద్, జనవరి 21(నినాదం):** పురపాలక ఎన్నికల నిర్వహణకు జిల్లాలో అవసరమైన ఏర్పాట్లు చేసి సంసిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు. మున్సిపల్ ఎన్నికల సన్నద్ధత పై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్, జిల్లా కలెక్టర్ లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, రెవెన్యు అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ త్వరలో కమిషన్ విడుదల చేస్తుందని, షెడ్యూల్ రాగానే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, పులపాలక ఎన్నికల నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, నామినేషన్ పరిశీలన, పోలింగ్ నిర్వహణ కౌంటింగ్ కు అవసరమైన అన్ని ఏర్పాట్లు ప్రణాళికాబద్ధంగా సిద్ధం చేసుకోవాలని అన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ను నియమించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ సౌకర్యం ఉండాలని, ప్రతి పోలింగ్ కేంద్రం బయట సిసి కేమెరా తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల కాగానే గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సోషల్ ఎలిమెంట్స్ ను బైండోవర్ చేయాలని అన్నారు. ఎన్నికల ప్రచార పరిశీలన, కౌంటింగ్ కేంద్రాలు పోలింగ్ కేంద్రాల వద్ద సాధ్యమైన మేర డ్రోన్ కెమెరాలను వినియోగించాలని సూచించారు. ఎన్నికల విధుల నిర్వహణకు సంబంధించి మాస్టర్ ట్రైయినర్లు జిల్లాకు చేరుకుంటారని, సిబ్బందికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఎలక్టోరోల్ కు సంబంధించిన అన్ని ఫిర్యాదుల పరిష్కారం చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలు, డిస్ట్రిబ్యూషన్, రిసిప్షన్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులకు మునిసిపల్ ఎన్నికల నిర్వహణ, సంసిద్ధతపై దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జెడ్.పి సీఈఓ పురుషోత్తం, మహబూబాబాద్ ఆర్.డి.ఓ కృష్ణవేణి,డి.పి.ఓ హరిప్రసాద్, డీఈవో రాజేశ్వర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, మహబూబాబాద్, తొర్రూరు, కేసముద్రం, మునిసిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ తహసీల్దార్గా శ్రీనివాస్ బాధ్యతలు

**మిర్యాలగూడ జనవరి 21(నినాదం):** మిర్యాలగూడ మండల తహసీల్దార్ గా పి. శ్రీనివాస్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. మూడు నెలల క్రితం ఎస్.సురేష్ కుమార్ హైదరాబాద్ కు బదిలీ కాగా అప్పట్నుండి మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ శర్మ అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. గుర్రంపోడు మండలంలో పని చేస్తున్న శ్రీనివాస్ ను బదిలీ చేయగా విధుల్లో చేరారు. ఆయనకు డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, ఆరచవతీతీచ టి.రామకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ కల్పన, జూనియర్ అసిస్టెంట్ మృదుల, డిఇఒ సత్యాచారి, జీపిఓలు శాలువాలతో సత్కరించి పుష్ప గుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బంది సమావేశంలో కార్యాలయంకు వచ్చే ప్రజానీకంతో మర్యాదగా ఉండాలని సత్వరం పనులు చేయాలని కోరారు. ప్రత్యేక విస్తృత ఓటర్ జాబితా సవరణ, మాపింగ్, భూ భారతి ప్రధమ ప్రాధాన్యతతో పనులు సజావుగా చేయాలని ఆయన కొరారు. ప్రజల సహకారంతో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పనులు పెండింగ్ లేకుండా చేస్తామని ఆయన అన్నారు.



## డిప్యూటీ కలెక్టర్ వెంకట్ రెడ్డి బంధువుల ఇండ్లలో
# ఏసీబీ అధికారుల సోదాలు

**మిర్యాలగూడ,జనవరి21 (నినాదం) :** హనుమకొండ అడిషనల్ కలెక్టర్,ఇన్చార్జి డీఈ వో గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తూన్న క్రమంలో వెంకట్ రెడ్డి పాఠశాల అనుమతి రెన్యూవల్ కోసం రూ.60వేలు లంచం తీసుకుంటుండగా గతేడాది డిసెంబర్ 4న ఏసీబీ అధికారులకు పట్టుబడిన విషయం విధితమే. కేసు పరిశీలనలో భాగంగా వెంకట్ రెడ్డి ఆస్తులపై ఏసీబీ అధికారులు సోదాలు ముమ్మరం చేశారు. అందులో భాగంగా బుధవారం ఏసీబీ అధికారుల బృందం మిర్యాలగూడ పట్టణం లోని చైతన్య నగర్ ఒక ప్రైవేట్ పాఠశాల పక్కన గల వెంకట్ సాయి రెసిడెన్సీ లో ఉంటున్న వెంకట్ రెడ్డి బంధువుల ఇంటితో పాటు దొండవారిగూడెం గ్రామంలో ఉన్న బంధువుల ఇండ్ల లోను సోదాలు చేశారు. దొండవారిగూడెంలో భూముల దస్తావేజులను పరిశీలించారు. ఈ భూములు ఎన్ని సంవత్సరాలు నుంచి ఉన్నాయి అనే విషయంపై విచారించగా తాత ముత్తాతల కాలం నుంచి భూములు ఉన్నాయని, బంధువులు అధికారులకు చెప్పినట్లు తెలిసింది. సోదాలకు సంబంధించి వివరాలను అధికారులు ఇంకా వెల్లడించలేదు.



## రోడ్డు భద్రత జీవన రక్షణ...

### విద్యార్థులే మార్పుకు దూతలు : ఎస్సై అశోక్ రెడ్డి

**సుల్తానాబాద్, జనవరి 20 (నినాదం):** రోడ్డు భద్రత జీవన రక్షణ.. విద్యార్థులే మార్పుకు దూతలు అని ఎస్సై అశోక్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలో రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని, రోడ్డు నియమాలు పాటించండి, క్షేమంగా ఇంటికి చేరండి అనే నినాదంతో అవగాహన ర్యాలీ ని ర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడు తూ, వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా రోడ్డు నియ మాలు పాటించి, క్షేమంగా ఇంటికి చే రుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో ఎ స్సై తోపాటు పోలీస్ సిబ్బంది రాజు, రాకేష్ తో పాటు విద్యార్థులు ఉపా ధ్యాయులు తేదితరులు పాల్గొన్నారు.

## పి.సి.పి.యన్.డి.టి అడ్వైజరీ కమిటీ సమావేశం



**పెద్దపల్లి ప్రతినిధి,జనవరి 21(నినాదం):** జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో పి.సి.పి.యన్.డి.టి.అడ్వైజరి కమిటి సమావేశంను డా.కె ప్రమోద్ కుమార్, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రమోద్ కుమార్ మాట్లాడు తూ, జిల్లాలో 33 స్కానింగ్ కేంద్రాలు రిజిస్ట్రేషన్ అయినాయి అన్నారు.ఇందులో 2 నాన్ ఫంక్షన్ లో ఉన్నాయి అని అన్నారు.వీటిలో ప్రతి నెల 8 నుండి10 కేంద్రాలను తనిఖీ చేస్తూ, అన్నీ కేంద్రాలు తనిఖీ అయ్యేలా చూస్తున్నాము అని అన్నారు.ఈ నెల కూడా తనిఖీ నిర్వహించాము అని అన్నారు.మన జిల్లా లో లింగ నిష్పత్తి ప్రతి 1000 మంది మగ పిల్లలకు 934 ఆడ పిల్లలు ఉన్నారు.ఈ తారతమ్యాన్ని తగ్గించాలి అని, ఆడ పిల్లల పుట్టనిద్దాం,బతకనిద్దాం, చదివిద్దాం అని అన్నారు.ఆడ బిడ్డ అయినా మగ బిడ్డ అయిన సమానమే అని అన్నారు. గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం –1994 (పి. సి. పి. ఎన్.డి.టి.) ప్రకారం పుట్ట బోయే బిడ్డ అడ, మగ అని చెప్పడం నేరం. లింగ నిర్ధారణ చేసిన వారికి, చేయుమని అడిగిన వారికి మూడు సంవత్సరాల జైలు శిక్ష మరియు రూ.10,000/–ల జరిమానా విదించడం జరుగు తుందని అన్నారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం ను పకడ్బందిగా అమలు చేయుచున్నాము అన్నారు.ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో గర్భిణులకు చేసే స్కానింగ్ వివరాలను కూడా ఫారం ఎఫ్ నింపడం ద్వారా వారి వివరాలను పొందుపరిచాలని కమిటీ సభ్యులు అన్నారు.అలాగే ఫారం ఎఫ్ వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ వి.వాణి శ్రీ, ప్రోగ్రాం అధికారి మరియు పి.సి.పి.ఎన్.డి.టి,నోడల్ ఆఫీసర్, డాక్టర్ బి శ్రీరాములు డిప్యూటీ డి.ఎం.ఎచ్.ఓ,డా.రవీ,పిల్లల వైద్య నిపుణులు,డా.శ్రీ నయన గైనకాలజిస్ట్, శ్రీ పి.రాకేష్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, శ్రీమతి ఆలేటి స్వప్న జిల్లా సమైక్య అధ్యక్షురాలు,ఇతర ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రాజమౌళి డాక్టర్ కె వి సుధాకర్ రెడ్డి, ఎస్.వెంకటేశ్వర్లు,జిల్లా మాస్ మీడియా ఉప అధికారి పాల్గొన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల ను డి.ఎం.ఎచ్. ఓ ఆకస్మిక తనఖీ చేశారు. పెద్దపల్లి పట్టణం లో ప్రణీత్ పిల్లల హాస్పిటల్, ప్రైమ్ దయాగ్నొస్టిక్ కేంద్రం, నిత్య దయాగ్నొస్టిక్ కేంద్రంల ను ఆక స్మికంగా తనకీ నిర్వహించారు. రికార్డు లు,సిబ్బంది వివరాలను వారి అర్హతలను, బయో మెడికల్ వేస్టేజ్ మేనేజ్ మెంట్ వివరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రైవేటు ఆసుపత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్–2010 నియమ నిబంధనలు పాటించాలని సూచించారు.

## నిర్మల్ గడ్డ బిజెపి అడ్డా

*- జిల్లాలోని అన్ని మున్సిపల్ స్థానాల్లో కాషాయ జెండా ఎగరవేస్తాం*

*- జిల్లా మున్సిపల్ ఎన్నికల కన్వీనర్, బీజేపీ నాయకులు రావుల రాంనాథ్*



**నిర్మల్ ప్రతినిధి, జనవరి 21.(నినాదం):** ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడూ వచ్చిన నిర్మల్ జిల్లాలో కాషాయ జెండా ఎగరడం ఖాయమని జిల్లా మున్సిపల్ ఎన్నికల కన్వీనర్, బీజేపీ సీనియర్ నాయకులు రావుల రాంనాథ్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మీడి యా సమావేశంలో అన్నారు. గతంలో నిర్మల్ ప్రజలు ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ నీ ఎలా ఆదరించారో అదే తీర్పు రానున్న మున్సిపల్ ఎన్నికల్లో సైతం ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యంగా మొన్నటికి మొన్న నిర్మల్ నియోజకవర్గంలో 80 కి పైగా సర్పంచ్ స్థానాలను, జిల్లా వ్యాప్తంగా 200 కు పైగా సర్పంచ్ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు గెలుపొందారని గుర్తుచేశారు. ఇందులో భాగం గా నిర్మల్ లోని 42 కౌన్సిలర్ స్థానాలకు, ఖానాపూర్ లోని 12 కౌన్సిలర్ స్థానాలకు, ముధోల్ లోని 26 కౌన్సిలర్ స్థానాలకు సంబంధించి బీజేపీ తరపున పోటీ చేసే అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నిర్మల్ మున్సిపల్ కు సంబంధించి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం (గాజుల పేట్), (ముధోల్) భైంసా మున్సిపల్ కు సంబంధించి ఎమ్మెల్యే నివాసం వద్ద, ఖానాపూర్ మున్సిపల్ కు సంబంధించి అక్కడి బీజేపీ పార్టీ కార్యాలయంలో దరఖాస్తుల స్వీకరణ ఉదయం. 9 గం.ల నుండి, సాయంత్రం 5 గం.ల వరకు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ మున్సిపల్ ఎన్నికల కన్వీనర్ కరిపే విలాస్, కో కన్వీనర్ లు మేడిసెమ్మ రాజు, మార గంగారెడ్డి నాయకులు డా. మల్లికార్జున్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, సుంకరి సాయి, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రెండోరోజు అట్టహాసంగా కొనసాగిన నిర్మల ఉత్సవాలు

*నిర్మల్ ఉత్సవాలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్*



**నిర్మల్ ప్రతినిధి, జనవరి 20.(నినాదం):** మంగళవారం ఎన్టీఆర్ మినీ స్టేడియంలో రెండవ రోజు నిర్మల్ ఉత్సవాల కార్యక్రమం అట్టహాసంగా కొనసాగింది. ఉదయం నుంచి భారీ సంఖ్యలో నిర్మల్ పట్టణంతోపాటు, గ్రామీణ ప్రాంతాలకు చెందిన సందర్శకులు పాల్గొన్నారు. స్టాల్స్ సందర్శించి, ఉత్సవాల వినోదాన్ని అనుభూతి చెందారు. చిన్నారులు కేరింతలు కొడుతూ ఉత్సాహంతో ఆటలు ఆడుకున్నారు. సాయంత్రం నుంచి రాత్రి వరకు, సందర్శకు లతో ఎన్టీఆర్ మినీ స్టేడియం కిక్కిరిసిపోయింది. మంగళవారం రాత్రి ఈ కార్యక్ర మంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. నిర్మల్ ఉత్సవాల కార్యక్ర మంలో భాగంగా ఏర్పాటు చేసిన వివిధ సంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. సెల్ఫీ పాయింట్ వద్ద చిన్నారులతో ఫోటోలు దిగారు. మిగిలిన మూడు రోజుల పాటు మరింత ఉత్సాహభరితంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న పలువురికి కలెక్టర్ ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. నిర్మల్ ఉత్సవా లలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్న కళ్యాణి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎం.సి.హెచ్ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించాలి

### మాత శిశు ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి,జనవరి-21(నినాదం):** ఎం.సి.హెచ్ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించాలని,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అన్నారు. బుధవారం పెద్దపల్లి పట్టణంలో ఉన్న మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి లోని హెల్ప్ డెస్క్,స్కానింగ్ రూమ్,చిన్న పిల్లల వార్డు, ఆప్తామాలజిస్ట్ ఓపి వార్డ్,ఫార్మసి,ఆర్థో, జనరల్ వార్డులను,ప్రసూతి ఓ.పి, పాలాటివ్ కేర్ వార్డ్,డయాగ్నోస్టిక్ హబ్,బ్లడ్ బ్యాంక్ లను కలెక్టర్ పరిశీలిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హర్ష మాట్లాడుతూ,ఫార్మసీ స్టోర్ లో అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో పెట్టుకోవాలని కలెక్టర్





తెలిపారు.ల్యాబ్ లో రక్త పరీక్షల నిర్వహణకు ఏమైనా పరికరాలు అవసరం ఉంటే వివరాలు అందించాలని అన్నారు.ఎం.సి.హెచ్ నందు గర్భిణీ మహిళ లకు,పిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఏవైనా పరికరాలు అవసరమైతే ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రి పనులను కలెక్టర్ పరిశీలించి సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచిం చారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, పి.ఓ.డాక్టర్ వాణిశ్రీ, ఆర్.ఎం.ఓ డాక్టర్ విజయ్, జనరల్ సర్జ న్ డాక్టర్ సాయి ప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ

### ప్రతీ ఫిర్యాదు పై తక్షణ స్పందన - బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం

**నిర్మల్ ప్రతినిధి, జనవరి 21.(నినాదం):** నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్, బుధవారం భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పాల్గొ న్నారు. భైంసా సబ్‌డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన 7 మంది ఆర్జిదారుల ఫిర్యాదులను స్వీకరించి, ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పం దించారు. ఫిర్యాదు దారుల ఎదుటే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, బాధితులకు చట్టపరంగా అవసరమైన సహాయాన్ని వెంటనే అందించాలని సూచించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరిం చేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

**కుటుంబ వివాదాల పరిష్కారంలో 'షీ టీం' పాత్ర:**

ఈ కార్యక్రమంలో వచ్చిన కొన్ని కుటుంబ సమస్యలపై షీ టీం సిబ్బంది ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్ ద్వారా కుటుంబాలు తిరిగి కలుసుకోవడం జరిగింది. ప్రజలు "నిర్మల్ వరకు రావడం కష్టంగా ఉండగా, భైంసాలోనే కౌన్సిలింగ్ కల్పించడం పై ఎస్పీ గారు చూపిన ఆలోచనను




బాధితులు సంతృప్తిని వ్యక్తం చేశారు.

**పెండింగ్ ఫిర్యాదులపై సమీక్ష:**

ఈ సందర్భంగా గతంలో గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కార స్థితి, ఇంకా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల పురోగతిని అధికారులను అడిగి తెలు సుకుని పెండింగ్ లో ఉన్న వాటిని వేగంగా పరిష్కరించాలన్నారు.

# పకడ్బందీగా ఇంటర్ పరీక్షలను నిర్వహించాలి

- ఫిబ్రవరి 25 నుంచి మార్చి18 వరకు ఇంటర్ థియరీ పరీక్షల నిర్వహణ
- ఇంటర్ పరీక్షల కోసం 22 పరీక్షా కేంద్రాల ఏర్పాటు
- ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలి
- పరీక్షా సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలి

**ఇంటర్ పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీ క్షించిన అదనపు కలెక్టర్ డి.వేణు**

**పెద్దపల్లి ప్రతినిధి,జనవరి- 21(నినాదం):** జిల్లాలో ఇంటర్ పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని, అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇంటర్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు జరిగే ఇంటర్ పరీక్షల నిర్వహణకు జిల్లాలో కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని, అన్నారు.జిల్లాలో జనరల్,వోకేషనల్ కలిపి మొత్తం 7 వేల 965 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు అవుతున్నారని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 22 పరీక్ష కేంద్రాలలో ఇంటర్ థియరీ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు జరుగుతాయని పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని,పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని, అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌక ర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలం గా ఆర్టీసీ బస్సులు పరీక్షా కేంద్రాల రూట్ లలో స్పెషల్ బస్సులు నడపాలని అన్నారు. రెసిడెన్షియల్ విద్యా సంస్థలలో చదివే ఇంటర్ విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు.పరీక్షా కేంద్రాలలో పనిచేసే ఇన్విజిలేటర్ లకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. పరీక్ష కేంద్రంలో సి.సి కెమెరాలు ఏర్పాటు చేయాలని,పరీక్షా ప్రశ్న



పత్రాల లీకేజీ ఎట్టి పరిస్థితుల్లోనూ జరగకుండా చీఫ్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో సీ.సీ కెమెరాల సమక్షంలో ప్రశ్న పత్రాల కవర్ సీళ్లు ఓపెన్ చేయాలని, ఆ సమయంలో అధికారులు సెల్ ఫోన్ తీసుకు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓ.ఆర్. ఎస్ ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదే శించారు.పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షిం చాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారి కల్పన, పెద్దపల్లి ఆర్టిఓ గంగయ్య, ఏ.సీ.పీ.జి. కృష్ణ,కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్, మున్సిపల్ కమిషనర్లు వెంకటేష్,రమేష్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మార్కండేయుని ఆశీస్సులు అందరిపై ఉండాలి

### బీ.సీ.జే.ఏ.సీ,జిల్లా చైర్మెన్ దాసరి ఉష : ఘనంగా మార్కండేయస్వామి జయంతి వేడుకలు



**పెద్దపల్లి ప్రతినిధి,జనవరి 21(నినాదం):** భక్త మార్కండేయుని ఆశీస్సులు అందరి పై ఉండాలని ఆ దేవుని కోరుకో వడం జరిగిందని బీ.సీ.జే.ఏ.సీ, జిల్లా చైర్మెన్ దాసరి ఉష అన్నారు. బుధవారం మార్కండేయ జయంతిని పురస్కరించుకొని పెద్దపల్లి పట్టణ పద్మశాలీ సంఘం అధ్యక్షులు బత్తుల రమేష్ ఆధ్వర్యంలో పద్మశాలి భవన్‌లో హోమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దాసరి ఉష హాజరై పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.అనంతరం బీ.సీ.జే.ఏ.సీ, చైర్ పర్సన్ మాట్లాడుతూ, మార్కండేయ జయంతి అనేది కేవలం ఒక మహర్షి జన్మదినం మాత్రమే కాదు, అది భక్తి,త్యాగం,ధైర్యం,మృత్యువు పై విజయంను ప్రతిబిం బించే మహోత్తర ఆధ్యాత్మిక ఘట్టమన్నారు. మార్కండేయుడు పుట్టుకతోనే తక్కువ ఆయుష్షు కలవాడని తెలిసినా జీవితం పట్ల భయం చూపలేదు.బాల్యం నుంచే పరమేశ్వరునిపై భక్తి భావంతో తపస్సు చేసి చిరం జీవిగా నిలిచేలా మరణాన్ని జయించి చిరంజీవుడిగా నిలిచేలా మన్నలు పొందాడన్నారు.నేటి యువత మార్కండేయ మహర్షి జీవితం నుంచి ఆత్మవి శ్వాసం, ధర్మనిష్ఠ,భగవంతునిపై నమ్మకం వంటి విలువలను అలవర్చుకో వాలని ఆమె తెలియజేశారు.ఈ జయంతి పండుగ మాత్రమే కాదని మానవ జీవనానికి దిశానిర్దేశం చేసే ఆధ్యాత్మిక సందేశం అని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కొండి సతీష్,ఆడెపు సుధాకర్,లక్ష్మీ,ధనుంజయ్,శ్రీనివాస్, అరుణ,పట్టణ పద్మశాలీలు,యువత పాల్గొని విజయవంతం చేశారు.

# ఎమ్మెల్యే ఆశీస్సులతో 1వ వార్డ్ బరిలో ఈర్ల స్వరూప శేఖర్

### సేవకుడిగా పనిచేస్తా ఆశీర్వదించండి - ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**సుల్తానాబాద్, జనవరి 21 (నినాదం):** ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆ శీస్సులతో 1 వ వార్డు బరిలో ఉంటున్నానని, వా ర్డు ను అభివృద్ధి చేసి చూపిస్తానని ఈర్ల స్వరూప శేఖర్ వార్డు ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ప్ర జలు ఆశీర్వదించి అవకాశం కల్పిస్తే ఎమ్మెల్యే ఆ శీస్సులతో వార్డు ను మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని 1 వార్డులో ఇంటింటా తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడుగుతూ సమస్యలు తెలుసుకున్నాడు. 20 ఏళ్లుగా ఏ పదవి లేకుండా ప్రజా సమస్యలపై అవగాహన ఉందని, సమస్యల పరిష్కారానికి సే వకుడిగా పనిచేస్తానని అన్నారు.1 వార్డు కౌన్సి లర్ గా నిండు మనసుతో ఆశీర్వదించండి, ప్రజల కష్టసు ఖాలకు అందుబాటులో ఉంటూ, కనీస సౌ కర్యాలను కల్పించేందుకు కాకుండా, వార్డు ను ఆ దర్శంగా తీర్చిదిద్దుతానని ఈర్ల స్వరూప శేఖర్ ప్ర జలకు హామీ ఇచ్చారు.





## యువతకు ప్రణాళిక బద్ధంగా ఉపాధి అవకాశాలు పెంచాలి

*జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష*

**పెద్దపల్లి ప్రతినిధి,జనవరి -21(నినాదం):** యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన జిల్లా పరిశ్రమల ప్రమోషన్ కమిటీ,జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, టీ.జీ ఐపాస్ కింద నూతన పరిశ్రమల ఏర్పాటుకు చేసుకున్న ప్రతి దరఖా స్తును పరిశీలించి నిర్దిష్ట గడువులోగా అనుమతులు జారీ చేయాలని,ప్రతి శాఖ వద్ద ఫైల్ మూమెంట్ ఎక్కడ ఆగడానికి వీలు లేదని,అనుమతుల జారీ అధికారులు నిబంధనలు పాటిస్తూ టైం బౌండ్ విధానంలో పని చేయాలని అన్నారు. లీడ్ బ్యాంక్ మేనేజర్,పరిశ్రమ శాఖ అధికారులు, టాస్క్ అధికా రులు సమన్వయంతో పని చేస్తూ పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను తెలుసుకొని మన విద్యార్థులకు ఆ నైపుణ్యం ఉండేలా శిక్షణ కార్యక్రమాల అమలుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి కీర్తి కాంత్,లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్,సం బంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అబాకస్ అండ్ వేదిక్ మాథ్స్ లో సత్తాచాటిన చిన్నారులు



**యైటింక్లయిన్ కాలనీ, జనవరి 21,(నినాదం):** అబాకస్ అండ్ వేదిక్ మాథ్స్ లో చిన్నారుల తమ ప్రతిభతో సత్తా చాటారు. యైటింక్లయిన్ కాలనీలోని మంజు అబాకస్ అండ్ వేదిక్ మాథ్స్ అకాడమీలోని చిన్నారులు అబాకస్ లెవల్–3లో విహాన్ రాథోడ్ 100శాతం ఉత్తీర్ణత, లెవల్–2లో శ్రీమన్నాయక్, శ్రీజనానాయక్ లు 85శాతం, అబాకస్ యంగ్ స్టార్ లెవల్–1లో శ్రీవేద్ 94శాతం సాధించగా వేదిక్ లెవల్–2 లో సత్యవర్దన్ ఉత్తీర్ణత సాధించి నట్లు మంజు అబాకస్ అండ్ వేదిక్ మాథ్స్ అకాడమీ బాధ్యులు, నిర్వాహ కురాలు,ట్రైనర్ మంజుల తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం అబాకస్ అండ్ వేదిక్ మాథ్స్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ అంద జేశారు. గణితంలో టాలెంట్ తో సత్తా చాటిన విద్యార్థులను యైటింక్ల యిన్ కాలనీలో పలువురు అభినందించారు.

## ప్రతిఒక్కరు రోడ్డు భద్రత పై అవగాహన కలిగి ఉండాలి

*-ఖని టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు*

*-'కృష్ణవేణి'లో స్టూడెంట్స్ కి స్పెషల్ అవేర్నెస్ ప్రోగ్రాం*




**యైటింక్లయిన్ కాలనీ, జనవరి 21(నినాదం):** ప్రయాణాల సమయంలో రోడ్డు భద్రతపై వాహనదారులు, ప్రజలు, విద్యా ర్థులు అవగాహన కలిగి ఉండాలని గోదావరిఖని టూ టౌన్ సీఐ ప్రసాద్ రావు సూచించారు. బుధవారం స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో విద్యా ర్థినీ, విద్యార్థులకు అరైవ్– అలైవ్ నినాదంతో అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. హెల్మెట్‌లేకుండా ప్రయా ణించడం, డ్రైవింగ్ లైసెన్స లేకుం డా వాహనం నడపడం, మద్యం సేవించి వాహనం నడపడం, సీటు బెల్టు ఉపయోగించకపోవడం, మొబైల్ ఫోన విని యోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయ న్నారు. ఈ విషయాలను విద్యార్థులు తమ తల్లిదండ్రులతోపాటు ఇతరులకు కూడా అర్థమయ్యేలా చెప్పాలని సీఐ సూచించారు. ప్రతిఒక్కరు రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అరిసె శ్రీనివాస్, డైరెక్టర్ దేవేందర్ లతో పాటు టీచర్స్, స్టూడెంట్స్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కస్బాస్కూల్ లోజాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు



**నిర్మల్ ప్రతినిధి, జనవరి 21.(నినాదం):** ఆర్టీసీ నిర్మల్ డిపో ఆధ్వర్యంలో ఈ నెల 1 నుండి 31 వ తేదీ వరకు జరు గుతున్న జాతీయ రోడ్డుభద్రతా వారోత్సవాలలో భాగంగా ప్రభుత్వ సెకండరి పాఠశాల కస్బా హై స్కూల్ లో డిపోమేనేజర్ కే పండరి విద్యారిని, విద్యార్థు లకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థు లకు బహుమతులు అందచేశారు. డిపోమేనేజర్ మాట్లాడుతూ వాహనదా రులు వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరిం చారు.కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఆర్టీసీ ఉద్యోగులు డిపో క్యాషియర్ ఎన్.ఆర్.శేఖర్ బస్ పాస్ ఇంచార్జ్ డి. గంగన్న విద్యార్థులు పాల్గొన్నారు.

## బోసి లో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్



**నిర్మల్ ప్రతినిధి, (తానూరు) జనవరి21.(నినాదం):** తానూర్ మండలం భోసి గ్రామంలో 19 లక్షల నిధులతో పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి, 10 లక్షల నిధులతో మహిళా సమాఖ్య సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. అలాగే గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో ఉన్న పలు సమస్యల పరిశించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని, విద్య, మహిళా సంక్షేమం, పేదల గృహావసరాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. భోసి గ్రామంలో చేపడుతున్న ఈ పనులు భవిష్యత్ తరాలకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.గ్రామ ప్రజలు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలుపుతూ, మరిన్ని అభివృద్ధి కార్యక్ర మాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిజం తెలియాలంటే నినాదం చదవాలి



### అవినీతి అక్రమాలపై రాజీలేని పోరాటం

## నినాదం నిజాయితీకి నిదర్శనం

**నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణలో కార్పొరేటర్ రావుల శేషగిరి**

**త్బుల్లాపూర్, జనవరి 21 (నినాదం)**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ మహదేవపురం మాతా అన్నపూర్ణాదేవి ఆలయంలో బుధవారం నినాదం దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణకు బిజెపి నేత డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి స్థానిక పార్టీ ముఖ్య నేతలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై నినాదం దినపత్రిక రాజీలేని పోరాటం చేస్తూ ప్రత్యేక కథనాలు ప్రచురించడం అభినందనీయమన్నారు. పత్రికలు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలవాలని సమాజ బాగు కోసం పత్రికలు తమ వంతు పాత్రను నిష్పక్షపాతంగా పోషించాలని సూచించారు. రానున్న కాలంలో నినాదం దినపత్రిక తమ బాధ్యతలను మరింత పెంచుకొని అర్థవంతమైన సమాజ శ్రేయస్సును కోరుతూ ప్రత్యేక కథనాలు ప్రచురించాలని తెలిపారు. పత్రిక యాజమాన్యం సిబ్బంది సమిష్టి కృషి చేస్తూ పెద్ద పత్రికలతో పోటీపడి అభివృద్ధిని సాధించి పాఠకుల మన్ననలను పొందాలని కార్పొరేటర్ రావుల శేషగిరి వివరించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు రావుల పృథ్వీ, భరత్ కుమార్, సాయిని మహేష్, పాలవలస రవి కుమార్, నవీన్, మంజునాథ్,మురళీకృష్ణ, భాస్కర్, జోగారావు, రమేష్ బాబు, మహేందర్ రెడ్డి, కార్తీక్ రెడ్డి, మురళీమోహన్, ఈశ్వర్ రావు, కామేష్, ప్రశాంత్, మనీష్ తదితర నాయకులు పాల్గొన్నారు.



### ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కథనాలతో

## నినాదం పాఠకులకు మరింత చేరువ కావాలి

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి**

**కుత్బుల్లాపూర్, జనవరి 21 (నినాదం)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేటలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి కార్యాలయంలో నినాదం దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను ఆయన సన్నిహితులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొలను శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి అవసరమైన ప్రత్యేక కథనాలు ప్రచురిస్తూ నినాదం పత్రిక పాఠకులకు మరింత చేరువ కావాలని తెలిపారు. నినాదం దినపత్రిక అన్ని రాజకీయ పార్టీలను సమదృష్టితో చూస్తూ వాస్తవ వార్తా కథనాలను అందించాలన్నారు. నినాదం దినపత్రిక అనేక సందర్భాలలో సంచలనాత్మక కథనాలను ప్రచురించి ప్రభుత్వాన్ని, ప్రభుత్వ యంత్రాంగాన్ని కదిలించిన సంఘటనలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. రానున్న కాలంలో నినాదం దినపత్రిక మరింత అభివృద్ధి సాధించి పెద్ద పత్రికలతో సమానంగా గుర్తింపు పొందాలని కొలను శ్రీనివాస్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస రావు, మహేష్, శ్రీనాథ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణలో డిఎస్పి ఎన్ తిరుపతిరావు**



**మహబూబాబాద్ జనవరి 21 (నినాదం):**

బుధవారం రోజు మహబూబాద్ డిఎస్పి కార్యాలయంలో ఎన్ తిరుపతిరావు డిఎస్పి నినాదం దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ నేటి సమాజంలో పాత్రికేయుల పాత్ర చాలా ముఖ్యమైనది ప్రజలకు కావలసిన అవసరాలను ప్రభుత్వానికి తెలియజేయుటలో ప్రముఖ పాత్ర వహిస్తారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. అలాగే ప్రజలకు చేరువ కాకుండా క్షేత్రస్థాయిలో ఉండే లోపాలను



పాలకులకు తెలిపి అప్రమత్తం చేయడంలో పత్రికల పాత్ర నిష్పక్షపాతంగా ఉండాలని కోరారు. ఈ రోజుల్లో నిజాలను రాసే పత్రికలు చాలా తక్కువ అని, నిర్భయంగా నిజాలను ప్రచురించే పత్రికలలో నినాదం పత్రిక కూడా ఒకటి అని అన్నారు. యువత చెడు మార్గంలో పయనించకుండా మాదక ద్రవ్యాలు గంజాయి, డ్రగ్స్ అక్రమ రవాణాను అరికట్టడంలో, సైబర్ నేరాల నియంత్రణలో భాగంగా మీకు తెలిసిన సమాచారాన్ని తెలియజేసి పోలీసులకు సహకరించాలని కోరారు. నినాదం లాంటి మంచి పత్రికలను ప్రజలు ఎల్లప్పుడూ ఆదరిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నినాదం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మహమ్మద్ జాకీర్ హుస్సేన్ మరియు రిపోర్టర్లు గంగుల యాదగిరి, అంబాలా కుమారస్వామి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



### నాడు ముంపు ప్రాంతం..

## నేడు వికాస వంతం



**రూపుమారిన 23వ డివిజన్.. ఎమ్మెల్యే సాకారంతో నిధులు.. రూ.5 కోట్లకు పైగా పనులు**

**అనేక సమస్యలకు విముక్తి.. బెంద్రంపై పెరుగుతున్న ప్రజాసక్తి.. ఆ ఒక్క ఓటు లెక్కమారితే బాగుండేదంటూ వ్యాఖ్య**

వ్యాపారపరంగా ఎంత పని ఒత్తిడి ఉన్నా ఆయన తన సొంత ప్రాంత ప్రగతికోసం పరితపించే వ్యక్తి.దానికోసం ప్రత్యక్షపాలకవర్గంలోకి రావాలని, అప్పుడే స్థానికంగా ఉన్న దీర్ఘకాలిక సమస్యలన్నీ పరిష్కరించుకోవచ్చని భావించిన నేత.అదే తడువుగా రెండు సార్లు స్వతంత్ర కార్పోరేటర్ అభ్యర్థిగా బరిలో నిలిచి ప్రత్యర్థులకు గట్టి పోటీ ఇచ్చారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ నుండి పోటీచేయగా, మెజారిటీ ప్రజలు ఈసారి కాస్త ఆదరణమోతాదు పెంచినా కేవలం ఒక్క ఓటుతో పదవిని కోల్పోయిన నాయకుడు. అయినా ఏమాత్రం కుంగిపోలేదు.అధికారం లభించలేదని అక్కడి సమస్యల్నీ విడువలేదు.ఆతరువాత గెలిచిన ప్రస్తుత ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చెంతచేరారు. ఆయన ఆశీర్వాదంతో కోట్ల నిధులు తెప్పించి అక్కడ పాతుకుపోయిన సమస్యలన్నీ పరిష్కరించారు.అలా ముంపు ప్రాంతాన్ని వికాసవంతంగా మార్చిన రామగుండం కార్పోరేషన్ 23 వ డివిజను కాంగ్రెస్ నాయకులు బెంద్రం రాజిరెడ్డిపై నినాదం ప్రోత్సాహక కథనం..

- గోదావరిఖని, జనవరి21(నినాదం)



**అన్నీ చేసి... అందరి మదిని గెలిచి**

స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ పై అమితమైన అభిమానాన్ని పెంచుకున్న రాజిరెడ్డి భాయ్ నాయకత్వాన్నే ఎంచుకున్నారు. రాజ్ ఠాకూర్ సూచనలు పాటిస్తూ,ఆదేశాలు ఆచరిస్తూ ముందుకు నడిచారు. ఈ క్రమంలో దశాబ్దాలుగా పేరుకుపోయిన తన డివిజనులోని సమస్యలన్నింటినీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సైతం బెంద్రం వినతులను సునిశితంగా పరిశీలించారు.ప్రజా సమస్యలపై రాజిరెడ్డికి గల చిత్తశుద్ధికి అభినందించారు. ఆపై విడుతలవారిగా సుమారు రూ 5 కోట్ల నిధులను మంజూరు చేయించారు.దీంతో డివిజనులోని ప్రజలకు అనేక సమస్యలనుండి విముక్తి లభించింది.

**30 ఏళ్ల చరిత్రను తిరగరాసేలా పనులు**

స్థానిక శాంతినగర్ లో రెండు సిసి రోడ్లను పూర్తిచేయగా, హనుమాన్ నగర్ లో ఒక సిసి రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ప్రగతి నగర్ లోనూ ఓ అండర్ గ్రౌండ్ డ్రైనేజీతోపాటు సిసి రోడ్డు కాజిపల్లిలో కోటిన్నర రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజి, సిసి రోడ్డు, కరెంటు స్థంభాలను సైతం వేయించారు. అదేవిధంగా మాతంగి కాలనీలో సైతం సుమారు కోటి రూపాయలతో రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపనచేయించారు. ప్రముఖంగా సుమారు కోటి రూపాయలపైన నిధులతో గౌతమి నగర్ లో గత 30 ఏళ్లుగా మూలనపడ్డ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వర్కును పూర్తిచేయటం జరిగింది .పై విధంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సాకారంతో 23 వ డివిజను ప్రజలకు చరిత్ర చూడని అభివృద్ధిని రాజిరెడ్డి పరిచయం చేసారు.

**ఆజన్మాంతం రుణపడిఉంటాను: బెంద్రం రాజిరెడ్డి 23 వ డివిజను కాంగ్రెస్ నాయకులు**

ప్రజల సమస్య ఏదైనా తనసమస్యగా భావించే మా ప్రియతమనేత,ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మా ప్రాంతానికి అందించిన తోడ్పాడును నాతోపాటు మా డివిజను ప్రజలూ మర్చిపోరు. వారందరి తరపున ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కు నేను ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.అలాగే డివిజను అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగిన నాకు రాజ్ ఠాకూర్ ప్రజాసేవలోని పరమార్థాన్ని గుర్తెరిగేలా చేసారు.దానికి నేను ఆయనకు ఆజన్మాంతం రుణపడి ఉంటాను.

NINADAM CINEMA

### డెకాయిట్‌లో ముగిసిన

## మృణాల్ యాత్ర



టాలీవుడ్‌లో కంటెంట్‌కు ప్రాధాన్యం ఇచ్చే హీరోగా మంచి గుర్తింపు తెచ్చుకున్న అడివి శేష్ ప్రస్తుతం తన కెరీర్‌లో మరో కీలక దశలో ఉన్నాడు. వరుసగా విభిన్న కథలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ వస్తున్న శేష్, ఇపుడు భారీ అంచనాల మధ్య తెరకెక్కుతున్న తన తాజా చిత్రం 'డెకాయిట్' తో మరోసారి బజ్ క్రియేట్ చేస్తున్నాడు.ఈ సినిమాకు సంబంధించిన తాజా అప్‌డేట్ అభిమానుల్లో మరింత ఆసక్తిని రేపుతోంది. ఈ చిత్రంలో కథానాయికగా నటిస్తున్న మృణాల్ ఠాకూర్ తనకు సంబంధించిన షుటింగ్‌ను పూర్తిగా ముగించుకుంది. ఈ విషయాన్ని చిత్రబృందం అధికారికంగా ప్రకటిస్తూ, సెట్స్‌లో తీసిన కొన్ని ప్రత్యేక ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. టీమ్ మొత్తం కలిసి ఉన్న ఈ ఫోటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. అడివి శేష్, మృణాల్ ఠాకూర్ కాంబినేషన్ ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి క్యూరియాసిటీని క్రియేట్ చేసింది. ఇద్దరూ నటనలో మంచి అనుభవం ఉన్నవాళ్లే కావడంతో, ఈ సినిమాలో భావోద్వేగ సన్నివేశాలు బలంగా ఉండబోతున్నాయనే టాక వినిపిస్తోంది. ఇటీవలే ఈ హై వోల్టేజ్ డ్రామాకు సంబంధించిన కీలక షెడ్యూల్‌ను పూర్తి చేసినట్లు సమాచారం. మృణాల్ షుటింగ్ ముగియడంతో, ఇకపై సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు మరింత వేగంగా సాగనున్నాయి.'సీతారామం' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరైన మృణాల్ ఠాకూర్, ఈ చిత్రంలో ఎలాంటి పాత్రలో కనిపించబోతుందన్నది ఆసక్తికరంగా మారింది. ఆమె పాత్ర కథలో కీలక మలుపులు తిప్పేలా ఉంటుందని చిత్ర వర్గాలు సూచిస్తున్నాయి. ఇదిలా ఉంటే, 'డెకాయిట్' రిలీజ్ డేట్‌పై కూడా మేకర్స్ స్పష్టత ఇచ్చారు. ఈ సినిమాను ఈ ఏడాది మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయాలని నిర్ణయించారు. ఉగాది పండుగ సందర్భంగా థియేటర్లలోకి రానున్న ఈ చిత్రం, తెలుగు మరియు హిందీ భాషల్లో ఒకేసారి విడుదల కానుంది. పండుగ సీజన్ కావడంతో బాక్సాఫీస్ వద్ద భారీ ఓపెనింగ్స్ సాధిస్తుందనే అంచనాలు ఉన్నాయి. అడివి శేష్ ఎప్పటిలాగే ఈసారి కూడా కొత్త తరహా కథను ఎంచుకున్నాడు. 'డెకాయిట్' ఒక రొమాంటిక యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోంది. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు మంచి స్పందన రావడంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. శేష్ లుక, ప్రెజెంటేషన్ అన్నీ కొత్తగా ఉండటంతో ఈ ప్రాజెక్ట ప్రత్యేకంగా నిలుస్తోంది.ఈ చిత్రానికి షానీల్ డియో దర్శకత్వం వహిస్తుండగా, భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. అనురాగ్ కశ్యప్, కమలకిe భాస్కర్ వంటి ప్రముఖులు కీలక పాత్రల్లో నటించడం సినిమాకు అదనపు బలాన్ని ఇస్తోంది.

### ఆ విమర్శలు పట్టించుకోను

**సారా అర్జున్**



ఇటీవల సంచలనం సృష్టించిన చిత్రం 'ధురంధర్'. ఈ సినిమా విజయం ఎంతటి హాట్ టాపిక్‌గా మారిందో.. ఇందులో ప్రధాన పాత్రలో నటించిన నటీనటుల మధ్య వయసు వ్యత్యాసం కూడా అంతే వైరల్ అయ్యింది. రణ్‌వీర్ సింగ్, సారా అర్జున్ మధ్య 20 ఏళ్ల వయసు తేడా ఉండడంతో ఈ సినిమా టీజర్ వచ్చినప్పటినుంచే విమర్శలు మొదలయ్యాయి. తాజాగా దీనిపై సారా అర్జున్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. తాను ఇలాంటి విషయాలు పట్టించుకోను అని అన్నారు. ''ఇవన్నీ సోషల్ మీడియాలో వచ్చిన విమర్శలే కదా.. నేను సామాజిక మాధ్యమాల్లో పెద్దగా యాక్టివ్‌గా ఉండను. అందుకే అవి నా వరకు రాలేదు. అయినా.. ఒక విషయంపై ఎవరి అభిప్రాయాలు వారికి ఉంటాయి. 'మనం ప్రశాంతంగా ఉందాం.. పక్కవారిని ప్రశాంతంగా ఉండనిద్దాం' అనే సిద్ధాంతాన్ని నేను నమ్ముతాను. పాటిస్తాను. నాకు 'ధురంధర్' కథ నచ్చింది. ఆ కథకు నేను న్యాయం చేస్తానని అనిపించింది. అందుకే ఓకే చేశా. బహుశా దీనిగురించి టీజర్ వచ్చినప్పుడే మాట్లాడుకున్నారు. నేను ఆ సమయంలో అసలు ఫోన్ చూడలేదు'' అని చెప్పారు.

''నేను చదువుకున్న బోర్డింగ్ స్కూల్‌లో మాకు ఫోన్ లేదు. బయటకు వచ్చిన దగ్గర నుంచి వరుస సినిమాలతో బిజీగా ఉన్నా. అందుకే సోషల్ మీడియా అలవాటు కాలేదు. ఏదైనా పోస్ట్ చేయాలనుకున్నప్పుడు చేస్తానంతే. వినోదం కోసం ఇతర మార్గాలు ఎంచుకుంటా. విరామ సమయంలో ట్రిప్‌లకు వెళ్తుంటా. నేను ఒకేచోట ఎక్కువ రోజులు ఉండలేను'' అని సారా అర్జున్ చెప్పారు. ఆదిత్య ధర్ దర్శకత్వంలో తెరకెక్కిన 'ధురంధర్' గతేడాది డిసెంబర్ 5న విడుదలై సంచలన విజయాన్ని సొంతం చేసుకుంది. ఇప్పటికీ థియేటర్‌లలో సందడి చేస్తోంది. ఇప్పటి వరకూ ప్రపంచవ్యాప్తంగా రూ.1,283 కోట్లు వసూలు చేసింది.

## 'క్రేజీ కల్యాణం' ఫస్ట్‌లుక్



నరేశ్ వీకే, అనుపమ పరమేశ్వరన్, తరుణ్ భాస్కర్, అఖిల్ రాజ్ ప్రధాన పాత్రధారులుగా బద్రప్ప గాజుల తెరకెక్కిస్తున్న చిత్రం 'క్రేజీ కల్యాణం'. బూసమ్ జగన్ మోహన్ రెడ్డి నిర్మిస్తున్నారు. మంగళవారం నరేశ్ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా నుంచి ఫస్ట్‌లుక్‌ని విడుదల చేశారు. అందులో తను పర్వతాలు అనే పాత్రలో ఫన్నీ లుక్‌తో కనిపించారు. ''పెళ్లి చుట్టూ సాగే ఆసక్తికరమైన కథతో రూపొందిన చిత్రమిది. ఆద్యంతం వినోదాత్మకంగా ఉంటుంది'' అని చిత్ర వర్గాలు తెలిపాయి.

## పవన్ మేనరిజానికి తగ్గట్లుగా బ్యాక్ గ్రౌండ్ సాంగ్

పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్. హరీష్ శంకర్ డైరెక్ట చేస్తున్న ఈ మూవీలో శ్రీలీల ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. రాశీఖన్నా కీలక పాత్ర పోషిస్తోంఇ. టాలీవుడ్ టాప్ లీడింగ్ ప్రొడక్షన్ హౌజ్ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. ఈ మూవీ నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన ఫస్ట్ సింగిల్ దేఖ్ లేంగే సాలా నెట్టింటిని షేక చేస్తుందని తెలిసిందే. తాజాగా మరో క్రేజీ అప్‌డేట్ అందించారు మేకర్స్. ప్రముఖ లిరిసిస్ట్ చంద్రబోస్ రాసిన బ్యాక గ్రౌండ్ సాంగ్ రెడీ అయింది. ఆస్కార్ అవార్డు విన్నర్ చంద్రబోస్ సెన్సేషనల్ లిరిక్స్‌తో పవన్ స్టార్ మేనరిజాన్ని మరోసారి చూపించబోతుంది. వేచి ఉండండి.. అంటూ చంద్రబోస్ రిలిక్స సిద్ధం చేస్తున్న స్టిల్‌ను షేర్ చేశారు. ఇప్పుడీ స్టిల్ నెట్టింట వైరల్ అవుతూ మరో బ్లాక బస్టర్ సాంగ్ రెడీ అవుతుందని చెప్పకనే చెబుతోంది. దేవీ శ్రీ ప్రసాద్ కంపోజిషన్‌లో విశాల్ దడ్‌లానీ పాడిన రంపంపం రంపంపం స్టెప్పేస్తే భూకంపం.. దేఖ్‌లేంగే సాలా సాంగ్ అంటూ లాంగ్ గ్యాప్ తర్వాత పవన్ కల్యాణ్‌లోని స్టైలిష్ డ్యాన్స్‌ను మరోసారి సిల్వర్ స్క్రీన్‌పై చూపించబోతున్నట్టు విజువల్స్ క్లారిటీ ఇచ్చేశారు. ఇక భగత్.. భగత్ సింగ్ మహంకాళి పోలీస్‌స్టేషన్, పత్తర్ గంజ్, ఓల్డ్ సిటీ. ఈ సారి పర్ ఫార్మన్స్ బద్దలైపోద్ది.. అంటూ ఉస్తాద్ భగత్ సింగ్ గ్లింప్స్‌లో పవన్ కల్యాణ్ తనదైన స్టైల్‌లో డైలాగ్స్ చెబుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాడు. గబ్బర్ సింగ్ లాంటి బ్లాక బస్టర్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.



Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787